ASKo|o|22

రాయవాచకము

సంపాదకుడు

డా॥ సి. వి. రామచంద్రరావు



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు-4

రాయవాచకము

సంపాదకుడు

డా॥ సి. వి. రామచంద్రరావు



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు,

హైదరాబాదు-4

RAYAVACHAKAMU - A Telugu prose work of 16th century.
Edited by Dr. C. V. Ramachandra Rao, Reader in History,
Sri Satya Sai Institute of Higher learning, Puttaparthi,
Anantapur Dist. A. P.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు-500 004

ప్రచురణ : 332

ప్రథమ ముద్రణ : 1982

ప్రతులు : 2,000

వెల : రూ. 5-00

ప్రతులకు :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు-500 004

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్,
హైదర్‌గూడ,
హైదరాబాదు-500 001.

Paper used for the Printing of this book was made available by the Government of India at Concessional rate.

తొలిపలుకులు

రాయవాచకము తెలుగులో అరుదైన చారిత్రక వచన కావ్యం. తెలుగు భాషా వికాసానికి సంబంధించిన ఆధార గ్రంథం. 16 వ శతాబ్దంలోని తెలుగు వాడుక భాషా స్వరూపానికి ఇది సూచిక. శ్రీకృష్ణదేవరాయలకు ప్రతినిధిగా మధుర నేలిన విశ్వనాథనాయకునికి ఒక అజ్ఞాతనాముడైన స్థానాపతి వ్రాసిన 'విన్నపమి'ది. కృష్ణరాయల కాలంనాటి అధికారవర్గంలో ప్రచారంలో ఉన్న భాషలో కృష్ణరాయల చరిత్రం ఉంది ఈ వచన కావ్యంలో. ఫార్సీ భాషలోని రాజకీయ పారిభాషిక పదాలు ఈ కావ్యంలో కనిపిస్తాయి. అయితే ఇందులోని దీర్ఘమైన వాక్యాలు ఒక్కొక్కసారి చదువరులకు అర్థక్లేశాన్ని కలిగిస్తాయి. కాని వ్యర్థపదాలేవీ లేకుండా, పదాడంబరం లేకుండా సరళశైలిలో రచన సాగింది. 16 వ శతాబ్దినాటి తెలుగు ప్రజల భాషనూ, చరిత్రనూ, సాంఘికేతి వృత్తాన్ని తెలుసుకునేందుకు ఈ కావ్యం చక్కగా ఉపయోగపడుతుంది.

ఇంతకుపూర్వం ఈ పుస్తకం అచ్చైంది. కాని ఇప్పుడు దొరకడంలేదు. పరిశోధకులకూ, పండితులకూ ఉపయుక్తంగా ఉండే ఇలాంటి గ్రంథాలను తిరిగి అకాడమీ ప్రచురిస్తున్నది.

పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్‌లో చరిత్ర విభాగంలో రీడరుగా ఉన్న డా॥ సి. వి. రామచంద్రరావుగారు ఈ రాయవాచకానికి పీఠికను వ్రాసి, సంపాదకత్వం వహించినారు. వారికి అకాడమీ పక్షాన ధన్యవాదాలు సమర్పించుకుంటున్నాను.

ముద్రణ దోషాలు ఎక్కువగా దొర్లినవి. సవరణలను జతగూర్చినాము. ముందు సరిచేసుకుని పాఠకులీ గ్రంథాన్ని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాము.

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి

హైదరాబాదు
23-8-1982

రా య వా చ క ము

కాశీ విశ్వనాథ నాయనయ్య వారి స్థానాపతి

అనుక్రమణిక

ఉపయుక్తగ్రంథాలు, వాని సంకేతాలు

తప్పొప్పులపట్టిక

పీఠిక i–Li

రాయవాచక ప్రశంస i
రచయిత–రచనాకాలము ii
రాయవాచకము–చారిత్రకాధారము xiv
రాయవాచకము–ఆంధ్ర వచన వాఙ్మయము xix
రాయవాచకము–భాషా విశేషాలు xxiii
రాయవాచకము–పూర్వ ముద్రణలు xL
ప్రస్తుత ముద్రణ xLiii
రాయవాచకము–కృష్ణరాయ విజయము xLiii
సూచికలు xLv

రాయవాచకము

విషయసూచిక ౧–౨
రాయవాచకము Text 1–80

అనుబంధాలు

1. పద వివరణ 81–93
2. అన్యదేశ్యాలు 94–95
3. రాజోద్యోగాలు 96
4. నామసూచి (రాజోద్యోగులు, ప్రసిద్ధ వ్యక్తులు) 107
5. మధురనాయకరాజుల వంశవృక్షం 108–109

ఉపయుక్త గ్రంథాలు, వ్యాసాలు, పత్రికలు - వాని సంకేతాలు

తెలుగు

ఆరుద్ర : **సమగ్ర ఆంధ్ర సాహిత్యం**, 1966, సంపుటాలు 9, 10 11, 12. **(న.ఆం.సా.)**

అరుణకుమారి బి. : **ఆంధ్ర వాఙ్మయమున చారిత్రక కావ్యములు**, వాల్తేరు, 1978. **(ఆం.చా.కా.)**

ఏకాంబ్రనాథుడు : **ప్రతాపరుద్ర చరిత్రము**, నరేంద్రనాథ సాహిత్య మండలి, తణుకు, 1969. **(ప్ర.చ.)**

కాసె సర్వప్ప : **సిద్ధేశ్వర చరిత్రము**

కుమార ధూర్జటి : **కృష్ణరాయ విజయము**, ఏలూరు, 1902; మద్రాసు, 1929; ఆం.ప్ర. సాహిత్య అకాడమీ, 1981. **(కృ.రా.వి.)**

కులశేఖరరావు, యం. : **ఆంధ్ర వచన వాఙ్మయము**, హైదరాబాదు, 1974. **(ఆం.వ.చ.వాఙ్మ.)**

కృష్ణమూర్తి, భద్రిరాజు (సం.) : **తెలుగుభాషా చరిత్ర**, హైదరాబాదు రెండవ ముద్రణ, 1979. **(తె.భా.చ.)**

గోపాలకృష్ణరావు, కె. : **తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావము**, హైదరాబాదు, 1968. **(గో.కృ.)**

దొణప్ప, తూమాటి : **భాషా చారిత్రక వ్యాసావళి**, హైదరాబాదు, 1972. **(భా.చా.వ్యా.)**

నృసింహకవి, సంకుసాల : **కవికర్ణ రసాయనము**, (పరిష్కర్త : మోచర్ల రామకృష్ణకవి, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ, 1967.

రాయవాచకము

పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక: **శ్రీభగవద్గీత** (పరిష్కర్త: జి.యన్. రెడ్డి) **తిరుపతి**, 1978.

ప్రభాకరశాస్త్రి, వేటూరు: (a) **తంజావూరి ఆంధ్రరాజుల చరిత్ర**. మద్రాసు, 1914. (b)"'స్నాన' శబ్ద విచారము" **భారతి**, 1927, నవంబరు, **పు**. 41-45 లు.

మహాదేవశాస్త్రి, కోరాడ: "కావ్యభాషా **పరిణామం**, (క్రీ.శ. 1000–1599)", **తె.భా.చ**. పు. 206 మొ॥

రామయ్యపంతులు, జయంతి (సంపాదకుడు, పరిష్కర్త) :

(a) **'రాయవాచకము'**, **ఆం.సా.వ.ప**, 1914, తృతీయ సంపుటము, పు. 11-40, 49-64, 125-136, 175-182, 207-210 లు (**రా.వా**. 1914)

(b) **రాయవాచకము**, ఆంధ్రసాహిత్య పరిషత్ప్రచురణ సంఖ్య. 33, కాకినాడ, 1933. (**రా.వా**. 1933)

రామరాజు, బి: "కావ్య భాషాపరిణామం (క్రీ.శ. 1600–1899)", **తె.భా.చ**, **పు**. 239 మొ॥

రెడ్డి, జి.యన్. "అర్థ పరిణామం", **తె.భా,చ**, **పు**. 427 మొ॥; (పరిష్కర్త): తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు- శ్రీ భగవద్గీత (**తొలి తెలుగు** వచన **భావానువాదం**), తిరుపతి, 1978.

విశ్వనాథశర్మ, వేమూరి : "దక్షిణాది తెలుగు – కొన్ని పాత ఉత్తరాలు", **ఆం.ప**., 1964-65, విశ్వావసు, పు. 151.

వీరరాజుపంతులు, నడకుదుటి: 'సర్వలక్షణ సార సంగ్రహము-స్నాన శబ్ద విచారము', **భారతి**, 1927, ఆగష్టు, పు.12; 1928 ఆగష్టు, పు.315-317 లు.

వెంకటరత్నం, తెలికచర్ల: 'వచన రచనా పరిణామము'; **వి.స**. III **పు**. 632.

రాయవాచకము

వెంకటరమణయ్య, నేలటూరు :

a. **కృష్ణదేవరాయలు**, హైదరాబాదు, 1972 **(కృ.దే.రా.)**

b. **విజయనగరచరిత్ర**, భాగములు, 1, 2. హైదరాబాదు, 1979. **(విజ. చ)**

c. 'నల్లప్రజ' **భారతి**, 1938, డిశంబరు, పు. 663.

d. 'మధుర' తంజాపూరు నాయకరాజుల నాటి ఆంధ్ర వాఙ్మయము', **భారతి**, 1954 ఫిబ్రవరి, పు. 143 మొ॥

వెంకటరాఘవానందరావు, గొ. : "గద్యవాఙ్మయము"

వెంకటరామమూర్తి, గిడుగు: **గద్యచింతామణి**, భాగము I, గుంటూరు, 1933,

వేంకటరావు, నిడుదవోలు :

a. **ఆంధ్రవచన వాఙ్మయము**, మద్రాసు, 1954 **(ఆం. వ. వా)**

b. **దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయమ**, మద్రాసు, 1962 **(ద.ఆం.వా.)**

శేషయ్య, చాగంటి : **ఆంధ్ర కవి తరంగణి (ఆం. క. త.)**

సభాపతి : **'సభాపతి లక్షణము-వచసము'**, **ఆం.సా.ప.ప**, 1924, 13. 1, పు. 66 మొ॥.;

A Descriptive catalogue of Telugu Manuscripts in the Maharaja Sarfoji's Sarasvati Mahal Library, No. 815

సత్యనారాయణ, మోడేకుర్తి : 'తెలుగు శాసనాలలో అన్యదేశ్యాలు' **భారతి**, 1959, అక్టోబరు, పు. 65 మొ॥

సీతారామయ్య, కురుగంటి : **తంజాపురాంధ్రనాయక చరిత్రము**, మదరాసు, 1932.

సోమశేఖరశర్మ, మల్లంపల్లి-ఇతరులు : **విజ్ఞాన సర్వస్వము-మూడవసంపుటము**, మదరాసు, 1959, **(వి. స. III)**

రాయవాచకము

పత్రికలు

ఆంధ్ర పత్రిక ఉగాది సంచికలు (ఆం. ప.)

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, కాకినాడ (ఆం. సా. ప. ప.)

భారతి

నిఘంటువులు

బ్రౌన్ చార్లెస్ ఫిలిప్, వెంకటరత్నం, క్యాంప్‌బెల్, వీరేశలింగం :

నిఘంటు తెలుగు, ఇంగ్లీష్, Second Ed; (బ్రౌ.ని)
New Delhi, 1979

బ్రౌన్ చార్లెస్ ఫిలిప్ : (a) **బ్రౌణ్య తెలుగు నిఘంటు**
(Telugu - English Dictionary), Madras, 1842
(బ్రౌణ్యము)

(b) **బ్రౌణ్య మిశ్ర భాషానిఘంటు,**
Madras, 1854 (బ్రౌ. మిశ్ర.)

రామయ్య, జయంతి : **శ్రీ సూర్యరాయాంధ్ర**
నిఘంటువు, కాకినాడ, 1936; పునర్ముద్రణ, (సూ.ని)
ఆం. ప్ర. సాహిత్య అకాడమీ, హైదరాబాదు, 1979

సీతారామాచార్యులు, బహుజనపల్లి : **శబ్దరత్నాకరము** (శ. ర.)
(పరిష్కర్త : నిడుదవోలు వేంకటరావు), పునర్ముద్రణ,
మద్రాసు, 1969

English

Krishna swami Ayyangar (Ed.) :
Sources of Vijayanagar History, Madras, 1919 (Sources,

Nilakanta Sastri, K. A & Venkataramanayya. N. (Eds-)

Further Sources of Vijayanagar History,
Madras, 1946 (Further Sources)

Sathianatha Iyer : **The History of the Nayaks of Madura,** Madras, 1924.

Sewell, Robert : **A sketch of the Dynasties of South India,** Delhi, Reprint, 1975. (Sewell)

Sherwani, H.K: **Muhammad Quli Qutb Shah,**
Bombay, 1967. (Sherwani)

Siddiqui, A. M. : **History of Golconda,**
Hyderabad, 1956 (Siddiqui)

Swamikannu Pillai : **An Indian Ephemeris,**
Madras, 1920 (Ephemeris)

Venkataramanayya, N. : **Studies in the History of the Third Dynasty of Vijayanagar,**
Madras, 1935 (Studies)

Dictionaries

Apte, V. S. : **The Students' Sanskrit English Dictionary**, Delhi, 1975 (Apte)

Kittel, F. : **A Kannada-English Dictionary,**
Mangalore, 1894. (Kittel)

Shakespear, John : **A Dictionary of Hindustani and English,** Second Ed. 1880 (John)

Inscriptions :

Epigraphia Carnatica (E. C.)

రాయవాచకము

Tirumala-Tirupathi Devasthanam Inscriptions

(T.T.D.I.)

Report on TTDI (by Sadhu Subramanya Sastry), 1930

(Report)

ఇతర సంకేతాలు

14:10. ఇట్లా చూపిన సంఖ్యలు, ఈ రాయవాచక ముద్రణలో, కోలను (:) కు ముందున్న సంఖ్య పుటను, కోలను (:) తర్వాత సంఖ్య పంక్తిని సూచిస్తుంది.

తప్పొప్పుల పట్టిక

(*గమనిక:-* అకాడమీవారు నియమించిన ముద్రాపకులు, ప్రూఫ్‌రీడర్ (Proof-reader) తమ బాధ్యతను పూర్తిగా విస్మరించినందువలన, ఈ విలువైన గ్రంథంలో ఇన్ని అచ్చుతప్పులు దొర్లినాయి. గ్రంథం దాదాపు పూర్తిగా అచ్చయిన తర్వాతగాని, దానిని పరిశీలించే అవకాశం నాకు ఏర్పడ లేదు. ఈ అచ్చు తప్పులకు బాధ్యత ఎవరిదైనా, పరిష్కర్తగా, ఒక నైతిక బాధ్యతతో, పాఠకలోకానికి క్షమాపణ తెల్పుకొంటున్నాను–సి. వి. రామచంద్ర రావు, పరిష్కర్త.)

పీఠిక

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
i	16	గజపతినాజి గెలిచిన	గజపతినాజిని గెలిచిన
iii	19	నుప్రసిద్ధుడైన	సుప్రసిద్ధుడైన
iv	7	కర్ణాట కొజికం	కర్ణాట కొటికం
v	21	1560 కి	1560
vi	21	కాబట్టి	కాబట్టి
vi	26	విన్నయట్టు	విన్నయట్టి
vii	6	సంకుపాల	సంకుసాల
vii	9	1640	1540
viii	1	చైత్రశుద్ధ అమావాస్య	చైత్రబహుళ అమావాస్య
viii	16	పురాణులుగా	పురాణాలుగా
viii	28	పూర్వార్ణ•	పూర్వార్థం
x	25	విధుండు	విభుండు
xi	8	పెరుంచేడు	పెరుంబేడు
xii	1	కృష్ణప్పన్నాయడు	కృష్ణప్పనాయడు

xiii	12	అందుచేతనే తర్వాత	అందుచేతనే
xiv	20	ఆవసరం	అవసరం
xv	13	portugese	Portugese
		paes	Paes
xv	27	గ్రంథములకు	గ్రంథములగు
xvi	2	వ్యావహారిక |	వ్యావహరిక పదజాల
		ప్రయోగము |	ప్రయోగము
	7	Composition	composition
xvii	5	మాటవరసనై నను	మాటవరసకై నను
xxi	4	చారిత్రక కృతి[54]	చారిత్రక కృతి[53]
	6	కానివాడు	కానివాడు[54]
	12	మధురపురాంధ్ర	మధురాపురాంధ్ర
xxiii	14	సభావతి వచనం	సభాపతి వచనాన్ని
	19	చాయామాత్రం	ఛాయామాత్రం
	23	వికపంచిన	వికసించిన
	24	అణ్ణగీర్లు	అణ్ణగర్లు
xxv	13	రషిణాంధ్ర	దషిణాంధ్ర
Liii	1	ధళనోద్భూత	దళనోద్భూత
	7	60:16	48:12
	8	70:4	48:13

రా య వా చ క ము

2	7	ఆధ్యాత్మ	ఆధ్యాత్మ
4	26	సంమకాంచన	సమకాంచన
5	7	అయన్నము	ఆ యన్నము
	10	అట్టి	అట్టి

	16	భిక్షం బెట్టులును	భిక్షంబెట్టుటను
	27	దిలునా	దినాలు
6	1	పురుప	పురుష
	5	అశ్బద్ధ	అశ్వద్ధ
	9	ఆ దిక్కున	అదిక్కున
	18	నడిపి్రా	నడిపిస్తిరా
	21	సింగిరిభట్టు	సింగిరిభట్లు
	26	పుభయపార్శ్వములు	వుభయపార్శ్వములు
7	2	కాపడి	కావడి
	4	అసమయాన	ఆ సమయాన
	5	వా వంటి	.నా వంటి
	26	విశ్వనాథులనునున్ని	విశ్వనాథులనున్ను
		విశాలకినిన్ని	విశాలక్షినిన్ని
8	10	తామ్రపర్టి	తామ్రపర్ణి
	11	కట్టుడ	కట్టడ
	18	పేరు	పేర
9	9	కిష్కింద	కిష్కింధ
	10	విలువనఁపించి	పిలువనంపించి
10	6	శంకుసాపన	శంకుస్థాపన
	17	సానానకు	స్థానానకు
11	18	దశనాకులు	దశనాయకులు
12	4	సింధు	సింధు
	25	అర్థవ్యయం	అర్థవ్రయం
13	3	విచక్షము	విచక్షణము
	18	యెప్పు	యొప్పు
	21	సపాంగఁబులను	సప్తాంగఁబులను
14	20	దీర్ఘసూత్రతము	దీర్ఘసూత్రతయు

15	15	గృహఙ్ఞి	గృహస్థ
	25	చంధంబు	గంధంబు
16	14	అంబరీషు	అంబరీష
	19	ధోజన	భోజన
	20	ధోగంబు	భోగంబు
	23	రాజ్యంకలను:	రాజ్యంబులను
	23	శ్రీగంధంబులను పరిమళలేపనుండై	శ్రీగంధంబులను అష్టసుగంధంబుల పరిమళలేపనుండై
17	6	యొక్కటి	యెక్కటి
	7	వర్ణఖేదముల	వర్ణభేదముల
	7	ఆభ్యుదయ	అభ్యుదయ
	19	ఆపభ్రంశ	అపభ్రంశ
18	13	న్యాయముగాననున్న	న్యాయముగానున్న
21	23	పట్టములోనున్న	పట్టములోనున్న
22	8	సడచిన	నడచిన
	18	కార్యములు పచ్చి	కార్యములు వచ్చి
24	7	శేకరించి	శేఖరించి
	8	శేకరించి	శేఖరించి
	22	బక్కంటికి	వొక్కంటికి
	24	వెక్క	లెక్క
	26	రోజుకున్న	రోజులకున్న
25	5	మెదలైన	మొదలైన
	24	ఒకనాటి	వొకనాటి
26	22	బయదలన్న	బయదలనున్న
27	10	రాయలయారు	రాయలవారు

28	13	ఆసతిచ్చిన	ఆనతిచ్చిన
29	17	సంవత్సరాలాయెను	సంవ్వత్సరాలాయెను
30	9	తుళువర్‌తునున్ను	తుళువరౌతులనున్ను
	21	కబ్బలి	కబ్బిలి
31	14	తిమ్మరసు	తిమ్మరసు
32	11	భవతినానవ	భవతి వా నవ
37	4	లక్షాయాభై	లక్షాయాభై
	11	పగను	వగను
38	19	తలారకి	తలారికి
39	2	శింగ్గాణికొవల	శింగ్గాణికొనల
	11	కట్టీవుందురు	కట్టివుందురు
42	17	బట్లము	పట్టము
	20	తురకారణ్యమనగా	తురకాణ్యమనగా
43	7	అచి	అని
45	25	నంప్పేది	చంప్పేది
46	14	పొరిగింట్టికి	వొరగంట్టికి
	23	23 వ పంక్తి తర్వాత ''డేగల పట్టుక వుండ్డగా నిజాంశాహు అనే పేరు వచ్చెను'' అని చేర్చి చదువుకోవలెను.	
47	20	ఆని	అని
48	3	ప్రత్యేకం	ప్రత్యేకం ప్రత్యేకంగ్గా
48	4	ఆప్పాజి	అప్పాజి
	14	నేపిధి	నే పీథి
	14	సంబ	స్తంభ
	26	బాబ్రాహ్మణో త్తములు	బ్రాంహ్మణో త్తములు
51	11	అయినప్పటికింన్ని	అఱినప్పటికింన్ని

52	10	అవిమొనలు	అనిమొనలు
	12	యేటికట్టున	యేటిగట్టున
	27	తిరుగుతావుంచ్డే	తిరుగుతావుండ్డే
58	10	సమరముయ్యగా	సమరమియ్యగా
54	13	వుండ్డే రవుతు	వుండ్డే రవుతుకు
	24	అరువై ననాలుగు	అరువై నాలుగు
55	4	పహా	సహా
	15	కదు	కద్దు
56	1	హాత్తలు	వాత్తలు
	12	నిమిత్య	నిమిత్త్య
	17	ఆరి	అరి
		ధర్మ్రతాం	ధర్మతాం
	19	వాతఁ	వాత్తఁ
58	7	ఆమర	అమర
	8	ఆళ్లుండ్లు	అల్లుండ్లు
	14	అందునుండి	అంద్దునుండి
	23	తెగాల	తెగల
60	12	పండ్డి	పండ్డి
	17	అంతట	అంత్తట
61	7	పోయిరి	పోఇరి
62	3	పోయినట్లాయను	పోఇనట్లాయను
	9	యేరుదాపిట	యేరుదాటి
	22	జృంభియటోప	జృంభితాటోప
63	17	గప్పినన	గప్పిన
	18	కొండవీడు	కొండ్డవీడు
64	5	అయినమట్టు	అఇనమట్టు

	27	అన్నియి	అన్నియు
65	14	శింగ్గాణులతనున్ను	శింగ్గాణులచేతనున్ను
66	15	అప్నందులకు	అన్నందులకు
	24	కూచ్చుండ	కూచ్చొండ
	25	కన్నాటకం	కన్నాటకం
	26	పోట్లూరి	పోట్లూరి
67	5	తురకారణ్యం	తురకాణ్యం
	8	కొంటే	కొంటేను
	25	వాల్లక	వాల్లక
68	3	పొరుదురు	పోరుదురు
	12	ఆనిమొనను	అనిమొనను
	20	''ఉదయాన్నే'' అని ఉన్న తర్వాత	
		''అన్నిన్ని జూచేరు అని సంబుద్ధిగా చెప్పి	
		ఉదయాన్నే''-అని చేర్చి చదువుకోవలెను.	
69	8	గుపగుస	గుసగుస
	10	వుండ్టగా	వుండ్డగా
		దీపటికొలువై	దీవటికొలువై
70	5	అలోచన	ఆలోచన
71	25	నడిపించుకొంట్టా	నడిపించుకొండ్డా
72	8	పయనం	వయనం
	16	వ్రాసి	వ్రాసి
	19	వజ్రాల పరిపెణ	వజ్రాల సరిపెణ
73	12	వీని	విని
	25	అనర్ఘ్యమై	అనర్ఘ్యమైన
74	7	వీధదోలి	వీడదోలి
75	21	తమతమ	తమ

77	24	అమ్మువార్క్	అంమ్మవార్క్
	25	సమర్పించ్మి	సమర్పించ్చి
79	1	ప్రవేళమై	ప్రవేశమై
	6	కంబ్మలి	కంబ్బళి
	14	బోయనాకం	బోయనాయకం
	23	"ప్రసంగ్గం వెంబ్బడిని" తర్వాత "అంద్దరున్ను ...ప్రసంగ్గం వెంబ్బడిని"- పునరు క్తి.	
82	8	అంజాలపడి	అరిజాలపడి
	12	బుట్టుకొని	బట్టుకొని
	22	sstudies	Studies
83	21	హరిబాణంతామాళ్ము	హరిబాణం కొమాళ్ము
85	22	Dరసి	ఫారసి
86	3	రేయిలచ్చమని	చేయించ్చమని
87	3	క్ర.రా.లి.	క్ర.రా.వి.
	6	Armour	Armour
89	7	విరేషములని	విశేషములని
	8	వాజ్మ	వాజ్మ
90	13	నిఘంటువుతో	నిఘంటువులలో
	18	రెంతయుడ్	రెంతయున్
91	24	మూడు	చూడు
93	7	Ring	King
	7	Princes	Prince
	17	హోమిక్	హామిక

రాయవాచకము

—: పీఠిక :—

రాయవాచక ప్రశంస

రాయవాచకము చరిత్రికారులకు బంగారు గని; భాషావేత్తలకు వజ్రాలఖని.

వాచ(చి)కము[1] అనగా సమాచారము. కర్ణాటక-విజయనగర రాయలను గూర్చిన, అందు ప్రత్యేకించి సాహితీ సమరాంగణ సార్వభౌముడయిన శ్రీకృష్ణదేవరాయలను గూర్చిన సమాచారము అందజేయుటచే ఈ గ్రంథానికి 'రాయవాచక'మను సార్థకనామధేయము. ఇందులో ప్రసక్తమయ్యే విషయాన్ని అది చదివినందువల్ల కలిగే ప్రయోజనాన్ని, ఈ గ్రంథ రచయిత నాలుగు అవతారికా పద్యాల్లో క్లుప్తంగా ఇలా చెప్పాడు:

విజయనగరవృత్తాంతము
నుజనులచే విన్నయట్టి సూనృతవాక్కుల్
ప్రజలకుఁ దేటపడంగా
సృజియించితిఁ గృష్ణరాయశేఖరు చరితల్
విజయనగర జనపాలుడు
విజయపురి గోలకొండ వీరుల తోడన్
గజపతి నాజి గెలిచిన
విజయుండౌ కృష్ణరాయ వీరుని చరితల్.

రాయవాచకము

తన గ్రంథాన్ని, గ్రంథంలోని రాజనీతులను, - అప్పాజీ రాయలకు చెప్పిన వానిని, పెద్దలు పిన్నలు అందరూ చదివి ప్రయోజనాన్ని పొందాలని ఆశించాడు.

రాయలకు రాజనీతులు
నాయుడు నప్పాజి చెప్పినవి యన్నియుఁ దాఁ
బాయక మనసున నునిచిన
రాయసములు వ్రాయఁ జదువ రసికత గలుగున్.

బాలురు చదివిన బుద్ధి వి
శాలురు గావలయు శాస్త్రజాలంబులలో
లోలురు నరివధ చింతా
శీలురు గావలయు భక్తి శీలత నెపుడున్.

రాయవాచకం చదివినందువలన, విన్నందువలన కలిగే శ్రుతిఫలాన్నిగూడా దాని రచయిత ఇలా తెలిపాడు :

"యీ రాయవాచకం చదివినవాల్లకు విన్నవాల్లకున్ను బుద్ధి వివేక విచక్షణములు గలిగి భాగ్యవంతులై యోగశాలులై ఆచంద్రార్కస్థాయిగా సుఖానవుండ్దురు"[2]

రాయవాచకాన్ని చదివినవారు, విన్నవారు భాగ్యవంతులు యోగశాలులు అవుతారో లేదో కాని వారికి చరిత్రవివేకము, భాషావిచక్షణ వీర్పడుట మాత్రము తథ్యము.

రచయిత-రచనాకాలము

రాయవాచక రచయిత తనను 'శ్రీమన్మహామండలేశ్వర కాశీవిశ్వనాథ నాయనయ్యవారిస్థానాపతి'[3] నని పదవిచే తెల్పుకొన్నాడు గాని తన పేరును తెల్పలేదు. విజయనగర సామ్రాజ్యకాలంలో విజయనగరరాయల సామంతులు, అమరనాయకులు రాజధానీ నగరమైన విజయనగరమందలి రాజకీయవృత్తాంతా

లను ఎప్పటికప్పుడు తమకు చేరవేయడానికి, తమకు చక్రవర్తులకు మధ్య రాజకీయ లావాదేవీలు కొనసాగించడానికి తమ స్థానాపతులను విజయనగరమం దుంచెడివారు. ఇట్లే ఒక రాజ్యమువారు తమ ఇరుగుపొరుగు రాజ్యాలలో, ఇట్టి స్థానాపతులను నియమించెడి రాజకీయ ఆచారముండెడిది. గజపతి రాజ్యంలో కర్నాటకంవారి స్థానాపతి కమలనాభయ్యను,[4] పరస్పరంగా ఉన్న తదితర రాజ్యాల, రాజ్యాధిపతుల, అమరనాయకుల స్థానాపతులను రాయవాచకం పేర్కొంటుంది[5] కాశీవిశ్వనాథనాయనయ్యవారి తరపున విజయనగరంలో ఉన్న స్థానాపతి పంపిన విన్నపం లేక 'రిపోర్ట్' యీ రాయవాచకం,

రాయవాచకంలో "కాశీవిశ్వనాథనాయనయ్యవారి స్థానాపతి భక్తపరాధీనుండు సద్వినయభయభక్తులనున్న కాయంగల విన్నపం" అని చెప్పి ఉండడం[6] చేత 'భక్తపరాధీను'డనేది యీస్థానాపతి పేరా అని ప్రశ్నించుకోవచ్చు, షష్ఠీతత్పురుషంలో ఉన్న ఇట్టిపేరు అరుదైనది; వింతైనది. ఒకవేళ ఉండినదనుకొన్నా సమకాలిక సారస్వతంలో, శాసనాలలో తటస్థపడదు. అందుచే మనం ప్రస్తుతానికి రాయవాచక రచయితను విశ్వనాథనాయకుని స్థానాపతి అని పదవీపరంగానే చెప్పుకోవలసి ఉంటుంది. దీనినిబట్టి, ఈ విశ్వనాథనాయకుడెవడో అతని కాలమేదో నిర్ణయించగలిగితే రాయవాచక రచనాకాలం నిర్ణయించడం సాధ్యమవుతుంది.

విజయనగరచరిత్రలో సుప్రసిద్ధుడైన విశ్వనాథనాయకుడొకడున్నాడు. ఇతడు కొటికం నాగమనాయని పుత్రుడు. శ్రీకృష్ణదేవరాయల (క్రీ. శ. 1500–1530) చివరి వీండ్లలో తంజావూరు పాలకుడైన వీరశేఖరచోళుడు మధుర రాజ్యంపై దండెత్తి అచట రాయల సామంతుడుగా మధురను పాలిస్తున్న చంద్రశేఖర పాండ్యుని పారదోలగా, పాండ్యుడు తన రాజ్యాన్ని తనకు దక్కించవలసిందని రాయలతో మొరపెట్టుకొన్నాడు. వీరశేఖరచోళుని దండించి పాండ్యునికి రాజ్యమిప్పించవలసినదని రాయలు నాగమనాయకుని ఆదేశించి సైన్యాలతో పంపాడు. నాగమనాయకుడు చోళుని తరిమి మధుర రాజ్యాన్ని ఆక్రమించి ఆ రాజ్యాన్ని రాయలు ఆదేశం ప్రకారం పాండ్యున కప్పగించక, అధికారాన్ని తన హస్తగతంచేసుకొని రాయలకెదురు తిరిగాడు,

రాయవాచకము

రాయలు నిండుసభలో ఈ తిరుగుబాటుదారును శిక్షించగల సమర్థుడు లేడా అని ప్రశ్నించగా, విశ్వనాథనాయకుడు తానున్నాని పరికటించుకొని, రాయల అనుమతితో తన తండ్రిపై దండెత్తి అతనిని బంధించితెచ్చి రాయలసమక్షంలో ఉంచాడు. రాయలు విశ్వనాథనాయకుని అనన్యసామాన్య స్వామిభక్తికి మెచ్చి, నాగమనాయకుని క్షమించి, విశ్వనాథనాయకుని, మధుర రాజధానిగా, పాండ్య, చోళ రాజ్యాలకు అధిపతిని చేసినాడు ఈ వృత్తాంతం మనకు 'తంజావూరు ఆంధ్రరాజుల చరిత్ర'లో కనబడుతుంది.[7] 'కర్ణట కొజికం రాజుల కైఫియత్'[8] ప్రకారం అచ్యుతరాయలకాలంలో విశ్వనాథనాయకుడు మధురరాజ్యానికి పట్టాభిషిక్తుడైనట్లు తెలుస్తుంది

పైవృత్తాంతాలప్రకారం విశ్వనాథనాయకుడు శ్రీకృష్ణదేవరాయల చివరి కాలంలోనో లేక అచ్యుతరాయలకాలం (1530–1542)లోనో మధురరాజ్యానికి పట్టభద్రుడై, మధురనాయకరాజ్యస్థాపకుడును, మధురనాయకరాజులకు మూలపురుషుడును అయినాడు. విశ్వనాథనాయకుడు క్రీ. శ. 1563 వరకు జీవించి వుండినట్లు తెలుస్తుంది; శాసనాలనుబట్టి అతడు క్రీ. శ. 1550 వరకు పదవిలో ఉన్నట్లు తెలుస్తుంది. పై వృత్తాంతాలలోని విశ్వనాథనాయకుడిని, రాయవాచకం పేర్కొన్న కాశీవిశ్వనాథనాయనయ్యను ఒకరుగానే ఊహించి, గుర్తించి,ఆసూరి రంగస్వామి సరస్వతి,[9] యస్.కృష్ణస్వామి అయ్యంగార్[10] జయంతి రామయ్యపంతులు,[11] అరుణకుమారి[11a] మొదలుగా కొందరు చరిత్రకారులు, రాయవాచకాన్ని విశ్వనాథనాయకుని స్థానాపతి పదునారవ శతాబ్ది పూర్వార్థంలో, కృష్ణదేవరాయల చివరి వీండ్లలోనో, అచ్యుతరాయలకాలం (1530–1542)లోనో వ్రాసి ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. కొందరు రాయవాచకం 16వ శతాబ్ది ఉత్తరార్థంలో, విశ్వనాథనాయకుని కాలంలో (1529–64) వ్రాసిందని భావించారు.[11b]

విజయనగర చరిత్రచతురాననులైన నేలటూరు వెంకటరమణయ్యగారు మొదట్లో పై అభిప్రాయాన్నే కలిగి ఉండినారు.[12] కాని తరువాత ఈ విషయంలో విశేష పరిశోధనగావించి, పైఅభిప్రాయంతో విభేదించారు. సమకాలిక రచనలు, శాసనాలు, పారస్వతము, కైఫియతులు ఆధారంగా, విశ్వనాథనాయ

కుడు కృష్ణదేవరాయలకాలంలో ఆడపం (తాంబూల కరండ వాహకుడు)గా మాతర్ముండినవాడని, అచ్యుతరాయలకాలంలో అతడు కొంతకాలం((క్రీ.శ. 1533-1542) మధురరాజ్యాన్ని పాలించి ఉన్నప్పటికి, అతడు సామంతరాజోచితమైన మహామండలేశ్వరాది బిరుదములు లేక తనను అచ్యుతరాయల 'ఊడిగము' (సేవకుడు)గ మాతర్రమే చెప్పుకొన్నవాడని, ఆటుతర్వాత అపరనాయకుడుగ మాతర్రమే ఉండినాడని, మధురనాయకరాజ్యము కృష్ణదేవరాయల కాలమునగాని, అచ్యుతదేవరాయలకాలమునగాని విశ్వనాథనాయకుడు స్థాపించలేదని, అది రక్షస-తంగడి లేక తళ్ళికోట యుద్ధము ((క్రీ.శ. 1565) తర్వాత, సదాశివరాయలకాలం ((క్రీ.శ. 1542-1576)లో అప్పటి అల్లకల్లోల పరిస్థితులు ఆదునుగతీసుకొని అప్పటివరకు అమరనాయకుడుగా ఉన్న విశ్వనాథనాయకుని కుమారుడు కృష్ణప్ప ((క్రీ.శ. 1564-1570) స్థాపించినాడని వెంకట రమణయ్యగారు నిర్ధారించారు.[18] అంతేకాక, రాయవాచకంలో పేర్కొన్న 'కాశీవిశ్వనాథ నాయనయ్య' మధురనాయకరాజ్యస్థాపకుడుగా తలచబడే నాగమనాయకుని పుత్రుడు విశ్వనాథనాయకుడు కాదని నిరూపించి, రాయవాచక గ్రంధకర్త "మధురరాజ్యస్థాపకుడైన విశ్వనాథనాయకునియొక్క స్థానాపతియుగాడు. పదునాఱవ శతాబ్దమునందీ గ్రంథము వ్రాయబడనులే"దని తీర్మానించారు.[14]

వెంకట రమణయ్యగారు చెప్పినట్లు, నాగమనాయకుని కుమారుడు విశ్వనాథనాయకుడు మధురనాయకరాజ్య స్థాపకుడు కాకపోగా, రాయవాచకమందలి అంతఃస్సాక్ష్యం కూడా అది విశ్వనాథనాయకుని కాలంలో, అనగా క్రీ.శ.1560 లకు ముందు వ్రాయబడినట్లు తెలుపదు. రాయవాచకంలో క్రీ.శ. 1560కి తర్వాత ఉండి, ప్రసిద్ధికెక్కిన చారిత్రకవ్యక్తుల, సంఘటనల ప్రస్తక్తి అధికంగానే ఉంది. రాయవాచక రచనాకాలానికి సంబంధించి ఈ అంతఃస్సాక్ష్యం వల్ల తెలియవచ్చే చారిత్రక వ్యక్తులను, సంఘటనలను కొన్నిటిని వెంకట రమణయ్యగారు తెలిపి ఉన్నారు; వారు తెలిపినవిగాక నేనుగా గమనించిన విషయాలు కొన్ని కలవు. ఈ గ్రంథరచనా కాలానికి సంబంధించి వెంకట రమణయ్యగారు తెలిపిన విషయాలను కొంత విపులీకరించిన్నీ, నేనుగా గమనిం

రాయవాచకము

చిన వానిని ఈ క్రింద పొందుపరుస్తున్నాను. కాని ఈ అంతఃసాక్ష్యమంతా రాయవాచకం ఫలాని సంవత్సరాల మధ్య వ్రాసి ఉండవచ్చునని చెప్పడానికి తోడ్పడుతుందే కాని, ఖచ్చితంగా రచనాకాలాన్ని గుర్తించడానికి వీలుగాలేదు. శ్రీకృష్ణదేవరాయల (క్రీ.శ. 1509–1530) తర్వాతి కాలానికి సంబంధించి రాయవాచకం పేర్కొన్న నన్ని వేశాలను, వ్యక్తులను, ఈ క్రింద, వీలై నంత వరకు వాని కాలక్రమంలో పొందుపరుస్తున్నాను.

(1) మొదటగా, రాయవాచకం ఫలానా కాలానికి ముందుగా రచించినదని చెప్పడానికి గట్టి ఆధారముంది. ఈ రాయవాచకం ఆధారంగా కుమార ధూర్జటి 'కృష్ణరాయవిజయ'మనే పద్యకావ్యాన్ని, ఆర్వీటి చినవెంకటపతి కోరికపై రచించి, శ్రీరాముని కంకితమిచ్చాడు. ఈ చినవెంకటపతిని క్రీ. శ. 1630–1642లో కర్ణాట సామ్రాజ్యాన్ని పాలించిన ముమ్మడి వెంకటపతిదేవ రాయల తమ్ముడు చినవెంకటపతిగా గుర్తించి, వెంకటరమణయ్యగారు, ఈ కాలం (క్రీ.శ. 1630–1642) నాటికి "రాయవాచకము రచియింపబడియుండె నని నిశ్చయముగ జెప్పవచ్చును"అని అన్నారు.[15] కాని ఈ చినవెంకటపతిని గుర్తించుటలో వెంకటరమణయ్యగారు పొరపాటుపడ్డారు. ఈ చినవెంకటపతి, ముమ్మడి వెంకటపతి దేవరాయల తమ్ముడయిన చినవెంకటపతికి మనుమడైన ఆర్వీటి కోదండరామరాజు రెండవ కుమారుడు. అనగా క్రీ. శ. 1630–42 తర్వాత రెండుతరాలు దాటి ఉన్నవాడు; కాబట్టి 17వ శతాబ్దపు చివరిపాదం లోనో లేక చివరి దశకంలోనో ఉన్నవాడు. అందుచే 'కృష్ణరాయవిజయం' క్రీ.శ. 1675 తర్వాత వ్రాసినదై ఉండాలి,[15a] ఇది రాయవాచకానికి పద్యానుకృతి కాబట్టి. రాయవాచకం క్రీ.శ. 1675లకు ముందు వ్రాయబడి, ప్రాచుర్యాన్ని పొందినట్లు చెప్పవచ్చును.

(2) రాయవాచక కర్త అందలి విషయాలు తాను నేరుగా చూచి వ్రాసినవిగాక, ఇతరుల నుండి విని వ్రాసినట్లు, అవతారికాపద్యాలలో మొదటి దానిలో 'విజయనగర వృత్తాంతము సుజనులచే విన్నయట్టు సూన్యతవాక్కుల్' అని సూచించి వున్నాడు. రాయవాచకం కృష్ణరాయల అన్న వీరనరసింహరాయల (1504–1509) దినచర్యను గూర్చి, శ్రీకృష్ణదేవరాయల దిగ్విజయ

విశేషాలను గూర్చి తెలుపుతుంది. రాయవాచక కర్త వారికాలంలో విజయనగరంలో ఉన్నవాడు కాకపోవుటచే, అటుతర్వాతికాలంలో తాను ఇతరుల వల్ల విన్న విషయాలను వ్రాయడం జరిగింది. అందుచేతనే, కాలవ్యతిరిక్తమయిన సన్నివేశాలను, వ్యక్తులను, విషయాలను రాయవాచకంలొ చేర్చడం జరిగింది.

(3) రాయవాచక కర్త, రాయవాచకంలో సంకుసాల నృసింహకవి విరచిత 'కవికర్ణరసాయనం'నుండి రెండు పద్యాలను ఉద్ధరించాడు.[16] సాహిత్య చరిత్రకారులు 'కవికర్ణరసాయనము' శ్రీకృష్ణదేవరాయల అనంతరము(క్రీ. శ. 1640) జరిగిన రచనగా అభిప్రాయపడ్డారు.

(4) శ్రీకృష్ణదేవరాయల ప్రత్యర్థి అయి అతని కాలంలొ వున్న గజపతి వంశపాలకుడు ప్రతాపరుద్రగజపతి (క్రీ. శ. 1497–1538) కాని రాయవాచకం శ్రీకృష్ణదేవరాయల సమకాలికుడుగా బాహుబలేంద్ర ముకుంద గజపతిని పేర్కొంటుంది. తెలుగువాడయిన ఈ బాహుబలేంద్ర ముకుంద గజపతి క్రీ.శ. 1560 నుండి క్రీ. శ. 1568 వరకు కళింగోత్కలాలను పరిపాలించాడు.[17] అందుచే రాయవాచకం క్రీ.శ. 1568 తర్వాతనే వ్రాసి ఉండాలి.

(5) విద్యారణ్యులు విజయనగరస్థాపనకు "శాలివాహన శకాబ్దములు లెక్క ౧౧౨౭ యేండ్లు వెయ్యింన్నూటయిరువైయేడేండ్ల మీదచెల్లే ప్రభవనామ సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమి స్థిరవారం శుభయోగ శుభకరణములు గూడిన శుభముహూర్తమందు ముహూర్తము జేసి, కృష్ణపక్షం అమావాస్యనాటి రాత్రి నిశిసమయమందు శంఖుస్థాపనం"చేసినట్లు రాయవాచకం తెలుపుతుంది.[18] అంతేగాక, వీరనరసింహరాయల కాలం నాటికి ఇరవై తొమ్మిదిమంది రాజులు మున్నూరేండ్లు పాలించారని జరిగిపోయిన కాలాన్ని చెప్పి, భవిష్యత్తులో "ఇంక అరువైయేండ్లు పట్టణమున్ను సింహాసనమున్ను నిలిచియుండును"[19] అని కూడా చెప్తుంది. ఇక్కడ చెప్పిన ప్రభవనామ సంవత్సర చైత్రశుద్ధ పౌర్ణమి స్థిరవారానికి సరిఅయిన శాలివాహనశక సంవత్సరం 1129;1127 అని చెప్పడం పొరపాటు. దీనికి సరిఅయిన క్రీస్తుశకకాలము 1207 మార్చి 15

రాయవాచకము

గురువారం.[20] చైత్రశుద్ధ అమావాస్యకు సరిఅయిన క్రీస్తుశక కాలం 1207 మార్చి 30 శుక్రవారం.[21]

కాని ఇచట కాల నిర్ణయానికి రాయవాచక కర్త చెప్పిన శాలివాహన శకం 1127నే లెక్కలోనికి తీసుకోవటం సరిఅయినదిగా కనబడుతుంది. ఈ శక సంవత్సరానికి సరిఅయిన క్రీస్తువత్సరం 1127+78 = 1205. అదారభ్యం వీరనరసింహరాయలకాలం నాటికి మున్నూరేండ్లు అయినట్లు రాయవాచకం చెప్తుంది, అనగా క్రీ.శ. 1205+300 =1505. ఇది సరిగా కృష్ణదేవ రాయల ముందు పాలించిన అతని అన్న వీరనరసింహరాయలు పట్టాషిక్తుడైన కాలానికి నరిపోతున్నది. అటుతర్వాత ఆరవైయేండ్లు అనగా క్రీస్తుశకం 1505+60 =క్రీ.శ. 1565 వరకు, పట్టణమున్ను సింహాసనమున్ను నిలిచి ఉంటాయని రాయవాచకం భవిష్యత్తును చెప్పింది. ఇది రక్షస-తంగడి యుద్ధం జరిగి విజయనగరం ధ్వంసమయిన వత్సరం. రాయవాచకంలో ఈ విషయం భవిష్యత్తును గూర్చి చెప్పినట్లు ఉండినా, యదార్థానికి ఈ రక్షస—తంగడి యుద్ధం (క్రీ.శ. 1565) తర్వాతనే రాయవాచకం వ్రాయడం జరిగిం దని మనం అనుకోవాలి. చరిత్రలో జరిగిపోయిన విషయాలను ఇట్టి భవిష్య పురాణులుగా చెప్పడం మనకు సంప్రదాయమే.

విజయనగర స్థాపన జరిగింది క్రీ. శ. 1336లో అని చరిత్రకారులు ఏకగ్రీవంగా అంగీకరించిన విషయం. రాయవాచకం 130 వీండ్ల తేడాతో విజయనగరకాలాన్ని తప్పుగా చెప్పినా, అప్పటినుండి వీరనరసింహరాయల కాలానికి (క్రీ.శ.1505..1509). అటుతరువాత విజయనగర విధ్వంసకాలానికి (క్రీ.శ. 1565) రాయవాచక కర్త చెప్పిన కాలం లెక్కింపు సరిపోతున్నది.

(6) రాయవాచక కర్త క్రీస్తుశకం పదహారవ శతాబ్దపు పూర్వా ర్ణంలో రచించిన వీకామ్రనాథుని 'ప్రతాపచరిత్ర'[22] చూచినట్లు, రాయవాచకంలో చెప్పిన "ఢిల్లీలోనున్న ప్రతాపరుద్రుని వృత్తాంతము"[23] సూచిస్తుంది. అట్లే, పదహారవ శతాబ్దపు మధ్యకాలంలో రచించినట్లు భావింపబడిన 'సభాపతి వచనము'[24] నుండి రాయవాచకకర్త చాలావిషయము ఉద్ధృతమొనర్చాడు.[25]

(7) రాయవాచకంలో రాయలవారు వేగర్లను పంపించిన పట్టణాల జాబితాలో మైసూరు, చెన్నపట్టం,[26] చెప్పబడినాయి. అట్లె బాగానగరం లేక భాగ్యనగరాన్నికూడా రాయవాచకం పేర్కొంటుంది.[27] ఈ పట్టణాల నిర్మాణ కాలాలు రాయవాచక రచనా కాలాన్ని నిర్ణయించడానికి ఉపకరిస్తాయి.

క్రీ.శ. 1571లో కాని మైసూరు పట్టణం వీర్పడలేదని చరిత్రికారుల అభిప్రాయం.[28]

ఇచట పేర్కొన్న చెన్నపట్టం కర్ణాటకంలోని చెన్నపట్టణం. విజయనగర దళపతి, సామంతుడు అయిన రాణా ఇమ్మడి జగదేవరాయడు దీనికి క్రీ.శ. 1580లో కోట వీర్పరచి, తనకు రాజధానిగా చేసుకొని పాలించినాడని చరిత్రికారుల అభిప్రాయం.[29]

బాగానగరం లేక భాగ్యనగరమనేది హైదరాబాదుకు మరొక పేరు. దీనిని గోల్కొండ సుల్తానైన ముహమ్మద్ కులీకుతుబ్ షా (క్రీ. శ. 1580-1612) క్రీ.శ. 1591లో నిర్మించాడని చరిత్రికారుల నిర్ణయం.[30]

(8) రాయవాచకం శ్రీకృష్ణదేవరాయలవారి సామంతుల, అమరనాయకుల దళపతుల పేర్లను మనకు తెలిపింది. వీరందరు చారిత్రకవ్యక్తులే. వీరిలో రాణా జగదేవుడు, మట్ల అనంతరాజు, వెలిగోట యాచమనాయడు, సాళువ మేకరాజు, చెవ్వప్పనాయడు, కృష్ణప్పనాయడు, అయ్యనమలక పేర్కొనబడినారు.[30a] కాని వీరు కృష్ణదేవరాయల కాలంలో చారిత్రక ప్రసిద్ధి వహించినవారు కాదు; కృష్ణదేవరాయలనాటి శాసనాలలోకాని, సమకాలిక సారస్వతంలో కాని వీరి పేరు వినపడదు. అచ్యుతరాయలకాలంలో (1530-1542) కూడా వీరు చారిత్రక ప్రసిద్ధి వహించలేదు. సదాశివరాయల కాలం (క్రీ. శ. 1542-1576)లో, క్రీ. శ. రక్షస-తంగడి యుద్ధానంతరం, క్రీ.శ. 1570 మొదలు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన ఆరవీటి వంశ

రాయవాచకము

పాలకుల కాలంలో, వీరు రాజకీయంగా ప్రాముఖ్యం వహించడం, వీరిపేర్లు సమకాలిక శాసనాలలో, సారస్వతంలో కనపడడం జరిగాయి.

పైన పేర్కొన్నవారి చరిత్రను కొంత ఇచట క్లుప్తంగా చెప్పడం అవసరం.

రాణా జగదేవుడు కర్ణాటక రాష్ట్రమందలి చెన్నపట్టణపాలకుడయిన ఇమ్మడి జగదేవుడు. ఇతడు ఈ చెన్నపట్టణానికి క్రీ. శ. 1580లో కోట కట్టించి, దానిని రాజధానిగా పాలించాడని పైన చెప్పి ఉన్నాము. ఇతడు అళియ రామరాయల కాలమాదిగా విజయనగర రాజులను పట్టభద్రులను చేయుటలో ప్రముఖపాత్ర వహించినట్లు, పొన్నతోట ఓభక్తకవి ఇతని కంకిత మిచ్చిన వామనపురాణం పీఠికలోని ఈ క్రింది పద్యం తెలుపుతుంది.

అళియ రామావనీశుఁ దిర్మలనృపాల
వరుల శ్రీరంగరాయల సరసుఁడైన
వీరవెంకటరాయని వెలయరాయ
పట్టభద్రులఁజేసె నప్పార్థివుండు.

ఇతడు రెండవ వెంకటపతి దేవరాయలకాలం (క్రీ. శ. 1586–1614)లో, అధికారానికై అప్పుడు ఉన్న అంత:కలహాలలో, తిరుగుబాట్లలో, వేంకట పతి దేవరాయల పక్షం వహించి అతనిని సింహాసనంపై నిలబెట్టినవాడు.[31]

మట్ల అనంతరాజు సాహిత్యవేత్తలకు 'కకుత్స్థ విజయ' కావ్యకర్తగా తెలుసు. ఇతడు పై చెప్పిన జగదేవరాయనితోపాటు, రెండవ వెంకటపతి దేవరాయలకాలంలో వీర్పడిన తిరుగుబాట్లనణచి, యవనదాడుల నెదిరించి, ఆ రాయలకు సింహాసనమున నిలకడ గలిగించినవాడు. 'కళాపూర్ణోదయ' కృతిపతి నందేల కృష్ణమరాజు తిరుగుబాటు నణచి రాయలకు మినుమిక్కిలి సహాయపడినవాడు.[32] క్రీ.శ. 1606(శా.శ. 1527 గతవిశ్వావసు సంవత్సరం) నాటిది,సీసమాలికలో,అనంతభూపాలుని సిద్ధవటశాసనం ఒకటి లభించింది.[33] ఈ శాసనం "వీరవెంకటరాయ విభుండు చంద్రగిరీంద్ర సీమ సామ్రాజ్యంబు

సేయుచుండ" అని రెండవ వెంకటపతి దేవరాయలను పేర్కొని, అనంత భూపాలుని, "విబుధ కకుత్స్థ విజయ ప్రబంధాది కావ్యనిబంధనగ్రంథకర్త" "అఖిల కర్ణాట సింహాసనాధీశ్వర దక్షిణ బాహాభీదానధారి" అని వర్ణించింది. అతని ఇతర ఘనకార్యాలను పేర్కొన్నది.

వెలుగోటి యాచమనాయడు కస్తూరి రంగప్ప నాయనిపుత్రుడు. ఇతనికే పెద్ద యాచమనాయడని, యాచభూరుడని పేర్లు. ఇతడు క్రీ. శ. 1601-1602 ప్రాంతంలో తమిళదేశంలోని తిరుగుబాట్ల నణచి రెండవ వెంకటపతి దేవరాయల నుండి పెరుంచేడుసీమ (చెంగల్పట్టు,మదురాంతకం తాలూకాలు)ను అమరంగా పొందినవాడు. రెండవ వెంకటపతి తర్వాత నాలుగు వత్సరాలు మాత్రమే పాలించిన శ్రీరంగరాయల (క్రీ.శ. 1614-1619)ప్రత్యర్థుల నెదిరించి, అతనిని సింహాసనముపై కుదురుపరచవలెనని తీవ్రప్రయత్నము చేసినవాడు శ్రీరంగ రాయల తర్వాత రామదేవరాయల (క్రీ. శ. 1619-1629)ను విజయనగర సింహాసనమున నిలుపు ప్రయత్నంలో సుప్రసిద్ధమయిన తోపూరు యుద్ధం (క్రీ.శ. 1617)లో గొబ్బూరు జగ్గరాయాది ప్రత్యర్థులనెదిర్చి జయించినవాడు. ఈ యాచమనాయని వీరోచిత కృత్యాలు వెలుగోటివారి వంశావళిలోను, అనేక కైఫియత్తులలోను, చాటువులలోను వర్ణింపబడినాయి.[34]

సాళువ మాకరాజు రెండవ వెంకటపతి కాలంలో, రెండవ శ్రీరంగ రాయల కాలం (1614-1619)లో ఉండి వారి ప్రత్యర్థివర్గంలో చేరినవాడు. ఈ సాళువ మాకరాజు తండ్రి అయిన సాళువ తిమ్మరాజుకే చదలువాడ మల్లన కవి తన 'విప్రనారాయణ చరిత్ర' నంకిత మిచ్చాడు. పై చెప్పిన తోపూరు యుద్ధంలో మాకరాజు గొబ్బూరి జగ్గరాయలపైపు పోరాడాడు.[35]

చెవ్వప్పనాయడు తంజావూరు నాయకరాజుల మూలపురుషుడయిన చెవ్వప్పనాయకుడు (క్రీ. శ. 1535-1580) అయి ఉండవచ్చు. ఇతడు అచ్యుతదేవరాయల దేవియైన తిరుమలాంబ (?) చెల్లెలు మూర్త్యాంబ భర్త. కొటికం విశ్వనాథనాయకుని సమకాలికుడు. ఇతడు క్రీ. శ. 1580 వరకు జీవించి ఉండినా, ఇతని పరిపాలన క్రీ.శ. 1572కు పరిమితమయింది.[36]

రాయవాచకము

కృష్ణపన్నాయడు విశ్వనాథనాయకుని పుత్రుడై ఉండవచ్చు.[37] ఇతడే మధురనాయక రాజ్యస్థాపకుడని వెంకటరమణయ్యగారి అభిప్రాయమును పైన చెప్పి ఉంటిమి. విశ్వనాథుని పుత్రుడైన ఈ కృష్ణప్పనాయకుడుగాక, సదాశివ రాయలకాలంలో అడపం బయ్యప్ప నాయకుని పుత్రుడు మరిఒక కృష్ణప్ప నాయకుడు కానవస్తాడు. ఇతడు హసన దేశాన్ని అమరనాయకంగా పాలించాడు. క్రీ.శ. 1562, 1563 నాటివి కర్ణాటక శాసనాలు మూడు ఇతనిని పేర్కొంటాయి.[38]

అయ్యనమలుక, సదాశివరాయలకాలంలో దుమ్మెసీమను అమరంగా పాలిస్తున్నట్టు క్రీ. శ. 1562 నాటి ఒక కర్ణాటక శాసనం చెప్తుంది. ఈ శాసనంలో ఇతడు అయ్యనమలుక వొడెయరు అని పిలువబడ్డాడు.[39]

పైన కనుపరచినవ్యక్తులు,సన్నివేశములు రాయవాచకము ఖచ్చితముగా క్రీ.శ. 1575కు పూర్వము వ్రాసినది కాదని సూచించును. రాయవాచక మందలి బాగానగర లేక భాగ్యనగర ప్రసక్తి అది, ఆ నగర నిర్మాణము (1591) తర్వాతనే వ్రాసి ఉండవలెనని సూచిస్తుంది. పోగా,

(9) రాయవాచకము పైన కనపరచిన చారిత్రక వ్యక్తులతోపాటు కొటికం విశ్వనాథనాయకుని కూడా కృష్ణరాయల దళనాయకులలో ఒకనిగా పేర్కొనింది.[40] ఇతనిని మహామండలేశ్వరుడనిగాని, మధురరాజ్యపాలకుడని గాని రాయవాచకము ఎక్కడా చెప్పలేదు. రాయవాచకమును రచించిన 'మహామండలేశ్వర కాశీవిశ్వనాథనాయని స్థానాపతి,' ఈ 'దళనాయకు'డయిన విశ్వనాథనాయని స్థానాపతి కాడనుటకు, ఈ విశ్వనాథనాయకులు వేర్వేరు వ్యక్తులనుటకు ఇది బలవత్తరమైన సాక్ష్యము. ఇక,

(10) రాయవాచకము పేర్కొనిన ఈ మహామండలేశ్వర విశ్వనాథ నాయనయ్య ఎవ్వరనునది విచారణీయము. మధురనాయక రాజులలో వారి మూలపురుషుడుగా ఎంచబడే నాగమనాయని పుత్రుడు విశ్వనాథనాయకుడుగాక మరి ఒక విశ్వనాథనాయకుడు ఉన్నాడు. ఇతడు క్రీ. శ. 1595 మొదలు 1602 వరకు మధురను పాలించిన రెండవ కృష్ణప్ప తమ్ముడు.[41] ఇతడు తన

అన్నతో కలిసి రాజ్యము పాలించినాడని చరిత్రకారుల అభిప్రాయము. రాయ వాచక రచయిత అయిన స్థానాపతి 'విస్సప్ప' అనబడే ఈ విశ్వనాథనాయకుని స్థానాపతి అయి ఉండవలె.

పై ఉపపత్తులన్నీ రాయవాచకకర్త రెండవ వెంకటపతి దేవమహా దేవరాయలకాలం(క్రీ.శ. 1586-1614)లోనో, అటు తర్వాతనో ఉన్నవాడని సూచిస్తాయి. కాని ఇతడు మహామండలేశ్వర విశ్వనాథనాయనయవారి స్థానాపతి అగుటచే, ఈ విశ్వనాథనాయనయ్యను రెండవ వెంకటపతి దేవరాయలకాలం (క్రీ.శ. 1586-1614)లోనే ఉండి, క్రీ. శ. 1595 మొదలు 1602 వరకు మధురను తన అన్నతోపాటు కలిసి పాలించిన రెండవ కృష్ణప్ప తమ్ముడు విశ్వనాథనాయకునిగా గుర్తించవలసివస్తుంది. అందుచే రాయవాచకాన్ని క్రీ.శ. 1592, 1602ల మధ్య ఎప్పుడో వ్రాసి ఉండవలె. ఇది తరువాత జనబాహుళ్యంలో బాగా ప్రచారంలోకి వచ్చి ఉంటుంది. అందుచేతనే, తర్వాత సుమారు యాభై ఏండ్ల తర్వాత ఉండిన కుమార ధూర్జటి, ఆర్వీటి కోదండరామ రాజు రెండవ కొడుకైన చినవెంకటపతి ఆదేశంమీద రాయవాచకాన్ని 'కృష్ణరాయవిజయ'మనే పేర పద్యకృతిగా మలచడం జరిగింది. ప్రస్తుతానికి రాయవాచకం క్రీ.శ. 1592, 1602ల మధ్య వ్రాసినట్లే నిర్ణయించవలసి ఉన్నది. ఇంతకన్నా సూక్ష్మంగా రచనా కాలాన్ని నిర్ణయించడానికి ఆధారాలు లేవు.

కాలనిర్ణయానికి సంబంధించిన ఈ చర్చను ముగించే ముందు ఒక అనుమానాన్ని పాఠకుల ముందు ఉంచాలి. రాయవాచకకర్త రెండవ వెంకటపతి(1586-1614) కాలంలోనే ఉన్నవాడయితే, రాయవాచకంలో, రెండవ వెంకటపతి కాలంలోనే రాజకీయప్రాముఖ్యాన్ని వహించి ఉన్న మట్ల అనంతరాజు, రాణాజగదేవు మొదలైన ప్రసిద్ధవ్యక్తులను కృష్ణదేవరాయల ఆస్థానంలో ఉన్నవారుగా వీల చెప్పవలసివచ్చిందిా దీనికి ప్రస్తుతంలో సమాధానం లేదు. ఈ అనుమానం మీద రాయవాచకకర్త రెండవ వెంకటపతి కాలం తర్వాత ఉండినవాడని చెప్పడానికి, అతడు విశ్వనాథనాయనయ్యవారి స్థానాపతి అనే విషయం అడ్డు తగులుతుంది.

రాయవాచకము – చారిత్రకాధారము

రాయవాచకం చరిత్రకారులకు బంగారుగనియని మొదటనే చెప్పితిమి. విజయనగర చరిత్రికారులకు, అందును ప్రత్యేకముగ సాహితీసమరాంగణ సార్వభౌముడయిన శ్రీకృష్ణదేవరాయల చరిత్రపై కృషి చేయువారికి ఇది అమూల్యమైన మౌలికాధారము. చారిత్రికాధారంగా దీని విలువను చరిత్రికారులనేకులు గుర్తించారు; కాని ఈ గనిని త్రవ్వి విజయనగర చరిత్రలో బంగారుపంట పండించినవారు, విజయనగర చరిత్రలో అర్ధశతాబ్దమునకు మించి అవిరళకృషి గావించిన డాక్టర్ నేలటూరు వెంకటరమణయ్యగారు విజయనగర చరిత్రకు సంబంధించి, కృష్ణరాయల పరిపాలనా కాలానికి ప్రత్యేకించి, రాయవాచకంలోని అనేకానేక విషయాలను, ముఖ్యంగా ఆనాటి పరిపాలనాయంత్రాంగానికి, కృష్ణరాయల దిగ్విజయాలకు సంబంధించిన విశేషాలను, సమకాలిక సారస్వతంలో, శాసనాలలో చెప్పిన విషయాలతో, విదేశీయుల రచనలతో సమన్వయించి, తెపారువేసి, దానిలోని గుణ, దోష నిరూపణ చేసి, దాని నిగ్గు తేల్చిన మనీషి వెంకటరమణయ్యగారు.[42] వెంకట రమణయ్యగారు విశేషకృషి సలిపి ఉన్నప్పటికి, రాయవాచకంలోని చారిత్రిక విషయాలకు ఆంగ్ల, ఆంధ్రభాషలలో సమగ్రవ్యాఖ్యానాన్ని సంతరించి పరికటించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది; కాని అది ప్రత్యేకమయిన విపులగ్రంథం అవుతుంది; దానికిది చోటు కాదు.

చారిత్రికాధారంగా రాయవాచకానికి గల ప్రాముఖ్యాన్ని గూర్చి పండితులు వెలిబుచ్చిన అభిప్రాయాలను కొన్నింటిని ఇచ్చట చెప్పుడం అవసరం. విజయనగర చరిత్రికు గల మౌలిక సారస్వతాధారాల సంకలనమయిన Sources of VijayanagarHistory,1919లో ప్రచురింపబడింది. దాని ఆంగ్ల ఉపోద్ఘాతంలో, సంకలనకర్త రంగస్వామి సరస్వతి ఇట్లా వ్రాశాడు : " The hitherto not well exploited 'Krishna Raya Vijayam' and the 'Raya Vachakam' throw much light upon the actual course of Krishria Raya's Campaign against Orissa."[43] 1933లో ఆంధ్ర సాహిత్యపరిషత్తు (కాకినాడ) వారు తమ 33వ ప్రచురణగా రాయవాచకాన్ని

పుస్తకరూపంలో ప్రచురించారు. దాని Forewordలో యస్. కృష్ణస్వామి అయ్యంగార్ : "It certainly is worth publication as a work of historical character bearing upon the reign of the great Vijayanagar emperor Krishnaraya..... the details given are of value and throw light upon a few points upon which light is badly needed..... the work is a welcome addition to the sources of history of an important period, and is likely to prove useful in the handy form in which it is printed."[44] దాని Introduction లో జయంతి రామయ్య పంతులుగారు : "This chronicle..... is now republished in book form for the use of those engaged in historical research." "In some parts, it receives remakable confirmation from the accounts of the portugese writers paes and Nuniz." "Besides affording valuable information about a most notable epoch in the history of Southern India, the chronicle gives us an insight into the daily routine of life which the kings in those days were expected to live and which they very probably lived"[45] "రాయవాచకము, చారిత్రిక విషయముల పట్టిక (Chronicle) అగుటచే వర్ణనలేమియు లేవు. కవి కేవలము చారిత్రికాంశములను వరుసక్రమమున చెప్పెను..... పెక్కు చారిత్రిక విషయములను క్రమముగ తెల్పుటచే విజయనగర చరిత్రను తెలిసికొనగోరు చరిత్రికారుల కిది మిక్కిలి తోడ్పడును..... వచనచారిత్రిక గ్రంథమగు 'రాయవాచకము,' చంధోబద్ధమగు చారిత్రిక కావ్యమగు 'కృష్ణరాయ విజయము' కృష్ణదేవరాయల చరిత్రను ఆంధ్రులకు అందచేయు అపూర్వ గ్రంథములు" అని అరుణకుమారిగారు చెప్పినారు.[45a] 'ఆంధ్రవచన వాఙ్మయ' సిద్ధాంతవ్యాసకర్తలైన కులశేఖరరావుగారు ఇట్లు చెప్పినారు : చారిత్రకవచనైక గ్రంథములందు రాయవాచక మొకట. ఇదివరకు వెలువడిన చారిత్రిక గ్రంథములకు ప్రతాపచరిత్ర, సిద్ధేశ్వరచరిత్ర ములకన్న నిది విశిష్టమైనది. ఇందలి చారిత్రక విశేషములు, మరికొంత యదార్థములుగనుండుటయే దీనికి కారణము..... ఇట్లే గ్రంథకర్త గ్రహించిన విశేషములు, ప్రతాపచరిత్ర కన్నను, చరిత్రకు సన్నిహితముగానున్న వనుట సమంజసము..... జరిగిన పన్నివేశములపైని, చారిత్రకాంశముల

రాయవాచకము

మీద నీతని దృష్టియుండుటచే, భాష, శైలి మున్నగువాని నీతడంతశ్రద్ధగా పాటించి యుండలేదు. అందుచేత వ్యావహారిక ప్రయోగములిందున్నవి. సాహిత్యకమైన ప్రాధాన్యము నాతడు పాటించి యుండకపోవుట కూడ నీ కర్తకు చరిత్రపైగల యభినివేశమును స్పష్టపరచుచున్నది.[45b]

రాయవాచకమందలి విషయాలను, విజయనగర చరిత్రకు సంబంధించి తాను వ్రాసిన గ్రంథాలలో అతివిస్తారముగా ఉపయోగించుకొన్న నేలటూరు వెంకట రమణయ్యగారు, "Whatever be the date of its Composition, it stands the test of facts remarkably well. The genuineness of the various items of information which it supplies can be proved by a comparison with the inscriptions, and the contemporary Prabandhas and the Portuguese records."[46] అన్నారు. కాని వేరొకచోట వెంకటరమణయ్యగారు ఈ క్రింది అభిప్రాయమును వెలిబుచ్చినారు. "రాయవాచక మంతటి విశ్వాసపాత్రమైన యాధార గ్రంథముగాదు. రక్షసతంగడి యుద్ధానంతరము కావేరికి దక్షిణమందుండు రాయరాజ్యము నాక్రమించుకొనిన మధుర నాయకులు కృష్ణరాయలచే దక్షిణ రాజ్యమున బ్రతిష్ఠింపబడిరను నసత్య కల్పితగాథను ప్రచారములోనికి దెచ్చుట ఈ గ్రంథము యొక్క ముఖ్యోద్దేశము. కాని యందు వర్ణింపబడియుండు కృష్ణరాయల జైత్రయాత్రాకథన మన్యచరిత్రాధారముల మూలమున వాస్తవ మని తేలుచుండుటవలన దానిని మన మంగీకరించ వచ్చును."[47] వెంకట రమణయ్యగారి ఈ అభిప్రాయమందలి మొదటి రెండు వాక్యములు, ఆంగ్లములో వారొసగిన పై అభిప్రాయానికి కొంతవ్యతిరిక్తంగా ఉన్నాయి. వారు రాయవాచకంలో కొట్టవచ్చినట్టు కనబడే ఒకటిరెండు చారిత్రక విరుద్ధవిషయాలను జ్ఞప్తియందుంచుకొని ఇట్టి అభిప్రాయాన్ని వెలిబుచ్చారనుకొంటాను. వారు రచించిన విజయనగర చరిత్ర (2 భాగములు), కృష్ణదేవరాయలు అను ప్రామాణిక చారిత్రక గ్రంథాలలో, Studies in the Third Dynasty of Vijayanagar మొదలుగా ఆంగ్లంలో రచించిన చారిత్రక గ్రంథాలలో, రాయవాచకమునుండి విశేషముగా, విస్తారముగా విషయాల నుద్ధరించి, వాని చారిత్రక ప్రామాణ్యతను, ప్రాముఖ్యమును నిరూపించి ఉన్నారు. అట్లే పై

అభిప్రాయంలో, రాయవాచక ముఖ్యోద్దేశము మధురనాయక రాజ్యస్థాపన గూర్చిన అసత్యపుగాథను ప్రచారములోనికి తెచ్చుట అని వీల వెంకటరమణయ్యగారు చెప్పిరో అర్థమగుట లేదు. రాయవాచక ప్రారంభంలో దాని రచయిత తనను విశ్వనాథనాయనయ్య స్థానాపతిగా పేర్కొనుట తప్ప, ఇక ఆ గ్రంథంలో ఎచ్చటా మధురనాయక రాజుల ప్రసక్తి మాటవరసనైనను లేదు. పైన కనుపరచినట్లు మధురనాయక రాజ్యస్థాపకుడని తలచబడే కొటికం విశ్వనాథనాయకుని కూడా రాయవాచకకర్త, ఆ రాజ్యస్థాపకుడనిగాని, మధుర నాయకరాజుల మూలపురుషుడనికాని చెప్పలేదు; ఆతనిని కృష్ణదేవరాయల దళనాయకులలో ఒకడుగా మాత్రమే పేర్కొనినాడు. బహుశా, రాయవాచక కర్త, మధుర నాయక రాజ్యకాలంలో, ఉన్న, ప్రసిద్ధులయిన కొందరు చారిత్రిక వ్యక్తులను, కృష్ణరాయని కాలములో ఉన్నట్లు చెప్పుట వెంకట రమణయ్యగారి ఈ అభిప్రాయానికి కారణమై ఉండవచ్చు;కాని ఈ వ్యక్తులకు మధుర రాజ్యంతో ప్రసక్తి ఉన్నట్లు రాయవాచకం ఎక్కడా చెప్పలేదు. అందుచే, చారిత్రకాధార గ్రంథంగా, రాయవాచకమును గూర్చి వెంకటరమణయ్యగారు ఆంగ్లములో తెలిపిన అభిప్రాయమే సరి అయినది.

రాయవాచకంలో కొట్టవచ్చినట్లు కనబడే ఒకటి రెండు చారిత్రకవిరుద్ధ విషయా లున్నాయని చెప్పితిమి. వాటి నిచట కొంత పరిస్తావిస్తాము. మొదటిది విద్యానగర లేక విజయనగర నిర్మాణము. విద్యానగర నిర్మాణము శ్రీవిద్యారణ్యముని౦ద్రుల ప్రోత్సాహముతో క్రీ.శ, 1336లో మొదటి హరిహరరాయలు (క్రీ.శ. 1335/6–1353) ప్రారంభించినా డనునది పరిశోధనా ఫలితంగా చరిత్రకారు లంగీకరించిన సత్యము. కాని రాయవాచకము విద్యానగర నిర్మాణ ముహూర్త, శంకుస్థాపనలను గూర్చి, "శాలివాహన శకాబ్దములు లెక్క ౧౧౭౭ యేండ్లు వెయ్యిం న్నూట యిరువై యేడేండ్లమీద చెల్లే పరిభవనామ సంవత్సరం చైత్ర శుద్ధపౌర్ణమి స్థిరవారం శుభయోగ శుభకరణములు గూడిన శుభ ముహూర్తమునందు ముహూర్తము జేసి, కృష్ణపక్షం అమావాస్యనాటి

రాత్రి నిశిసమయమందు శంఖుస్థాపనం"[48] జరిగినట్లు తెలుపుతుంది. అనగా క్రీ.శ. 1205లో విద్యానగర నిర్మాణం ప్రారంభమయినట్లు తెలుపుతుంది.

ఇట్లాంటిదే కొంత చారిత్రిక కాలవిపర్యయంతో కూడి ఉన్నా, ఆసక్తికరమైన విషయము. శ్రీ తిరుపతి-తిరుమల వెంకటేశ్వర దేవస్థానప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయల, అతని దేవేరులైన తిరుమలదేవీ, చిన్నాదేవుల తామ్రప్రతిబింబాలను అందరూ చూచే ఉంటారు. శ్రీకృష్ణదేవరాయలు తన కళింగ దిగ్విజయానంతరము, రాయచూరు, కలుబరిగెలను జయించిన తర్వాత, తిరుపతి, కాళహస్తి దర్శించి, ఈ తామ్రప్రతిబింబాలను "శ్రీముఖ సంవత్సర ఆశ్వీజశుద్ధ 12 ది"కి, ఏ ఒకటో, రెండో రోజులు ముందుగా నిలిపినట్లు చెప్పుతుంది[49] ఈతేదీ క్రీ.శ. 1513, అక్టోబరు 12, మంగళవారానికి సరిపోతుంది. కాని కృష్ణరాయల పూర్వ దిగ్విజయ యాత్ర క్రీ. శ. 1517 నాటికి గాని పూర్తికాలేదు. రాయచూరు, కలుబరిగె దండయాత్రలు క్రీ.శ. 1520 నాటికి గాని ముగియలేదు.[50] అందుచే రాయవాచకం, సంఘటనల తర్వాత, క్రీ.శ. 1513లో ఈ తామ్రప్రతిబింబాలను నిలిపినారని చెప్పడం కాలవ్యతిరిక్తమయిన విషయము. కాని దీనినిబట్టి, రాయవాచకము చెప్పిన ఈ విషయమును ఉపేక్షింప తగదు. వీలనన, క్రీ.శ. 1513లో శ్రీకృష్ణదేవరాయలు పూర్వ దిగ్విజయ యాత్రను ప్రారంభించి ఉదయగిరిని ముట్టడిస్తున్న కాలంలో శక. 1435 శ్రీముఖ వైశాఖ బ. 12 సోమవారం (క్రీ.శ. 1513 మే 2)నాడు, మరలా శక. 1435 శ్రీముఖ ఆషాఢ శు. 11 సోమవారం (క్రీ.శ. 1513 జూన్ 13)నాడు వేంకటేశ్వరస్వామిని దర్శించినట్లు తిరుపతి-తిరుమల దేవస్థాన శాసనాలవలన తెలుస్తుంది.[51] ఈ సందర్భాలలో ఒకదానిలో శ్రీకృష్ణదేవరాయలు తన యొక్క, తన దేవేరుల తామ్ర ప్రతిబింబాలను అచట నిలపడం జరిగి ఉండవచ్చు; కాని ఈ విషయం ఎక్కడా శాసనస్థం కాలేదు; రాయవాచకాన్నిబట్టి, శ్రీముఖ సంవత్సరంలోనే మరలా, మూడవసారి, రాయలు వేంకటేశ్వరస్వామిని దర్శించి, ఈ తామ్ర ప్రతిబింబాలను నిలిపినట్లు తెలుస్తుంది. రాయవాచకకర్త చెప్పిన చారిత్రిక సంఘటనల(పూర్వదిగ్విజయము,

రాయచూరు, కలుబరిగె విజయాలు)కు, శ్రీముఖ(క్రీ.శ. 1513) సంవత్సరానికి, అయిదారు వత్సరాల తేడాతో కాలం కుదరకపోయినా, కృష్ణరాయలు తామ్రపత్రికా ప్రతిబింబాలను శ్రీముఖ (1513) సంవత్సరంలో నిలిపినాడని రాయవాచకం చెప్పిన విషయం యదార్థమనితోస్తుంది. రాయలు ఈ తామ్రపత్రికా ప్రతిబింబాలు నిలిపిన విషయాన్ని ఎప్పుడు నిలిపాడనే విషయాన్ని ఒక్క రాయవాచకం మాత్రమే చెపుతుంది. నాకు తెలియవచ్చినంత వరకు సమకాలిక సారస్వతంలో కాని, శాసనాలలోకాని ఈ ప్రస్తావన కానరాదు.

రాయవాచక కథనంలో ఆయువుపట్టనదగినది, అత్యంత ప్రధానమయినది కృష్ణరాయ దిగ్విజయ వృత్తాంతము. రాయవాచకంలో ఇచ్చిన ఈ దిగ్విజయ వివరాలు, కాలక్రమం, సమకాలిక శాసనాలనుండి సారస్వతం నుండి తెలియవచ్చు విషయాలతో చాలవరకు సరిపడి, విజయనగర చరిత్రకారులకు మిక్కిలి ఉపయుక్తంగా ఉన్నాయి. ఇంతేకాక, రాయవాచకం విజయనగర సామ్రాజ్య పరిపాలనాయంత్రాంగం, మంత్రాంగం, కోశాది వివరణము, రాజోద్యోగులు, పదవులు, సేనా వివరాలు, సాంఘిక మర్యాదలు, రాజసభా మర్యాదలు, రాజుల దినచర్య మొదలయిన అనేకవిషయాలను గూర్చి తెలియజేస్తుంది; వేషభాషలు మొదలగు విషయాలను గూర్చి కొంత తెలియజేస్తుంది. ఆనాటి రాజ్యాల,రాజుల బలాబలాల తారతమ్యం, వారి అంగబలం,అర్థబలం, వారి రాజకీయపు పెత్తుగడలు, రాజ్యవిస్తీర్ణాలు, దండన విధానాలు, వేగు మొదలగు ఆసక్తికరమగు ఎన్నోవిషయాలను మనకు ఎరుకపరుస్తుంది. ఈ విషయాలలో కొన్నిటిని విశ్లేషించి ఈ గ్రంథానికి అనుబంధంగా చేర్చడమైనది.

రాయవాచకము – ఆంధ్రవచన వాఙ్మయము

రాయవాచకం భాషావేత్తలకు, సాహిత్య పరిశోధకులకు వజ్రాలఖనియని తొలుతనే చెప్పి ఉంటిమి.

ఆంధ్రవచనవాఙ్మయంలో రాయవాచకానికొక విశిష్టస్థానముంది. ఒక

సాహిత్యవేత్త నుడివినట్లు. "దేశచరిత్రకు వలెనె తెలుగు వచన చరిత్రకున్ను ఇది మిక్కిలి ముఖ్యమైన గ్రంథము.[52] ఆంధ్రభాషలో వచనరచన చాలా ప్రాచీన మయినది. క్రీ. శ. 7వ శతాబ్దం నుండి వచనం వ్యవహారంలో ఉన్నట్లు శాసనాలవలన తెలుస్తుంది. అంతేకాదు ఈ వచనం సమకాలిక వ్యవహారభాషలో వ్రాయబడింది. క్రీ.శ. పదకొండవ శతాబ్దంలో నన్నయ మహాభారత రచనతో, చంపూ ప్రక్రియలో, ఆంధ్రసాహిత్యం ఆరంభమయిన తర్వాత కూడా, తెలుగు శిలాశాసనాలు కడవరకు వచనంలో, ఆయా శాసనాల కాలంలోఉన్న వ్యవహారభాష లోనే వ్రాయబడినాయి. తెలుగు పద్యశాసనాలు చాల కొద్ది మాత్రమే ఉన్నాయి. కాని సాహిత్యంలో మాత్రం విస్తారమైన వచనరచన ఉండినా, అది ఆదికవి అయిన నన్నయభట్టు కాలం నుండి పద్య కావ్యాంతర్గతంగా మాత్రమే కానవస్తుంది. నన్నయ వచనరచన సమకాలిక తెలుగు శాసనాలలోని వచనరచనకు (అనగా నాటి వ్యవహారభాషకు) దగ్గరగా ఉందని గిడుగు రామమూర్తి, జయంతి రామయ్యపంతులు, మల్లంపల్లి సోమశేఖరశర్మ మొదలగు శాసన పరిశోధకులు నిరూపించారు.[52a] కాని తరువాతి కాలంలో అది గ్రాంథికభాష ననుసరించి వ్యవహారభాషకు దూరమయిపోయింది. నన్నయ కాలం (క్రీ.శ. 11వ శతాబ్దం) నుండి పదిహేనవ శతాబ్దాంతం వరకు పద్యకావ్యాంతర్గతంగా తప్ప, విడిగా వచన రచన జరుగలేదు; స్వతంత్రమయిన వచనకావ్యమేది వెలువడలేదు. పదునాల్గవ శతాబ్దం నాటి కృష్ణమాచార్యుల 'సింహగిరి నరహరి వచనములు,' 'శఠకోప విన్నపములు' ఈ చెప్పినదానికి మినహాయింపు మాత్రమే. ఆంధ్రసాహిత్యంలో ప్రబంధయుగమని పేరుగాంచిన పదహారవ శతాబ్దం నుండి. తాళ్ళపాక పెదతిరుమలయ్య 'వెంకటేశ్వరవచనము'లాదిగ స్వతంత్ర వచనరచనలు పరిమితంగా తెలుగు సాహిత్యంలో చోటుచేసుకొన్నాయి. ఇవన్నీ చాలవరకు మత, వేదాంత వాఙ్మయానికి సంబంధించినవి; ఏ ఒకటో, రెండో తప్ప, మిగిలినవన్నీ గ్రాంథికభాషలో వ్రాసినవి.[53]

లౌకిక విషయాలకు సంబంధించి ఈ కాలంలో వెలువడిన వచనరచనలలో, వాని కాలక్రమంలో, ప్రతాపచరిత్ర, సభాపతి వచనము, రాయవాచకము

చెప్పుకోవాలి. ప్రతాపచరిత్ర 16వ శతాబ్దం పూర్వార్ధానికి చెందింది. గ్రాంధిక భాషలో రచించింది; ఆంధ్రసాహిత్యంలో తొలి చారిత్రక రచన. నిడుదవోలు వెంకటరావుగారు అన్నట్లు, "ఇది కాకతీయుల వృత్తాంతమును దెలుపు తొలి వచనకృతి-చారిత్రక కృతి."[54] 'ప్రతాపచరిత్ర'కర్త వీకామ్రినాథుడు. ఈ వీకామ్రనాథుడు కూడా రాయవాచకకర్తవలెనే ఖచ్చితముగా గుర్తింపవీలు కానివాడు. 16వ శతాబ్దం మధ్యకాలానికి చెందినది[55] 'సభాపతి వచనము' సభాపతి (రాజు) ఎటువంటి వాడుగ ఉండవలె అనువర్ణనతో ప్రారంభమగు చున్నది కాబట్టి 'సభాపతి వచనము' అని దీనికి పేరు వీర్పడింది. మంచి గ్రాంథిక రచన. కర్త ఎవరో తెలియదు.[56] ఇది ఒక చిన్న సంఖ్యార్థనామ ప్రకాశిక లేక సంకేత పదకోశం లాంటిది. పైన మనము చర్చించినట్లు, 16వ శతాబ్దం చివరనో, 17వ శతాబ్దపు ప్రారంభంలోనో వెలువడింది రాయవాచకం. దక్షిణదేశాంధ్రవాఙ్మయంలో మధురపురాంధ్ర వాఙ్మయ శాఖకు చెందినది. నిడుదవోలు వెంకటరావుగారు చెప్పినట్లు, "మధురలో విశేషమేమనగా వచన ములోగూడ మొదట కావ్యములు బయలుదేరుట. విశ్వనాథనాయకుని స్థానాపతి రాయవాచకముతో నీ వాఙ్మయచరిత్ర ప్రారంభమగుచున్నది." "మధుర నాయకులకాలమున బుట్టిన గ్రంథములలో రాయవాచకము ప్రథమము".[57]

ఈ చారిత్రిక వచన రచనలకు నాడు జనంలో బాగా ప్రచారం ఉండి ఉండాలి. ఎందువల్లనగా, వీకామ్రనాథుడి 'ప్రతాపచరిత్ర'ను అతనికంటె అర్వాచీనుడయిన కాసె సర్వప్ప ద్విపద కావ్యంగా మలిచాడు; అంతేకాదు. అటు తర్వాత కూచిమంచి జగ్గకవి 18వ శతాబ్దపు పూర్వార్ధంలో, దీనిని 'సోమదేవరాజీయ'మనుపేరిట పద్యకావ్యంగా రూపొందించాడు. ఇదేవిధంగా రాయవాచకాన్ననుసరించి, పదిహేడవశతాబ్దపు చివరిపాదంలో కుమారధూర్జటి 'కృష్ణరాయవిజయ' మనే పేరిట దానిని పద్యకావ్యంగా మలిచాడు.[58] తంజావూరి ఆంధ్రరాజుల చరిత్రలో రాయవాచకం నుండి రాజుల దినచర్యకు సంబంధించి సుమారు 25 పంక్తులు గ్రహింపబడ్డాయి.[58a]

రాయవాచకకర్త 'ప్రతాపచరిత్ర,' 'సభాపతి వచనము' చదివి 'రాయవాచకం'పేరిట కృష్ణదేవరాయని దిగ్విజయాలనుగుర్చి వ్రాయడానికి ప్రేరితు

డయినాడన్నా విప్రతిపత్తి ఉండబోదు. 'ప్రతాపచరిత్ర,''సభాపతివచనము' రాయవాచకకర్త నిండుఎరుకలోని వని చెప్పుడానికి రాయవాచకంలోనే సాక్ష్యముంది. రాయవాచకంలో ఢిల్లీసురధాణి వొరగంటి ప్రతాపరుద్రుడిని పట్టుకొని ఢిల్లీకి కొనిపోగా, అచట సురధాణి తల్లిగారు ప్రతాపరుద్రునిలో ఈశ్వరాంశ, సురధాణిలో విష్ణ్వాంశ చూచుట అనే సంఘటన చెప్పబడింది. ఇదే సంఘటన 'ప్రతాపచరిత్ర'లో చెప్పబడింది.[59] రాయవాచకకర్త ఈ విషయాన్ని ప్రతాపచరిత్రనుండి సంగ్రహించినాడనడంలో విప్రతిపత్తి లేదు. పోగా రాయవాచకంలో "కృష్ణరాయనికి మంత్రులు రాజనీతియుపదేశించుట" అనేశీర్షిక క్రింద, "తరుణుండై ....." అని ప్రారంభమయిన కందపద్యం మొదలు, "దుష్టజన నిగ్రహంబును శిష్టజనపరిపాలనంబును జేయవలయు" అనునంతవరకు గ్రాంథికభాషలో ఉండే వీడుపుటల గ్రంథమంతా 'సభాపతి వచనము' నుండి రాయవాచకకర్త యథాతథంగా గ్రహించాడు.[60]

రాయవాచకకర్త బద్దెన 'నీతిసార ముక్తావళి' నుండి నాలుగు పద్యాలు సందర్భోచితంగా చేర్చాడు. ఆంధ్రమహాభాగవతం నుండి, భారతం నుండి పద్యాలను చేర్చాడు. ఒకటి రెండు సంస్కృతశ్లోకాలను ఉటంకించాడు. తానొక నాలుగు అవతారికా పద్యాలను వ్రాశాడు. నాడు దక్షిణదేశీయాంధ్రులలో బద్దెన 'నీతిసార ముక్తావళి,' ఆంధ్రభారతం,భాగవతం మంచిప్రచారంలో ఉన్నాయని రాయవాచకం సూచిస్తుంది. ఇంతేగాక, పరిబంధ యుగానికి (16వ శతాబ్దం) చెందిన సంకుసాల నృసింహ కవి 'కవికర్ణ రసాయనము' నుండి రెండు పద్యాలను ఉద్ధృతమొనర్చాడు.[61]

ఆంధ్రచరిత్రకారులకేగాక, ఆంధ్రవాఙ్మయ చరిత్రకారులకు,సాహిత్య పరిశోధకులకుకూడా రాయవాచకం అత్యంతోపయోగమయినది.కృష్ణరాయల వారు తమ దిగ్విజయాల నన్నిటిని ముగించుకొన్న తర్వాత"కీర్తిశాశ్వతముగా నిలిచేటందులకు," తన మంత్రుల సలహాపై "కృతులందుకోవలెనని" నిశ్చయించి, అల్లసాని పెద్దనను 'మనుచరిత్ర'ను చెప్పవలసిందన్ని, ముక్కుతిమ్మనను 'పారిజాతాపహరణము' ప్రాయమనిన్ని ఆనతిచ్చినట్లు రాయవాచకం చెప్పుతుంది.[62] రాయవాచక మందించిన ఈ సమాచార మాధారంగా సాహిత్య

పరిశోధకులు మనుచరిత్ర, పారిజాతాపహరణ కావ్యాల రచనాకాలాన్ని నిర్ణయించడానికి ప్రయత్నించారు.[63] అష్టదిగ్గజకవీశ్వరులలో రాయవాచకం ముక్కు-తిమ్మయ్యను, అల్లసానిపెద్దన్నను, మాదనగారి మల్లయ్యను మాత్రమే పేర్కొంటుంది,[64] అష్టదిగ్గజకవులందరూ ఆంధ్రకవులు కారని, వారిలో తమిళ, కన్నడ భాషా కవులు కూడా ఉండినారని ఒక వాదముంది; బహుశా రాయలకు సమకాలికులయిన "అష్టదిగ్గజ" ఆంధ్రభాషా కవులు వీరు ముగ్గురే అయి ఉండవచ్చు. అట్లే, తురకలమీద రాయల విజయాన్ని గూర్చి ముక్కు-తిమ్మన చెప్పిన చాటువొకటి రాయవాచకంలోని కెక్కింది.[65] రాయవాచకం, రాయలనగరి విద్వాంసులుగా చతుర్వేది రామాదీక్షితులను, అష్టభాషాకవితా కృష్ణావధానులను, శాబ్దికం పాండిత్యం వెంకటరామ శాస్త్రులను,సహస్రావధాని ప్రభాకర శాస్త్రులను పేర్కొంది. ఇతరత్రా శాసనాలలో కాని, సారస్వతంలో కాని వీరి పేర్లు కనపడవు.[65a]

రాయవాచకము - భాషావిశేషాలు

పైన చెప్పిన సభాపతివచనం, ఉద్ధృతంచేసిన పద్యాలను మినహాయిస్తే రాయవాచకకర్త తానుగా చెప్పదలచిన విషయమంతా నాటి వాడుక భాషలో చెప్పాడు. ఇది నాడు ద్రావిడదేశంలో ఉన్న ఆంధ్రులలో నిత్యవ్యవహారంలో ఉన్న వాడుక భాష అనుకోవాలి. కాని ఈ భాషలో "ద్రావిడదేశంలో ఉన్న ఆంధ్రుల భాష"అని ప్రత్యేకించి చెప్పడానికి వీలాటి ఆస్కారం లేదు; ఈ భాషలో తమిళభాషా ప్రభావం చాయామాత్రంగా కూడా కనపడదు. ఒక్క అరవపదం కాని, తెలుగు తమిళాలు పరస్పరం ప్రభావితమై మార్పు చెందిన తెలుగు పదాలు కాని, తమిళ పదాలు కాని పొరపాటుగా కూడా రాయవాచకంలో కానరావు; రాయవాచకంలోనే కాదు, 17,18 శతాబ్దాలలో మూడుపూవులు ఆరుకాయలై వికసంచిన దక్షిణాంధ్రవాఙ్మయంలోనే లేవని చెప్పడంలో తప్పు లేదనుకొంటాను. 'అణ్ణగీర్లు'[66] 'సాపాటు' అనే పదాలు మినహాయిస్తే రాయవాచకంలో మరెట్టి తమిళపదాలు కాని, తమిళభాషాచ్ఛాయలోనికి వచ్చి రూపం మారిన తెలుగు పదాలు కాని కనపడవు.

రాయవాచకము

కాకతీయుల కాలం నుండి, ముఖ్యంగా క్రీ. శ. 1324లో కాకతీయ సామ్రాజ్యం పతనమై ముస్లిములు ఆంధ్రదేశంలో రాజకీయంగా అడుగుబెట్టి నప్పటినుండి. అనేక పారసీపదాలు రాజకీయ వ్యవహారపరంగా, తెలుగుభాషలో కొన్ని మార్పు లేక, కొన్ని ఇంచుక మార్పుతో చోటు చేసుకోసాగినాయి. శ్రీకృష్ణదేవరాయలకాలం నాటికి, 16వ శతాబ్ది పూర్వార్ధానికి, ఈ పారసిపదాలు నిత్యవ్యవహారంలో ప్రవేశించి సమకాలిక శాసనాలలో వాడబడుటేగాక, కవుల కావ్యాలలో కూడా చోటు చేసుకొని కావ్య గౌరవాన్ని కూడా పొందినాయి. 16వ శతాబ్దపు ఉత్తరార్ధం నుండి ఈ అన్యదేశ్యాలన్నీ తెలుగుభాషలో ఇమిడిపోసాగి, కాలక్రమంలో తెలుగు ప్రజల నిత్యవ్యవహారంలో అతిసామాన్య పదాలయినాయి. పదిహేడవశతాబ్దారంభం నాటికి తెలుగు వాడుక భాషలో మిక్కిలిగా వ్యవహారంలో ఉన్న పారసిపదాలు, ఎక్కువగా రాజకీయ పారిభాషికపదాలు, కొన్ని వేషభాషలను సూచించే పదాలు అనేకం మనము రాయవాచకంలో చూడవచ్చు. 15వ శతాబ్దాంతంలో బుడతకీచులు దక్షిణదేశంలో అడుగుబెట్టినప్పటినుండి వారికి విజయనగర చక్రవర్తులతో రాజకీయంగా ఏర్పడిన సాన్నిహిత్య ఫలితంగా కొన్ని బుడతకీచు (పోర్చుగీసు) పదాలు, మిగిలిన దక్షిణాదిభాషలలో చోటుచేసుకొన్నట్లే, తెలుగులోకూడా చోటుచేసుకొన్నాయి.[66a] రాయవాచకంలో ఒకటిరెండు బుడతకీచుపదాలుకూడా మనకు కనిపిస్తాయి.[66b] ఈ అన్యదేశ్యపదాలు ఆంధ్రవాఙ్మయంలో శ్రీనాథుని కాలం నుండి చోటుచేసుకొన్నా, దక్షిణాంధ్రవాఙ్మయంలో వీని వాడుక అతివిస్తారంగా కనిపించడం వీని వ్యాప్తికి, ప్రాచుర్యానికి ఒక కొలమానమని చెప్పవచ్చు.

రాయవాచకంలో ఉన్న పారసీపదాలను మినహాయిస్తే, రాయవాచకాన్నిబట్టి అప్పటి దక్షిణాది తెలుగు స్వచ్ఛంగా ఉండేదని స్పష్టమవుతుంది. మధుర, తంజావూరు తెలుగు నాయకరాజుల తర్వాత, వారిస్థానంలో పాలకులుగా వచ్చిన మహారాష్ట్ర రాజుల కాలంలో కూడ దక్షిణాది తెలుగు తన అచ్చదనాన్ని పోగొట్టుకొనలేదు. సుమారు మూడువందలఏండ్లు తమిళదేశపు నడిబొడ్డులో స్థావరమేర్పరచుకొని, తమిళభాషతో సన్నిహిత సంపర్కమునకు అవకాశము కలిగిన తెలుగు, ఆ భాషచే ప్రభావితము గాకపోవుట, ఆ రెండు

భాషల మధ్య చెప్పుకోదగిన ఎట్టి ఆదాన ప్రదానములు లేకపోవుట విస్మయము కలిగించు విషయము. సరళస్వభావముగల తెలుగులో పరుషస్వభావముకో కూడిన అరవమాటలు ఇమడకనా? భాషావేత్తలు ఈ విషయము పరిశీలించ గలరు. బహుశా, నాడు, తమిళదేశములో తెలుగు రాజభాష అయి ఉండుట కూడా దీనికొక కారణమయి ఉండవచ్చును.

రాయవాచక భాష నోటిమాటకు చేతిప్రాతకు సామరస్యము కుదిరిన వాడుకభాష; లక్షణగ్రంథాలలోని సూత్రాలకు కట్టుబడని భాష; సమకాలిక శాసనాలలో కనబడే భాష. ప్రాచీన పద్యకావ్యాంతర్గతమైన వచనాన్ని వదలిపెట్టే, మిగిలిన తెలుగు వచన గ్రంథాలు చాల వరకు వాడుక భాషలోనే ఉన్న విషయం గిడుగు రామమూర్తి పంతులుగారు దృఢపరచారు; వేటూరు ప్రభాకరశాస్త్రి మొదలగు సాహిత్యవేత్తలు, భాషా విమర్శకులు ఒప్పుకొన్న విషయం. కాని రాయవాచకం లోని భాష లక్షణ విరుద్ధ మయినదే కాని, కావ్య గౌరవం పొందనిది కాదు; రాయవాచకం లోని భాషకు రక్షితాంధ్ర వాఙ్మయంలో విస్తారంగా ప్రయోగాలు కనబడతాయి. ఈ భాషా విశేషాలను ప్రస్తావించే ముందు, ఈ భాషను గూర్చి పండితులు వ్యక్తం చేసిన అభిప్రాయా లను కొన్నిటిని గమనిస్తాము.

1914 లో రాయవాచకాన్ని ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో మొదటి సారిగా ప్రకటిస్తూ జయంతి రామయ్య పంతులుగారు; "భాష తటుపుగా అక్షర విరుద్ధమయినను జరిత్రాంశములే ప్రధానము చేసియు దక్షిణ దేశమం దానాడు వ్యాపించియున్న వ్యావహారి కాంధ్ర భాషా స్వరూపము లోకమునకుఁ దెలియుట మంచిదనియు వాక్యరచన మున్నది యున్నట్లే ప్రకటించు చున్నారము."[67] 1933 లో రాయవాచకాన్ని పుస్తక రూపంలో ప్రకటిస్తూ, జయంతి రామయ్య పంతులుగారు పై అభిప్రాయాన్నే, తమ ఆంగ్ల పీఠికలో కొంత విపులీకరించారు: "The book is written in the colloquial Telugu which seems to have been current among the Andhra residents in the Tamil districts about the middle of the

16th Century A.D. The language is often faulty and the style involved and some times obscure. Paragraphs and sometimes sections run into one another without any regard to clearness of expression. Punctuation was unknown to the writer."[68] ఆ ప్రచురణకే వ్రాసిన Foreword లో కృష్ణస్వామి అయ్యంగార్: "The language of the work is a rather popular form of Telugu and certain features of the language would indicate that it is the Telugu of the Tamil Country. Perhaps the agent was a Telugu of Tamil domicile."[69]

రంగస్వామి సరస్వతి Sources of Vijayanagar History (1919)లో రాయవాచకానికి వ్రాసిన సంగ్రహ ఆంగ్లానువాద ప్రారంభంలో: "It is written in colloquial Telugu Prose."[70] 'ఆంధ్ర వచన వాఙ్మయము'లో నిడుదవోలు వేంకటరావుగారు: "ఇందు సరళమైన వ్యావహారిక వచనము గలదు."[71] 'తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావము' (1988) అనే తమ గ్రంథంలో, రాయవాచకంలోని ఉర్దూ, ఫారసీ పదాలలో కొన్నిటికి అర్థనిరూపణచేస్తూ, కె. గోపాలకృష్ణరావుగారు: "ఇది చారిత్రక ప్రాధాన్యముగల వచన కావ్యము. విజయనగర వృత్తాంతము, శ్రీకృష్ణ రాయల చరిత్రము మున్నగు అంశము లిందు నాటి వ్యవహార భాష యందు వివరింప బడుట ప్రధానముగ గమనింప దగిన విశేషము. నాటి ఆంధ్ర వ్యవహార భాషా స్వరూపము గ్రహించుట కిది ఎంతయు తోడ్పడినట్లు, ఉర్దూ పారశిక పద ప్రయోగ స్వరూపము కూడ బరిశీలించుటకు సహాయకారిగ నున్నది. ఇతర కావ్యములందు గన్పట్టని విశిష్ట ప్రయోగము లిందుగలవు."[72] ఆరుద్ర, "రాయవాచకం ఆనాటి వ్యావహారికంలో వ్రాసిన చక్కని వచన గ్రంథం" అన్నారు.[72a]

దక్షిణాంధ్ర సాహిత్యాన్ని గూర్చి వ్రాస్తూ నేలటూరు వెంకటరమణయ్య గారు: "వాడుక రచనయందు వ్రాయబడిన వచన రచనలలో రాయవాచకము

బ్రధానమైనది.''[73] ''రాయవాచకము, 16 వ శతాబ్దాంతమున రాయ సామ్రాజ్యమున రాజకార్య వ్యవహారములను నడుపు అధికారవర్గమునందు చెలామణి యందుండిన భాషయందు వ్రాయబడినది. పార్శీ భాష సంపర్కము వలన ఆ భాష నుండి రాజకీయ పారిభాషిక పదము లనేకము లిందు జొచ్చినవి. తత్కార ణమున నది సులభగ్రాహ్యము గాక పాఠకులకు క్లేశము గలిగించు చున్నది. అతి దీర్ఘవాక్యములును ప్రాత వచన రచనావిధానమును అచట నచట భావ వైశద్యమునకు బంధకములై వృథా జనకము లగుచున్నవి. కాని మొత్తము మీద నిందలి భాష, పొల్లు మాటలు గాని యనావశ్యక వర్ణనలు గాని లేక, పటుత్వము గలిగి యున్నది.''[74] ఈ రాయవాచకాన్ని, అటు తర్వాత వ్రాయ బడిన వచన గ్రంథము ''మధురమంగా పుంశ్చలీ విలాసము'' తో పోలుస్తూ "అన్యదేశ రాజకీయ పరిభాషా పదభూయిష్ఠముగాకున్నను, ఇందలి భాషకును రాయవాచక భాషకును దగ్గరి పోలికలు గలవు. వచనాపద్ధతియు, నన్యాయ సౌలభ్యములేని దీర్ఘవాక్యములు రెంటికిని సామాన్యము...''[75] అని వెంకట రమణయ్యగారు చెప్పినారు.

దక్షిణాంధ్ర సాహిత్యాన్ని గూర్చి వ్రాస్తూ, యస్వీ జోగారావుగారు, ''అది (రాయవాచకము) రాయ సామ్రాజ్యమునకు సంబంధించిన చరిత్రాత్మకము నప్పటి (16 వ శతాబ్దాంతము) రాజకీయోద్యోగుల వాడుక భాషతో కట్టుకథలతో నేకరువు పెట్టు గ్రంథము.'' అన్నారు.[76]

రాయవాచక శైలీ విశేషములను కొన్నిటిని వివరిస్తూ, కులశేఖరరావు గారు ఇట్లన్నారు : ''రాయవాచకమున అన్నిటికి మించి ముఖ్యముగా చెప్ప వలసినది తత్కర్త యవలంబించిన వచనశైలి. ఇట్టి శైలి యాంధ్రమునం దపూర్వమైనది. వ్యావహారికమునకు సన్నిహితమై, కథనాత్మకముగాను, సరళముగాను''నున్నది. [76a] వారింకా ఇట్లు వివరించినారు: ''వ్యావహారికశైలిని యభిమానించిన రాయవాచకకర్త వ్యావహారిక పదజాలమును కూడ నభిమా నించి యున్నాడు. తన పరిసరములలో వాడబడు పదములను, రాజకీయ యోగమునన్న పదములను ఈతడు యథేచ్ఛగా గ్రహించి యుపయో

గించెను. ఇందు దేశ్య పదములును, అన్యదేశీయములును కలవు. దేశ్య పదములు చాల వరకు యథాతథముగా కాక మార్పు చెందిన రూపములలో నుపయోగింపఁబడినవి. కొన్ని మార్మ్మల పదములు, నేడు ప్రాచుర్యమున లేనివియు నిందు కలిగినవి. ఇఁక అన్యదేశీయ పదములు కూడ మార్పుతో నున్నవి యధికము. కొన్ని యున్నవి యున్నట్లే లేకపోలేదు.''[76b]

రాయవాచక భాషకు వెంకటరమణయ్యగారి మదింపు సరి అయినది. అది ఈనాడు వాడుకలో లేని, నాడు అధికారవర్గములో, జనసామాన్యములో వాడుకలో ఉన్న కొన్ని దేశ్య అన్యదేశ్య పదాలతో కూడి కొన్ని పట్ల సులభంగా అర్థంగాక, నేటి పాఠకుని తికమక పెట్టుతుంది. కాని నేడు వాడుకలో లేని ఈ మాటల అర్థం తెలుసుకొన్న తర్వాత రాయవాచక రచన, వెంకటరమణయ్యగారు చెప్పినట్లు, పొల్లుమాటలు, అనావశ్యక వర్ణనలు లేని పటిష్ఠమయిన వచన రచన అని స్పష్టమవుతుంది. రాయవాచక భాషకు, రచనకు ప్రత్యేకమైన కొన్ని భాషా విశేషాలను ఈ క్రింద కొంత పరిశీలిస్తాం.

రాయవాచకం లోనిది వ్యావహారిక వచనం అంటూనే, బాలవ్యాకరణ, ప్రౌఢ వ్యాకరణాది గ్రాంథిక భాషా వ్యాకరణాలలోని సూత్రాలను ఉటంకించి, రాయవాచకంలోని ఈ ప్రయోగము ఈ సూత్రానికి విరుద్ధము, ఆ సూత్రానికి విరుద్ధము అని చెప్తూ పోవడం వృథా ప్రయాస. ఎందువల్లనంటే, ఇచట, ప్రతి పుటలో, లాక్షణిక భాషా సూత్రాల ఉల్లంఘనకే లక్ష్యాలు కనపడతాయి. ఉదాహరణకు : ''యకారంబును, వువూవొవోలును దెలుఁగు మాటలకు మొదట లేవు. సంస్కృత సమంబులందు సహితము వువూవొవో వర్ణాదులగు శబ్దంబులు లేవని యెఱుంగునది'' అని వ్యాకరణ శాసనం. రాయవాచకం ఈ శాసనాన్ని కడవరకు దాని ఉల్లంఘనలో మాత్రమే గౌరవించింది. అయితే ఇట్టి కావ్య భాషా వ్యాకరణ విరుద్ధమయిన శబ్దాలు, పదాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలలో, శాసనాలలో కొల్లలుగా కనిపిస్తాయి; దక్షిణ దేశీయాంధ్ర కవులు తమ కావ్యాలలో వీనిని విస్తారంగా ప్రయోగించారనే విషయం, ఆ కావ్య భాష విశ్లేషణ మీద జరిగిన పరిశ్రమ మనకు ఎరుకపరుస్తుంది.[77] అసలు నన్నయ భట్టు తెలుగువారికి కావ్య భాషను రూపొందించిన కాల మాదిగా, తరువాతి

కవులు తమ కావ్యాలలో స్వతంత్రించి లాక్షణిక విరుద్ధాలైన కొన్ని పద ప్రయోగాలు, శబ్ద ప్రయోగాలు చేయడం, ఆ తరువాతి వారు వాటిని సమర్థించు కొంటూ పోవడం, చరిత్రలో అలవాటయిన విషయమే. నిడుదవోలు వెంకట రావుగారు చెప్పినట్లు, "తెలుగు భాషలో వ్యాకరణములు ప్రాసిన లాక్షణికు లందఱు, నన్నయ భట్టారక సంప్రదాయము ననుసరించియే ప్రాసిరి. కాబట్టి యట్టి వ్యాకరణముల ననుసరించి, శివ కవుల గ్రంథములఁ బరిశీలించిన నవి వ్యాకరణ విరుద్ధము లగుటయే గన్పట్టును. కాని, కాలక్రమమున కొంద ఱుత్తరాంధ్ర కవులు నట్టి ప్రయోగములు కావించిరి. అట్టివి ప్రాచీన భాషా లక్షణములకు సరిపోకపోవుటచే, నర్వాచీన లాక్షణికు లిట్టి విరుద్ధ ప్రయోగము లకు గతి కల్పింపవలసివచ్చెను. శివకవుల గ్రంథము లామూలాగ్రముగఁ బరిశీలించిన నర్వాచీన ప్రబంధ కవులు చేసిన ప్రయోగములను నంతకు చాలా కాలమునకు ముందే శివకవులు వానిని లాక్షణికముగా నంగీకరించిరని తెల్ల మగును. ప్రసిద్ధముగా ప్రచురముగా నుండెడి దేశభాషా సంప్రదాయమును విస్మరించి, మార్గ సంప్రదాయము ననుసరించుటచేతనే మన భాషా విమర్శన నిట్టి యవ్యవస్థకు నపోహకుఁ బాల్పడినది."[78] అందుచే ఈ క్రింద కావ్య భాషా వ్యాకరణ సూత్రాల ప్రస క్తికి బోక, రాయవాచక భాషలోని ప్రధాన లక్షణా లను క్లుప్తంగా చెప్పడం జరిగింది.[79]

1914లో ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో అచ్చైన రాయవాచక పాఠం, మూలప్రతిని యదాతథంగా అనుసరించిందని దాని సంపాదకులు తెలిపి నారు. దీనినిబట్టి రాయవాచకంలో ప్రాయసకాని తొందరపాటుకు, ఏమరు పాటుకు సంబంధించిన లేఖన దోషాలు (Scribal erros) ఇంచుమించు లేవనే చెప్పాలి.[80]

రాయవాచకంలో లేఖన సంప్రదాయం (Scriptal Tradition) చాల పరకు, నోటి మాటకు చేతిప్రాతకు పొత్తు కుదిర్చే ప్రయత్నంగా ఏర్పడింది. అంటే శబ్దాల, పదాల ప్రాతలో ఆనాటి ఉచ్చారణకు విధేయమైన లేఖనమన్న

మాట. అందుచే పదలేఖనం (Spelling)లో ఈనాడు మనం వ్రాసే పద్ధతికి లేక అచ్చొత్తించే పద్ధతికి భిన్నంగా ఉన్న కొన్ని లక్షణాలను రాయవాచకంలో చూడవచ్చు.

లక్షణము		రాయవాచకంలోని రూపం	నేటిరూపం
i	పూర్ణబిందు పూర్వక ద్విత్వహల్లు	శింగ్గిరిభట్లు (6:14)*	శింగిరిభట్లు
		వుంట్టిమి (12:19)	ఉంటిమి
		కూర్చుండ్డక (12:19)	కూర్చుండక
		కెంప్పుల ఉంగ్గరము (79:9)	కెంపుల ఉంగరము
		గోలకొండ్డ (65:13)	గోలకొండ
		కొండ్డయ్య	కొండయ్య
		వెంక్కటేశ్వరుల (77:9)	వెంకటేశ్వరుల
		ముచుకుంద్దస్తుతి (2:10)	ముచికుందస్తుతి
ii	ఎడనెడా, పూర్ణబిందు పూర్వక అద్విరుక్తహల్లు	కొండ్డవీండు (64:3)	కొండవీడు
		సంతోషభరితుండు (3:7)	సంతోష భరితుడు
		పరిశోధకుండు (26:12)	పరిశోధకుడు
		జంగమువాండు (10:20)	జంగమువాడు
iii	పూర్ణబిందు పూర్వక ఆనునాసిక ద్విత్వం	పిమ్మట(2:14,12:10,29:26)	పిమ్మట
		అనిన్నిం (72:11)	అనిన్ని
		ఇన్నోయింటివద్ద (22:10)	ఇన్నోఇంటివద్ద
		స్వామినిన్నిం (71:25)	స్వామినిన్ని
		తొమ్మిది (4:5)	తొమ్మిది

* బ్రాకెట్లలోని అంకెలు వరుసగా పుటను, పంక్తిని తెలుపును.

iv	సంయుక్తాక్షరాల నడుమ ఒక అచ్చును చేర్చి ఉచ్చారణ సులభం చేసుకోవడం	దరిశనం (6:16)	దర్శనం
	Anaptyxis (స్వరభక్తి)		
v	పదమధ్య ఆఱ్ఱోపాన్ని పాటించిన సంయుక్తాక్షర రచన (Syncope : వర్ణలోపము]	కర్ణికం [31:4] వార్ణను [38:4;60:4] పట్టానకు [28:27] శ్ధ [10:9]	కరణీకం వారలను పట్టణానకు శుద్ధ
vi	'అయి,' 'ఐ'ల పరస్పర వినిమయము	పారీణులయి [3:18] పరాయణలై [3:14]	
vii	ఉచ్చారణా విధేయంగా 'సింహ' పదాన్ని 'సింహ్మ' అని వ్రాయడం. ఒకటి రెండుచోట్ల 'సింహ్వ' అని కూడా కలదు.	నృసింహ్మ [2:6] రాయలవారు నరసింహ్మ [20:12] నాయడు సింహ్మాసనము [11:5] సిఁహ్వపు పిల్లలు [60:9]	నృసింహ- రాయలవారు నరసింహ నాయిడు సింహాసనము సింహపు పిల్లలు
viii	తాలవ్య హల్లుకు పరంలో 'అ'త్వానికి 'ఏ'త్వం	చెలనం [10:1]	చలనం
ix	కొన్నిచోట్ల, ఉచ్చారణను బట్టి, హల్పరమైన 'ఏ' 'అ'లకు 'ఒ' పత్తు	పాళ్యం [3:23;57:9] యేవ్యాళ [42:8;54:5] నిమిత్తమేమి (56:12) నిమిత్యము (19:5) పల్య (2:3)	పాలెము ; పాళెము ఏవేళ నిమిత్తమేమి నిమిత్తము పల్లె

		వ్యేళ (56:11)	వేళ
		పెట్యా (53:25)	పెట్టె
x	పద మధ్యంలో వ్యత్యస్తంగా అచ్చు.	ఆఱిత్తపడి (74:9)	ఆయత్తపడి
		పోఱినట్లాయను (62:3)	పోయినట్లాయను
		అఱితే (7:15)	అయితే
		అఱిదు (60:21)	ఆయిదు
		కోఱించ్చ (60:18)	కోయించ
xi	'చ' వర్ణానికి 'శ, స'లు	విన్నపముశాయంగా (3:4)	విన్నపంచాయంగా
		ఏమిశేతును (5:14)	ఏమిచేతును
		కార్యము శేశి (58:12)	కార్యము చేశి
xii	'స' వర్ణానికి 'శ'	వలశి	వలసి
		తెలిశి ( )	తెలసి
		శేశి (58:12)	చేసి
		కొంతశేపు (27:1)	కొంతసేపు
		శేవించి (58:15)	సేవించి
		తీశివచ్చు (36:20)	తీసివచ్చు
		తారశిల్లి (47:14)	తారసిల్లి
xiii	రేఫముతో కూడిన సంయుక్తా క్షరానికి వలపల గిలక	తూప్పూ (53:16)	తూర్పు
		దుగ్గం (63:12)	దుర్గం
		కన్నాటకం (51:11)	కర్నాటకం
xiv	పదాది 'య' కార 'ప' కారాలు	పుచితాసనము (2:29)	ఉచితాసనము
		యిచ్చ (5:11)	ఇచ్చ
		యీశ్వరనాయుడు (20:12)	ఈశ్వర నాయుడు

		పీఠిక	
		యిది (51:27)	ఇది
		యెండ (60:24)	ఎండ

విభక్తులు :—

xv	ఆమహద్వాచక ప్రథమా విభక్తి ప్రత్యయమైన 'ము' కుబదులు బిందు పూర్వక 'బు' వర్ణము	స్పర్శనంబు(2:13)	స్పర్శనము
		రాజ్యంబు (43:5)	రాజ్యము; రాజ్యం
		యుద్ధంబు (9:3)	యుద్ధము,
xvi	ప్రథమైక వచన ప్రత్యయం 'ము'కుబదులుపూర్ణానుస్వారం	భారతం (2:9)	భారతం/ము
		భాగవతం	భాగవతం/ము
		రామాయణం	రామాయణం/ము
		దరిశనం (6:16)	దర్శనం/ము
		ఆంధ్రదేశం (3:10)	ఆంధ్రదేశం/ము
xvii	సముచ్చయముగా వాడబడు 'ను' వర్ణమును ద్విత్వముగా వాడుట నియతము	గంగవతరణమున్ను [2:9]	గంగావతరణమును
		ప్రయోజనమున్ను [19:16]	ప్రయోజనమును
		విశాలాక్షినిన్ను (7:23)	విశాలాక్షిని
		అగ్రహారములకున్ను (3:9,12)	అగ్రహారములకును
xviii	తృతీయా విభక్తి ప్రత్యయం 'తోడ'కు నియతంగా 'తోడట్టు'	వినయంయముతోడట్టు (3:17)	వినయముతోడ
		కొలిచిన వార్లతోడట్టు (22:21)	కొలచినవార్లతోడ
		పాదములతోడట్టు (20:3)	పాదములతోడ

xix అమహద్వాచక ప్రత్యయం 'ము'కు విభక్తి ప్రత్యయాలు చేరినపుడు 'ము' లోపించి దాని పూర్వ హ్రస్వ 'అ' కారము దీర్ఘమగుట

- ముహూర్తానా (2:6)
- ప్రకారానకు (5:6)
- శరీరానకు (5:11)
- సుఖాన (19:7)
- శ్రీపాదాలు (4:20)
- దుర్గాలు (40:16)

xx సరళాదేశము, గసడవాదేశము నిత్యము

ఆబద్ధతికి	ఆ పద్ధతికి
పయనమనిదెలిశి (63(3)	
పరిపాలనంజేసుక (20:10)	
విన్నవింపజేశిన (3:27)	
భిక్షము బెట్టుదురు (5:7)	
నేజెప్పినట్లు (6:17)	
వానలున్ను గురుసును (18:15)	
గొండ్డారణ్యం (62:8)	కొండారణ్యం

ధాతువులు

xxi వర్తమానకాలిక క్రియారూపాల లోని 'చున్న' రూపానికి నియతంగా వ్యావహారిక రూపమైన 'తావున్న' 'తావున్నవాడుట.

- నడుపుతావున్నారు (3:1)
- నడుస్తావున్నది (3:2)
- విచ్చేస్తా వున్నారు (4:13)
- పెట్టుతూవున్నారు (5:13)

వచనము

xxii 'ఇ' కారాంత నామవాచకాలలో, 'ఇ'త్తునకు బహువచనము చేరినప్పుడు 'ఉత్వా'నికి బదులు పదాంతమందలి 'ఇ'త్వమునకు దీర్ఘము

- విడిది – విడిదీలు (12:10)
- ఫిరంగి-ఫిరంగీలు ( )

xxiii అమహద్బహువచనరూపాలలో వ్యవహార భాషకు సన్నిహితమైన సంధిగత రూపాలు

- మాళ్లు ( ) మాడలు

xxiv కొన్నిచోట్ల కర్తృవచనానికి వ్యస్తమైన క్రియాపదం వాడుట
- సురక్షితముగలవా (2:21)
- నితోత్సవములుగా ( )
- నడుస్తావున్నది (3:2)
- రాచకార్యములు విశేష
- ముగా లేదు (3:20)
- ప్రజలును స్వర్గాది
- భోగములును--కలిగి
- వుండును (8:21,23)
- ప్రయోజనములేమి
- యున్నది ( )

xxv కొన్నిచోట్ల మహద్మహతీ వాచక బహువచనానికి అమహద్వాచక సర్వనామం — వీణాధరులు ఇవి మొదలగు

సంఖ్యావాచకాలు

70, 71	డెబ్బది రెండు
	డెబ్బయి రెండు (2:16)
	డెబ్బయి రెండు (2:16)
	ఒకటి, దాని విశేషణ రూపమైన
1	ఒక, వ్యవహారోచ్చారణ
	ననుసరించి 'ఒకటి' 'వక్క' 'వఖ'
	'ఒఖ' అని వ్రాయడం (3:11)
	(10:20) (18:5) (19:9) (23:9,11)
	విశేష రూపకమైన
	సంఖ్యా వాచకానికి తర్వాత సామా — ముప్పైన్యపతులు (7:22)
	న్యంగా వచ్చే సామూహిక వాచకమైన
	'మంది' లోపించుట.

సంధి

xxvi ఏ కాలంలో గాని వాడుక భాషలో వినిపించనట్టి, లాక్షణికులు అంగీకరించని అచ్చంధులు. హల్సంధులు రాయవాచకంలో ప్రతి పుటలో ఉన్నాయి. ఇట్టి లాక్షణిక విరుద్ధ ప్రయోగాలకు ఉదాహరణలు దక్షిణ దేశీయాంధ్ర కవుల కావ్యాలలో చాలా ఉన్నాయి.

xxvii 'యత్న'నికి నియంతంగా (3:19)
వైకృత పదమైన "జతనం"

xxviii మిశ్రరూపాలు

ప్రహరిబడగరములు (3:17)
బీగముద్రలు (22:23; 3:18)
ఏక వదంతి (36:1)
ఏకవాగెగా (77:7)
నిత్యాసారి (49:10)
చేఖండ్డము (67:25)
గొండారణ్యం (52:8) కొండారణ్యం

xxix కొన్ని సుడికారాలు

ఇనుమారు మమ్మారు (23:16.)
లెక్క పక్కలు. (24.7)
నేటి మర్నాటి (24:7)
ర్యేయు పగలు (24:3)
రాత్రిబగళ్ళు (3:23)
మునకలుగా (26:18)
అంక్కవంకలు (28:8)
విల్లుబెట్టుమేరకు (22:26)

కాలివేగం := కాలు వేగం (21:6)
క్షణే క్షణే (22:13. 63:25)
కడ్డి కవళములు (30:26)
కమ్మ కాకితములు (4:7)

దిక్కు తెలియక =	అదిక్కున (6:6)
వ్యయం =	వ్యయం (17:22)
కూర్చొని ఉంట్టిమి =	కూర్చుండక వుంట్టిమి (12:19)
	నాలుగారు ఘడియలు (4:10)
	వెలపట
తిరిగి చూడవలెను =	తొక్కి చూడవలెను (20:18)
	విడిదికొంప (23:3)
తిరిగి మళలి =	తిరిగి మరిగి (23:3)
	కన్న కార్యము, విన్న కార్యము (22:16)
	ఆప్తాచలోనలు (23:6)
మరునాడు | మరుసటినాడు |	మరుచునాడు (55:22;24:8;64:5)
	కొనమూకలు (64:2)
	కోకతాకలు (75:15;76:7)
	చీటిపాటిచిక్కుచిల్వానములు (35:15)
	చెరాజోరా బట్టి (64:14)
	దగదప్పులు (59:15)
	ధాన్యదవసములు (59:2)
	పయతు బియ్యమువారు (67:9;73:15)
	పెడతల పోటు (65:14)
బలముతో మించి =	బలమించ్చి (34:14)
	భరవసము (38:14)
	మునుకలుగా (22:1;26:18;74:5)
మున్నెలుక =	మున్నెరిక (34:15)
	మొనకురాదు (34:23)
	మోపాది అయిన (29:23)
	యాయులు స్థాయులు (67:13)
	యేండ్ల పరువళ్ల (66:12)

రేపు మర్నాట (66:27)
రొక్క రోజనాలు (69:10)
అదరదోలి = వుదరదోలి (58:12)
వెయ్యారులు (56:6)
ప్రయప్రయాసములు (90:23)
ఏకపదంతి (86:1)
నాలుగార్లు

రాయవాచకంలో కనబడే వ్యావహారిక వచన రచన, భాషా సంవిధానం, దానికంటే కొంతముందు లేక వెనుకగా రచించిన వచన రచనలలో కానవస్తుంది. ఇట్టి వ్యావహారిక వచన రచనకు, దక్షిణాంధ్ర భాషలో, మహారాష్ట్రుల పాలన (కీ॥శ॥ 18 వ శతాబ్దం) వరకు సామ్యాలు కనబడతాయి. ఉదాహరణకు, రాయవాచకాని కంటే కొంత ముందుగా రచించిన తాళ్ళపాక పెద తిరుమలాచార్యుల భగవద్గీతా వచన భావానువాదంలోని వ్యావహారిక వచన రచన రాయవాచక రచనకు ఎంత దగ్గరగా ఉన్నదో చూడండి. "యింతవట్టు వారున్నా, వారైనా నన్ను వారు చంపినాను, వారి నే జంప నిశ్చయింపను; యీ రీతి త్రైలోక్య రాజ్యమున్నా వచ్చినాను వల్లను; భూమి మాత్రినకు మరేమి వున్నది గనుక ?"

"తనంతనే వచ్చిన లాభాన సంతోషించుకొని, ఉచితమైన కర్మమును చేసేయప్పుడు శితోష్ణాలను సహించినవాడై, సుఖదుఃఖాలు వస్తేను, తన కర్మలను పచ్చె నింతే అని, వకరితోను మచ్చరము లేనివాడై, కర్మానుష్ఠాన ఫలం సిద్ధించునప్పుడున్నా, సముడైనవాడై కర్మముచేశిన్ని కట్టుపడరు."[81]

తంజావూరు నాయక రాజుల పాలన అంతమయిన తర్వాత 17 వ శతాబ్దం చివరలో వ్రాసినదని చెప్ప తగ్గ 'తంజావూరు ఆంధ్ర రాజుల చరిత్ర' లోని వచనం చూడండి :

"ఆదిలో కృష్ణదేవరాయల వారు కటకం మొదలు కన్యాకుమారి దాకా దేశం లోపరుచుకొని సుఖ సత్కథా వినోదంతో విజయనగరంలో రాజ్యమేలుతూ

వుండగా, మధురలో చంద్రశేఖర పాండ్యుడున్నా రాయలవారికి వశవర్తులై రాజ్యం చేస్తూవుండిరి. ఆలో తంజావూరు వీరశేఖర చోళరాజు బలత్కారంగా మధుర చంద్రశేఖరపాండ్యుణ్ణి జయించి ఆ రాజ్యం యావత్తూ కట్టుకొని యేల సాగెను. చంద్రశేఖర పాండ్యుడు యెత్తువడి విజయనగరం రాయల సముఖానికి వచ్చి జరిగిన వర్తమానం విన్నవించుకుంటూ 'మా దగ్గర కప్పం పుచ్చుకొని మమ్ము ఆజ్ఞలో నడిపించుకొని వస్తూ వున్నారు.....' అప్పుడు రాయల వారు ఆ మాటలు విని ఆగ్రహపడి తమ తోశేఖానా అధికారి అయిన నాగమ నాయని పిలిపించి దక్షిణ రాజ్యం యావత్తూ మీ తోశేఖానాకు అడమానం వున్నది గదా ! యిట్లావుండగా పాండ్య రాజ్యం చోళుడు".....[82] అట్లే, తంజా వూరు మహారాష్ట్ర పాలనలో ఒకతనికి ఒక వేశ్య వ్రాసిన జాబులోని వ్యవహార రచన గమనించండి :

"అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులయ్న మహారాజ ఛత్రపతి వారి పాద పద్మములకు పుష్ప గంధక కస్తూరి పంన్నీరు పరిమళాదులచాత పూజ చాయ పడినటువంట్టి పాద పద్మములకు; విన్నపములు :— శేవకురాలు వెంకటి రాఘవులు నిరంతరమున్ను అనేక సాష్టాంగ్గ దండ్ణములు బెట్టి శాయంగ్గల విజ్ఞాపనములు ॥తర్వా॥ సముఖానను శలవు తీస్కొని కటాక్షవీక్షణం చొప్పు నను యిల్లు ప్రవేశించ్చినాము. సముఖమున శలవు తీస్కొని బయలు దేరిన నాట నుంచి దివ్య పదారవింఁముల మీద అచంచ్చల ప్రతిభక్తి జ్ఞానమేకాని యితరమూలేదు. అది అట్లా ఉండ్డగా సముఖమున చేస్నిషవంటి మేలున్ను ఆదరణానున్నా యిది నాచారం వున్నది మట్టుకు మరవ వలశ్నిదిలేదు. అది యెట్లాగంట్టె చంద్రుణ్ని ండబాశ్ని కలువలు యేరీత్ను వుండ్డునో అటు వలెనే....."[83]

రాయవాచకంలోని పదాలు కొన్ని నిఘంటువులలోనికి ఎక్కలేదు. అట్లు నిఘంటువులకెక్కని వానిలో, నాడు వాడుకలో ఉన్న రాజకీయ పారిభాషిక పదాలున్నాయి; పారశీభాషా ప్రభావ ఫలితంగా వాడుకలోనికి వచ్చిన అన్యదేశాలు, పారిభాషిక పదాలు ఉన్నాయి. కొన్ని వైరి సమాసాలు, మిశ్ర

సమాసాలు ఉన్నాయి; సందర్భాన్నిబట్టి అర్థం ఊహించవలసిన కొన్ని పదాలు ఉన్నాయి. ఈ రాయవాచకంలోని భాషను భాషావేత్తలు సమగ్రంగా, శాస్త్రీయంగా విశ్లేషించి, పదనిర్ణయం, అర్థనిర్ణయం చేసి, నిఘంటువులలో చేర్చవలసిన అవసరం ఎంతయినా ఉంది. భాషాశాస్త్ర పండితులు ఈ కార్యాన్ని చేపట్టగలరని ఆశిస్తున్నాను. ఇట్టి పదనిర్ణయం, అర్థనిర్ణయం చేయడానికి, ఇందు అనుబంధంగా చేర్చిన 'పద వివరణ'లో నా శక్తి కొలది ప్రయత్నించాను.

రాయవాచకం - పూర్వముద్రణలు

రాయవాచకానికి లభ్యమైన రెండు తాటాకు ప్రతులను పరిశీలించి, పరిష్కరించి, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, తృతీయ సంపుటంలో, (1914)లో, దానిని మొదటిసారిగా ముద్రించారు. ఈ ప్రతుల పరిష్కర్త జయంతి రామయ్యపంతులుగారు ఇలా వ్రాశారు : "ఈ గ్రంథము తాటియాకు ప్రతులు రెండు పుదుకోటలో దొరకినవి. అందొకటి సంపూర్ణముగను మరియొకటి యసంపూర్ణముగానున్నవి. రెంటిని బరిశీలించి పాఠము నిర్ణయించుటయైనది. భాష తఱచుగా లక్షణ విరుద్ధమయినను జరిత్రాంశములే ప్రధానము చేసియు దక్షిణదేశమునందానాడు వ్యాపించి యున్న వ్యావహారికాంధ్రభాషా స్వరూపము లోకమునకుండెలియుట మంచిదనియు వాక్యరచనమున్నది ఉన్నట్లే ప్రకటించుచున్నాము. శీఘ్రముగానే యీ గ్రంథము టిప్పణముతో పుస్తక రూపముగ ప్రకటించదలిచినారము". [84] అటు తర్వాత ఈ టిప్పణముతో ప్రచురించడం జరగలేదు కాని, 1938 లో యస్. కె. అయ్యంగార్ ఆంగ్ల 'foreword' తో జయంతి రామయ్యపంతులుగారి ఆంగ్ల Introductionతో ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక 33 వ ప్రచురణగా, పుస్తకరూపంలో ప్రకటించారు. Foreword లో యస్. కృష్ణస్వామయ్యంగార్ రాయవాచకంలోని ప్రధాన చరిత్రకాంశలలోని గుణదోషాలను స్థాలీపులాకంగాను, Introduction లో జయంతి రామయ్య పంతులుగారు ప్రధాన చారిత్రకాం

శాలను సారస్వతంలో, శాసనాలలో, విదేశీ రచనలలో చెప్పిన విషయాలతో తులనాత్మకంగా సరిచూచి, వానిలోని గుణదోషాలను కొంత విపులంగా తెలిపినారు. 1914 లో, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక మూడవ సంపుటిలో ముద్రించిన పాఠానికిగల పాదసూచికలలో, రెండవ తాటాకు ప్రతినిబట్టి ఉన్న పాఠభేదాలను ఇచ్చినారు. ఇట్లా ఇచ్చిన పాఠభేదాలనుబట్టి ఈ రెండవ ప్రతి, మొదటి ప్రతిలో ఉన్న వాడుక భాషను సంస్కరించి, దానిని లాక్షణిక భాషకు దగ్గర చేసే ప్రయత్నంగా కనబడుతుంది. అంద్దుండి/అందుండి, కన్నాటక/కనాన్టక, వాల్లను/వాలను, మరిన్ని/మరిన్ని వున్నది/వున్నది, బ్రాహ్మల/బ్రాహ్మణుల, గోపొడి/గోపోజి, యేనూరేశి/యేనూరు, తిప్పమ్మ/తిమ్మప్ప మొదలుగాగల ఈ పాఠబేధాలన్ని పదలేఖనానికి (Spelling), ఎడ నెడగల లేఖన దోషాల సవరణకు మాత్రమే పరిమితమై, గ్రంథము యొక్క అర్థస్వరూపానికి ఎట్టి భంగము వాటిల్లని విధంగా ఉన్నవి. ఈ 1914 ముద్రిత ప్రతిలో పాఠకుని సౌలభ్యంకొరకు విషయమునుబట్టి పార్శ్వ శీర్షికలు (Marginal headings) జయంతి రామయ్య పంతులుగారు చేర్చారు; ఇవి మూలములో లేనివి. పుస్తక రూపంలో 1933 లో వెలువడిన పునర్ముద్రణంలో ఈ శీర్షికలు, పుటల మధ్యకు మార్చబడినవి; అంతేగాక, పాఠకుల, పరిశోధకుల సౌలభ్యంకోసం, ప్రతి పుటలోని 22 పంక్తులలోని ప్రతి ఐదు పంక్తులను లెక్కించి, వాని ఎదురుగా 5, 10, 15, 20 సంఖ్యలను రామయ్య పంతులు చూపినారు.

రాయవాచకంపై ప్రచురణలు గాక, దానిలో కొన్ని భాగాలు ఇతరత్ర విస్తారంగా ఉద్ధృతమయినాయి. 1919 లో ప్రచురితమైన Sources of Vijayanagar History లో ఆసూరి రంగస్వామి సరస్వతి శ్రీ కృష్ణ దేవరాయల దిగ్విజయాలకు సంబంధించిన గ్రంథాన్ని మాత్రం ఉద్ధృతం చేశాడు. ఆక్కడక్కడ అతికొద్ది మినహాయింపులతో ఈ గ్రంథం, 1933 రాయవాచక ముద్రణలో, 82 వ పుటనుండి 115 వ పుటవరకు ఉంది. రంగస్వామి సరస్వతి ఈ ఉద్ధృత గ్రంథానికి ముందు, సంగ్రహ ఆంగ్లానువాదాన్ని ఇచ్చాడు. 1946 లో ప్రచురించిన Furthet Sources of Vijayanagar History, Vol. II లో నేలటూరు వెంకటరమణయ్య గారు, రాయ

వాచకం ముద్రిత ప్రతి (1933, ముద్రణ) లోని 116 పుటలలో, దాదాపు 44 పుటలు మినహా మిగిలిన 72 పుటల గ్రంథాన్ని ఉద్ధృతం చేశారు. ఇందులో ఉద్ధృతం కాని పుటలు, 6-10, 75-78, 82-116 Further Sources, 3 వ 'వాల్యూం'లో వెంకటరమణయ్యగారు, ఈ ఉద్ధరించిన గ్రంథానికి ఆంగ్లానువాదం సమకూర్చారు. అంతేగాక, పాదసూచీలలో అన్వయ కాఠిన్య మున్న పదాలకు కొన్నిటికి వివరణ లిచ్చారు. కొన్ని చారిత్రక సందర్భాలను వివరించారు.

Sources of Vijayanagara History (1919) లో ఉద్ధరించిన గ్రంథాన్ని, Further Sources of Vijayanagar History లో ఉద్ధరించిన గ్రంథాన్ని, 1933 లో ప్రచురించిన గ్రంథంతో పోల్చినపుడు పద లేఖనానికి సంబంధించిన కొన్ని పాఠ భేదాలు కానవస్తాయి. వీనిలో కొన్ని సంపాదకులు జేసిన సవరణల ఫలితంగా ఏర్పడినట్లున్నాయి. ఉదాహరణకు : 1933 ముద్రిత ప్రతికి, Sources (1919) లో ఉధృతమైన గ్రంథానికి గల పాఠ భేదాలు; అదే రీతికి/అదే రీతిని; యెడవంక్క వారల/యెడ వంకల వారలనున్న; దండ్డుయాత్ర/దండుయాత్ర; రామలింగ్గమ నాయనికి/ రామలింగమ నాయనికి; గుత్తి కండ్డికోట/గుత్తి కండికోట మొదలుగా. అట్లే 1933 ముద్రిత పాఠానికి, Further Sources (1946) లోని పాఠానికి మధ్యగల పాఠ భేదాలలో కొన్ని; వున్నది/వున్నవి; అడ్డబడి/అడ్డవడి; సకలు/సకల మావుతులు/మావతులు; పెద్దసాని అక్కప్ప నాయుడు/పెమ్మసాని అక్కప్ప నాయుడు; వేరవులు/మేరవులు; శేయించి/సేయించి; మాటలాడుతు/మాట లాడుతూ; బంగ్గారు పీట/బంగారు పీట; బానిశె/బానిస; అంతేశి/అంత్తేసి, మొదలుగా, రాయవాచకములో చెప్పిన విషయానికి సంబంధించి, అర్థ గతంగా, ఈ పాఠ భేదాలను పట్టించుకోనవసరం లేదు. కాని, నాటి వ్యవహారిక భాషా స్వరూపాన్ని తెలుసుకోడానికి ఈ పాఠ భేదాలను గమనించక తప్పదు.

1933 తో ప్రకటించిన గిడుగు రామమూర్తిగారి 'గద్య చింతామణి' మొదటి భాగంలో పు. 102-105 లలో, 1914 ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో

ఉన్న రాయవాచక పాఠాన్ని, ప్రారంభం నుండి, విద్యానగర పట్టణ నిర్మాణాన్ని గురించి "పుంభావ సరస్వతి విన్నపం జేసిన వివరము" అనేంత వరకు ఉధృతం చేశారు.

పరిస్తుత ముదరిణ :

రాయవాచక ప్రస్తుత ముద్రణకు 1933 లో జయంతి రామయ్య పంతులు గారి సంపాదకత్వాన ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక ప్రచురణ సంఖ్య, 33 గా పుస్తక రూపంలో ప్రచురితమయిన రాయవాచకం మూల ప్రతి (Vulgate) గా గరిహించడ మయింది. ఈ 1933 ప్రచురణ, 1914 లో ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో, జయంతి రామయ్య పంతులు గారు. రాయవాచకానికిగల రెండు తాళపత్ర ప్రతులను పరిష్కరించి ప్రకటించిన పాఠాన్ని అనుసరించింది; జయంతి రామయ్య గారే చెప్పినట్లు, నాటి వాక్య రచనను యధాతథంగా ప్రతిబింబిస్తుంది.

తాళ పత్ర మూల ప్రతులలోని లేఖనా పద్ధతిని గూర్చి జయంతి రామయ్య గారు 'Punctuation was unknown to the writer' అని చెప్పి, 1914, 1933 ముద్రిత పత్రులలో వారు కొన్ని విరామ సంజ్ఞల (Punctuation marks) చేర్చారు. ప్రస్తుత ముద్రణలో, వారు ఎందువల్లనో విడిచి పెట్టిన, మరికొన్ని విరామ సంజ్ఞలను, అన్వయ సౌలభ్యం కోసం, నేను చేర్చాను. రాయవాచక కర్త తన కథాకథనాన్ని నాటకీయంగా నడిపించాడు; నవలా రచయిత్రవలె కథాకథనం చేస్తూనే, పాత్రల సంభాషణలను, వారి నోటనే పలికించాడు. అందుచే ఈ విరామ సంజ్ఞల అవసరం ఎంతైనా ఉంది. పోగా 1933 ముద్రణలో అచ్చు పొరపాటని తోచిన నాలుగైదు పదాలను సరి చేశాను. ఈ సవరణలు మినహా, ఈ ముద్రణ ప్రతి 1933 ముద్రణ ప్రతిని యధాతథంగా అనుసరించింది.

రాయవాచకము - కృష్ణరాయ విజయము

రాయ వాచక రచనానంతరము, నూరేండ్లకు కొంత అటు ఇటుగా, కుమార ధూర్జటి, రాయవాచకంలోని ఇతివృత్తాన్ననుసరించి కృష్ణరాయవిజయ

మనే పద్యకావ్యం రూపొందించినాడని పైన చెప్పాము. వచనంలో చారిత్రక విషయాలకే పరిమితమయిన రాయవాచకాన్ని, పద్య కావ్యంగా మలచడంలో కావ్య ప్రక్రియకు అనుగుణంగా కుమార ధూర్జటి మార్పులను చేర్పులను చేశాడు. రాయవాచకంలోని కొంత విషయాన్ని పరిహరించాడు. రాయవాచకంలో అర్థ సంశయంతో కూడిన కొన్ని పదాల అర్థనిర్ణయం చేయడానికి కృష్ణరాయ విజయం కొంత తోడ్పడుతుంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి నేను పరిష్కరించి ఇచ్చిన 'కృష్ణరాయ విజయ' పీఠికలో, ఆ కావ్యవై శిష్ట్యంతో పాటు, రాయవాచకాన్ని అనుసరించడంలో కుమార ధూర్జటి చేసిన మార్పులు చేర్పులు, కృష్ణరాయవిజయ రచనాకాలం మొదలైన విషయాలను చర్చించి ఉన్నాను. జిజ్ఞాసువులు చూడగలరు. ఒకే ఇతివృత్తం గల రాయవాచక వచనకావ్యాన్ని, కృష్ణరాయ విజయ పద్యకావ్యాన్ని సాహిత్య జిజ్ఞాసువులు, చరిత్ర పరిశోధకులు తులనాత్మకంగా పరిశీలించవలసి ఉంటుంది.

రాయవాచకాన్ని పరిష్కరించే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఆకాడమీ వారికి, ప్రాతప్రతులను గురించి నా ప్రశ్నలకు ఓపికతో వెంటనే జవాబులిచ్చి సహాయపడిన సాహితీ మిత్రులు, మద్రాసు ఓరియంటల్ మ్యాన్యు స్క్రిప్టు లైబ్రరీ పండితులు తీర్థం శ్రీధరమూర్తి గారికి, వ్యాకరణ విషయమై నాకు గల కొన్ని సంశయాలను తీర్చిన మిత్రుడు, వి. ఆర్. కాలేజి (నెల్లూరు) ఆంధ్రోపన్యాసకులు యం. వేణుగోపాల్ గారికి, నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

'ప్రమాణ సిద్ధాన్త విరుద్ధమత్ర
యత్కించిదుక్తం మతిమాంద్య దోషాత్।
మాత్సర్యముత్సార్య తదార్యచిత్తాః
ప్రసాదమాధాయ విశోధయన్తు॥'

1 నవంబర్, 1980
నెల్లూరు

సి. వి. రామచంద్రరావు

సూచికలు

1. వాచికము : సమాచారము. వక్కాణము; వాచకము = వాచ్యార్థమును తెలిపెడు శబ్దము. (శబ్దరత్నాకరము); వాచికం=A message, an oral or verbal communication, News, tidings, intelegence in general; వాచకం=A Reader (Apte)

   వాచక=news, tidings, intelligence (Kittel)

   వాచికము=చెప్పి పంపించిన వర్తమానము, సమాచారము (బ్రౌ.ని) రాయవాచకకర్త వ్యవహారములో ఉన్న "వాచకాన్ని" "వాచిక" మనే అర్థంలో వాడాడు.

2. 80 : 9-14 ఈ గ్రంథంలో. ఇట్లా చూపిన సంఖ్యలలో, కోలన్ (:) కు ముందు సంఖ్య రాయవాచకంలోని పుటను, తరువాతి సంఖ్య లేక సంఖ్యలు, ఆ పుటలోని పంక్తులను తెలుపుతాయి.

3. 2:2-5

4. 68 : 24; 69 : 26

5. 35 : 18-19, 43 : 15; 45 : 4; 49 : 14; 50:25-26; 79 : 13

6. 2 : 3-5

7. చూడు S. Krishna Swamy Ayyangar, Sources, (1919) p. 327 ff

8. ప్రభాకర శాస్త్రి వేటూరు, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర. పు ౧-౧౫ Further sources (1946), ii p. 32ff

9. Sources; p. iii

10. రాయవాచకము (1933) Foreword పు. 12

11. అదే, Introduction పు. 2

11a. అరుణ కుమారి, ఆం. చా. కా; పు. 165

11b. కులశేఖరరావు ఆం. వచ. వాఙ్మ, పు. 509-510. లు

12. "వీనినే కాక కొటికము విశ్వనాథనాయని స్థానాపతి రచించిన 'రాయ వాచకము' ను కూడ ఇచట స్మరింపవలసియున్నది" –వెంకటరమణయ్య "తెలుగు దేశచరిత్ర-ఆధారములు", వి.స. III, పు. 62

13. Venkataramanayya, Studies, Pp. 453ff., also Further Sources, 1, Pp 239–241.

14. వెంకటరమణయ్య, నేలటూరు, 'మధుర తంజావూరు నాయక రాజుల నాటి ఆంధ్ర వాఙ్మయము' భారతి, 1954, ఫిబ్రవరి, పు. 148

15. అదే, పు. 148

15. కొన్ని ఉపపత్తులను బట్టి కృ. రా. వి. యదార్థానికి 18 వ శతాబ్దం మొదటి దశకంలో ప్రాసినట్టు చెప్పవలసివస్తుంది. కృ. రా. వి. రచనాకాలాన్ని, నేను పరిష్కర్తగా ఆం. ప్ర. సా. ఆకాడమీ వారు ప్రచురించిన, 'కృష్ణరాయ విజయము'లో విపులంగా చర్చించాను.

16. 62:21-26, 63 : 1-4; కవికర్ణ రసాయనము, ii. 64, 65, చూడు క్రింద సూచిక. 61

17. ముకుంద బాహుబలేంద్ర గజపతి 3వ అంకవత్సరం, రౌద్రి, చైత్ర శు. 1 బుధ (క్రీ.శ. 1560 ఏప్రిల్ 10) నాటి తెలుగు శాసనము ఉంది. దీనిని బట్టి ఇతడు క్రీ.శ. 1558-59 లో రాజ్యానికి వచ్చినట్లు తెలుస్తుంది.

18. 10 : 7-12

19. 11 : 3-6

20. Swami Kannu Pillai's Ephemeris

21. అదే

22. "ప్రతాపరుద్ర చరిత్రము" (తణుకు, 1969). దీని రచనా కాలనిర్ణయానికై, చూడు ఖండవల్లి లక్ష్మీరంజనం గారి ఉపోద్ఘాతము పు1-8లు; ఏకామ్రనాథుడు క్రీ. శ. 1623 ప్రాంత వాడను ఆరుద్రగారి గణింపు (స. ఆం. సా. సం. 9, పు. 77)ను లక్ష్మీరంజనంగారు సరికాదన్నారు. లక్ష్మీరంజనంగారి వాదము సమంజసంగా ఉంది.

23. 45 ; 21-24, 46 : 1-13, 46 : 13-18 ; ప్రతాపరుద్ర చరిత్రము పు. 84-85.

24. A Descriptive Catalogue of Telugu Manuscripts in the Maharaja Sarfoji's Saraswathi Mahal Library, No. 815; "సభాపతి లక్షణము" ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, సం. 13, (1925) సంచిక 1, పు. 69-71లు

25. ఈ విషయానికి సంబంధించి. పైన "రాయవాచకము - ఆంధ్ర వచన వాఙ్మయము" అను శీర్షిక క్రింద కూడా చూచునది.

26. 21 : 9; 21 : 17

27. 49 : 20

28. See sewell, P. 54, n 3.

29. The fort appears to have been built about 1580 by Jagadevaraya who made Chennapatna the capital of the territory, bestowed upon him for his gallant defence of Penugonda''Lewis Rice, vol 2, Bangalore

నిడుదవోలు వెంకటరావు ''మైసూరు చెన్నపట్టణ నిర్మాత ఇమ్మడి జగదేవరాయుడు'' భారతి, 1953 జనవరి, పు. 76-79లు

30. ''In 999/1591 the plans for the construction of the new capital were ready''-Sherwani, P. 14;ibid App.ii ''The Bhagmathi Legend'' 'P. 135 ff; Siddiqui, P. 91' 389.
వి. స. iii, పు. 429

నేలటూరు వెంకటరమణయ్య గారు ఈ భాగానగరం క్రీ. శ. 1580 తర్వాత నిర్మించారని ఒకచోట (Studies, P.xxv), ''భాగ్యనగరము క్రీ. శ. 1589 సంవత్సరమున నిర్మింపబడెను'' అని మరియొకచోట (భారతి 1954, పు. 148) చెప్పినారు.

30.a) 44 : 15-25

31. చూడు, నిడుదవోలు వెంకటరావు ''మైసూరు చెన్నపట్టణనిర్మాత ఇమ్మడి జగదేవరాయుడు,'' భారతి 1953, జనవరి, పు. 76-79లు ; దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయము (1960),పు. 483 మొ॥ జగదేవరాయని వంశ వృక్షానికై చూడు. T.T D.I. Vol. 2. Table No. 170

32. N. Venkataramanayya, Further sources, i, 314, 316, 319, 323-324; చాగంటి శేషయ్య; 'ఆంధ్ర కవి తరంగణి' 11 వ సంపుటము, పు. 67, మొ.

33. Sources, P. 248, చాగంటి శేషయ్య, ఆం.క.త,పు. 73-75, మట్ల వంశ వృక్షానికై చూడు T.T.D.I. VI. 2 Table No. 34

34. Futher Sources I, P. 321 ff; 327, 332, 334.

35. చాగంటి శేషయ్య, ఆం. క. త; సం. 10, పు. 67; Further sources I

36. కురుగంటి సీతారామయ్య, తంజావూరు నాయక చరిత్రము; పు. 76 మొ.

37. చూడు, మధుర నాయక రాజుల వంశవృక్షము-అనుబంధము. 5

38. EC. V. Hn 15 (క్రీ. శ. 1562); EC. V. Hn.6 (క్రీ. శ. 1563); EC. V. Hn. 2 (క్రీ.శ. 1563).

39. EC. VII. Ci. 69 (క్రీ. శ. 1562); మరియొక కర్ణాటక శాసనం EC. IV. Ng 26 (క్రీ. శ. 1563) లో ''అలకమలకి'' జగదేక రాయని కార్యకర్తగా చెప్పబడినాడు.

40. 44:20

41. చూడు అనుబంధము. 5-మధురనాయకరాజుల వంశవృక్షము. Sewell PP. 50-61లో ఇచ్చిన వంశవృక్షంలో, మొదటి విశ్వనాథనాయకుని (నాగమనాయని పుత్రుడు) తర్వాత, మరి ఇద్దరు విశ్వనాథులు పేర్కొన బడినారు. మొదటి విశ్వనాథుని పౌత్రుడయిన విశ్వనాథుడు 1573నుండి 1595 వరకు మొదట విశ్వనాథుని ప్రపౌత్రుడు, రెండవ కృష్ణప్ప

తమ్ముడు అయిన విశ్వనాథుడు 1595 నుండి 1601 వరకు పాలించినట్లు చెప్పబడింది.

42. రాయవాచకంలోని చారిత్రక విషయములకు సంబంధించిన చర్చ,వెంకట రమణయ్యగారి ఈ క్రింది గ్రంథాలలో సందర్భానుసారంగా చూడవచ్చు. Studies in the History of Third Dynasty of Vijayanagar, Madras, 1935.

Further Sources of Viiayanagar History, Madras 1946.

'కృష్ణదేవరాయలు', హైదరాబాదు, 1972

'విజయనగర చరిత్ర' భాగములు 1, 2, హైదరాబాదు, 1976

43. Sources, P. II

44. రాయవాచకము, ఆంధ్ర సాహిత్య పరిషత్పచురణ. 33 (1933)

45. అదే.

45.a. అరుణకుమారి, పు.198

45.b. కలశేఖరరావు ఆం.వ.చ. వా పు. 507-508 లు

46. Studies, P. xxvi

47. కృ. దే. రా, పు. 3

48. 10:7-12

49. 76.25 నుండి 77:17; రాయలు శ్రీముఖ సంవత్సర ఆశ్వీజ శుద్ధ 12న కాళహస్తిలో ఉన్నట్లు రాయవాచకం చెపుతుంది. అందుచే ఒకటి రెండు రోజుల ముందు తిరుపతిలో ఉన్నట్లు ఎంచడమైనది.

50. వెంకటరమణయ్య, విజ. చ., భా 2:, పు. 10 మొ.

51. Report, P. 151 ff

52. తెలికచర్ల వెంకటరత్నం, వచనరచనా పరిణామము, III, పు. 632
వి. స. III పు. 632

52a. "చాళుక్య యుగమందలి శాసనములను పరిశీలించినపుడు వానిలో ఆంధ్ర వచన రచనముకొక మార్గమేర్పడినట్లు స్పష్టమగుచున్నది." కులశేఖర రావు, ఆం. వచ. వా, పు. 73

52b. అదే, పు. 440

53. చూడు నిడుదవోలు వెంకటరావు, ఆంధ్ర వచన వాఙ్మయము

54. పైన సూచిక 22 చూడుము

55. ఆం. వ. వా. కులశేఖరరావు; ఆం. వచ. వా, పు. 433

56. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక 1924, సంపు 13, సంచిక 1, పు.69లో దీని వ్రాత ప్రతిని గూర్చి ఇట్లు తెలిపినారు. "ఈ పుస్తకమును దక్షిణ దేశము నుండి వచ్చినదియే. వేంకట కృష్ణప్ప నాయకుని యహల్యా సంక్రందనములో(జివర వ్రాయబడి యున్నది. 7 పత్రములు గలవు. పూర్వ భాగము పూర్ణముగా వ్రాయబడి యున్నది. ఉత్తర భాగము కొంత లేదు. కవి ఎవ్వరో తెలియదు. సభాపతులే కాదు, సకల జనులు నెఱుంగవలసిన ననేక విషయములిందు(గలవు" చూడు పైన సూచిక. 24

57. ద. ఆం. వా, పు. 310, 311

58. చూడు, ఉపోద్ఘాతము, "కృష్ణరాయ విజయము" (ఆం. ప్ర. సాహిత్య అకాడమీ, హైదరాబాదు 1981)

58.a. చూడు రా. వా, 2:6-:12 తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర పు. 15-16 లు.

59. పైన సూచిక 28 చూచునది.

60. 13:10 నుండి 18:8; చూడు పైన సూచిక 24; కులశేఖరరావు, ఆం. వచ. వాఙ్మ, పు. 644-648 చూచునది.

61. రాయవాచకంలో ఇచ్చిన ఈ పద్య పాఠాలకు, ఇటీవల అచ్చు అయిన ఈ కావ్య ప్రతులలోని పద్య పాఠాలకు, పాఠ భేదాలు ఎక్కువగా ఉన్నాయి. పండితులు గమనించగలరు. ఉదాహరణకు కవి కర్ణ రసాయనంలోనివి రెండు పద్యాలు. (II, 64-65), రాయవాచకం (62:21-26; 63:1-4) లో ఈ క్రింద పాఠంతో ఉన్నాయి.

క. ధాత్రీశుఁడంత దిగ్జయ
యాత్రా సంరంభ జృంభితాటోపగతిన్
శత్రువుల గుండెలవియఁగ
జైత్ర ప్రస్థాన భేరి సేయించుటయున్.

ఉ. భూకఁపంబు జనింప రొప్పఁగ మహాంభోరాసు లుప్పొంగఁగా
లోకాలోకము లెల్లఁబెల్లగిల ముల్లోకంబు ఘూర్ణిల్లన
స్తోక వ్యాప్తి నజాండ గోళదళనోద్భూత ధ్వనిఁబోలెవ
ర్షాకాలాంబుద గర్జిత ధ్వని సమారంభంబులై మీఱఁగన్.

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ శ్రీ మోచర్ల రామకృష్ణకవి పరిష్కర్తగా 1987 లో అచ్చు వేసిన "కవికర్ణ రసాయనము"లో ఈ పద్యాల పాఠం ఇలా ఉంది :

క. ధాత్రీశుఁడంత దిగ్జయ
యాత్రాసంరంభ జృంభితాటోపహతిన్
శత్రువుల గుండె లవియఁగ
జైత్ర ప్రస్థాన భేరి జరపించుటయున్ (II-64)

శా. భూకంపంబుజనింప, రొంపిగ మహోంభోరాసు లుప్పొంగఁగా,
లోకాలోకము పెల్లగిల్లఁగ, మరుల్లోకంబు ఘూర్ణిల్ల, న

స్తోకవ్యాప్తి నజాండ భాండ ధళనోద్భూత ధ్వనింబోలి, యు
ద్రేకించెన్ విజయ ప్రయాణ హి(హ)త భేరి భూరి భాంకారముల్.
(11-65)

వావిళ్ళ వారి ప్రతి ననుసరించి అకాడమీ ముద్రణ ప్రతిని సిద్ధము చేసినట్లు పరిష్కర్త తెలిపినారు. పండితులు ఇట్టే అన్ని పద్యాల పాఠ భేదాల నరయ గలరు. రాయవాచకములో ఉద్ధృతమయిన పద్యములన్నిటిని, అవి ఏ గ్రంథాల లోనివో గుర్తించుట నాకు సాధ్యము కాలేదు. వీనిలో 69 : 16 నుండి 70 : 4 వరకుగల "ఏవంక జూచిన.....పట్టన శోభితంబు" అనే సీసము ఎక్కడదో గుర్తించగలిగితే, ఇది కొంత, రాయవాచక కాల నిర్ణయానికి తోడ్పడుతుందనుకొంటాను. ఇది రాయవాచక కర్తే వ్రాసిన పద్యమైనా అయి ఉండవచ్చు.

62. 79 : 19 నుండి 80 : 5 వరకు

63. ఉదాహరణకు, కుందూరి ఈశ్వరదత్తు, "పారిజాతాపహరణ, మనుచరిత్ర రచనా కాలములు" ఆం.ప., 1930, ప్రమోదూత, పు. 103 మొ॥

64. 61 : 18, 19,25; 80:3

65. 61 : 21-24

65a. 11:20–22

66. 26:5; 26:26

66a. దొణప్ప, భా. చా. వ్యా, 214 మొ॥

66b. రాయవాచకంలోని 'కబాయి' (42-3) అనే పదం, దొణప్పగారు బుడతకీచు పదమన్నారు. భా. చా. వ్యా, 263

67. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక-1914, ఆనంద, పు. 11

68. 'రాయవాచకము' (పరిషత్పత్రిచురణ. 33). పు. 4

69. అదే; పు. 4

70. Sources of Vijayanagara History, పు. 110

71. ఆం. వ. వా, పు. 46

72. గో. కృ. రా, పు. 68

72a. ఆరుద్ర, స, ఆం. సా. IX. 81

73. భారతి, 1954, ఫిబ్రవరి, పుట. 148.

74. అదే, పు. 149

75. అదే, పు. 150

76. విజ్ఞాన సర్వస్వము, III, పు. 832.

76a. కులశేఖరరావు, ఆం.వచ.వాఙ్మ, పు. 512.

76b. అదే, పు. 516-517.

77. చూడు: రామరాజు బి, ''కావ్యభాషా పరిణామం'' (క్రీ.శ. 1600-1899) తె.భా.చ., పు 239 మొ॥

78. ద. ఆం. వా, పీఠిక, పు. 121-122లు.

79. ఈ భాషా లక్షణాలను, చెప్పడంలో నాకు జి.యన్. రెడ్డిగారి, బి. రామ రామరాజుగారి భాషావిషయక వ్యాసాలు మార్గదర్శకంగా ఉండినాయి. చూడు. జి.యన్. రెడ్డి (పరిష్కర్త), తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, శ్రీ భగవద్గీత (తొలి తెలుగు వచన భావానువాదం). పీఠిక; రామరాజు, ''కావ్యభాషా పరిణామం (క్రీ. శ. 1600-1899,'' తె. భా. చ, పు. 239 మొ॥

80. పైన ''రాయవాచకం-పూర్వ ముద్రణలు'' అనే శీర్షిక క్రింద చూచేది.

81. పెదతిరుమలాచార్యులు తాళ్ళపాక : భగవద్గీత (పరిష్కర్త : జి. యన్. రెడ్డి), తిరుపతి, 1978, పు. 13,81లు.

82. ప్రభాకరశాస్త్రి, వే. తంజాపూరి ఆంధ్రరాజుల చరిత, పు. ౧-౨లు.

83. విశ్వనాథ శర్మ, వేమూరి,''దక్షిణాది తెలుగు-కొన్ని పాత ఉత్తరాలు,'' ఆం.ప 1964-65, పు. 153.

84. ఆం.సా.ప.ప, 1914, పు. 11.

రా య వా చ క ము

కాశీ విశ్వనాథ నాయనయ్యవారి స్థానాపతి

విషయసూచిక

		పుట
అవతారిక	...	1
కథా ప్రారంభము	...	2
కర్ణాట రాజుల దిన చర్య	...	2
విద్యారణ్య ప్రశంస	...	4
విద్యానగర నిర్మాణము	...	8
శంకుస్థాపన ముహూర్తము	...	10
కృష్ణరాయల పట్టాభిషేకము	...	11
కృష్ణదేవరాయనికి మంత్రులు రాజనీతి యుపదేశించుట	...	13
లోక వార్తలు తెచ్చుటకు వేగర్ల నియమించుట	...	20
కృష్ణరాయని నిత్యకృత్య వివరణము	...	21
కోశాది వివరణము	...	24
కృష్ణరాయలు పట్టణ శోధనకు బోవుట	...	26
తిమ్మరుసు రాయలవారిని మందలించుట	...	27
రాయల సేన వివరణము	...	29
పాళువ తిమ్మరుసు ప్రశంస	...	31
విజయాపుర వృత్తాంతము	...	32
అశ్వపతి, గజపతి, నరపతుల తారతమ్యము	...	33
తురుష్కుల శీలము	...	36

అహమదాబాదు, గోలకొండల వృత్తాంతము -
పరదేశుల శోధనము ... 38
తురుష్క రాజ్యములో దండన విధము ... 38
మూడు దక్షిణ హిందూ రాజ్యములు ... 40
ఢిల్లీలో నున్న ప్రతాపరుద్రుని వృత్తాంతము ... 46
అహమ్మదానగర, విజాపుర, గోలకొండ వృత్తాంతము ... 46
గజపతి వారికి విరోధులు విషప్రయోగము చేయించుట ... 56
రాయలు తురకలమీఁదికి యుద్ధమునకు వెడలుట ... 57
రాయలవారు ఉదయగిరి మొదలయిన దుర్గముల
మీఁదికి దండెత్తుట ... 63

రాయవాచకము

అవతారిక

క. విజయనగరవృత్తాంతము
సుజనులచే విన్నయట్టి సూనృతవాక్కుల్
ప్రజలకుఁ దేటపడంగా
సృజియించితిఁ గృష్ణరాయ శేఖరచరితల్. ౧

క. విజయనగరజనపాలుఁడు
విజయాపురి గోలకొండ వీరులతోడన్
గజపతిని నాజి గెలిచిన
విజయుండౌ కృష్ణరాయవీరునిచరితల్. ౨

క. రాయలకు రాజనీతులు
నాయుఁడు నప్పాజి చెప్పినవి యన్నియుఁ దాఁ
బాయక మనసున నునిచిన
రాయసములు ప్రాయఁజదువ రసికత గలుగున్. ౩

క. బాలురు చదివిన బుద్ధివి
శాలురు గావలయు శాస్త్రజాలంబులలో
లోలురు నరివధచింతా
శీలురు గావలయు భక్తిశీలత నెపుడున్. ౪

రాయవాచకము

కథాప్రారంభము

శ్రీమంతు సకలగుణసంపన్ను లయిన మహామేయ సమానధీరు లైన అఖండితలక్ష్మీప్రసన్ను లయిన శ్రీమన్మహా మండలేశ్వర రాజమాన్య మహారాజరాజశ్రీ కాశీవిశ్వనాథనాయనయ్యవారి దివ్యశ్రీపాదపద్మములకు దేవరవారి స్థానాపతి భక్తపరాధీనుండు సద్వినయ భయభక్తులనున్ను కాయంగల విన్నపం.

విద్యానగరమందు వీరనృసింహ్మరాయలవారు బ్రాహ్మీముహూర్తాన లేచి ఆరాధ్యుల నామావళులున్ను ఆధ్యాత్మ సంకీర్తనలున్ను పాండవ గీతలు భ్రమరగీతలు గజేంద్రమోక్షం భారతసావిత్రి దధివామన స్తోత్రము గంగావతరణమున్ను నదీస్తోత్రమున్ను భారతం భాగవతం రామాయణం ముచుకుంద్దస్తుతి అక్రూరస్తుతి భీష్మస్తుతి సంజ్ఞయునినీతి విదురనీతి

కర్ణాటకరాజుల దినచర్య

చాణూరనీతి పద్యనీతి ఇది మొదలై నవిన్ననీతిపైరాగ్య శతకం పురాణ శ్రవణమున్ను రాజనీతు లన్నియు విని దర్పణావలోకానంతరం కన్య కామణుల కపిలకామధేనువను స్పర్శనంబు జేసి విప్రవరుల దర్శనంబు జేసిన పిమ్మట దంతధావన ముఖమజ్జన నామతీర్థమై విభూతి ధరియించి పేరోలగంబై కూర్చుండగాను నూట యెనిమిది తిరుపతులనుంచిన్ని తీర్థ ప్రసాదములున్నుడబ్బి రెండు దేవస్థలాలనుంచి విభూతి గంధ ప్రసాదములున్ను రాగా యెదురుకొని ప్రత్యుద్ధానము జేశి అంజలిచే నందుకొని శిరసావహించి స్థలాంతరాల నుంచిన్ని వచ్చిన అయ్యంగార్లనున్ను ఆరాధ్యపీఠంవారలనున్ను వుచితాసనములయందు కూర్చుండ నియమించి అష్ట స్వయం వ్యక్తం శ్రీరంగం శ్రీముష్ణం వెంకటాచలం సాలగ్రామం తోతాద్రినై మిశారణ్యం పుష్కరక్షేత్రం ఇది మొదలయిన స్థలాలకు సురక్షితము గలవా అని ఆడిగినందులకు దేవరవారి ప్రతాపాతిశయమువల్ల ఆయాస్థలాంతరముల పున్న

ముద్రికర్తలు వొకటికొకటి కొదవలేకుండ నడుపుతావున్నారు
నూటయెనిమిది తిరుపతులున్న నిత్యోత్సవములుగా నడు స్తావున్నది అని
అయ్యంగార్లున్న పలుకగా, పృథి వ్యాప స్తేజో వాయు రాకాశాత్మకమైన
యేకామ్రినాథ జంబునాథ అరుణాచలేశ్వర కాళహ స్తీశ్వర చిదంబరం
మొదలైన డెబ్బై రెండు దేవస్థలాలకున్న పదునెనిమిది శక్తుల
కున్న నిండు పడితరములుగలిగి నిత్యోత్సవములు గలిగి వున్న దనేటట్టుగా
ఆరాధ్యులు దెలుపంగా, విన్నవాడై చాలాసంతోషభరితుండై వార్లకుపట్టె
లు యిచ్చి ధర్మాసనం ధర్మయ్యను పిలువనంపగా ఆయన వచ్చి నిలిచి
దేవరవారు ఆనతిచ్చిన ప్రికారం ద్రావిడరాజ్యములో గల అగ్రిహార
ములకున్న ఆంధ్రిదేశం హయన దేశం మొరసునాడు మెల్నాడు
కర్ణాటకం ఘుట్టంశీమ చేర చోర పాండ్య మగధ మళయాళ ఆదిగా గల
అగ్రిహారములకున్న అవధి ఆటంకములు లేక నిత్యకర్మానుష్ఠానపరు
లై ఋగ్య జు స్సామా ధర్వణ పారీణు లయి షట్శాస్త్రపారీణు లయి
పంచయజ్ఞ పరాయణులై అతిధి సంతర్పణలు జేసుకొని నిర్విచారు
లై సుఖవసతిగా వున్నా రని విన్నపము శాయంగా, రాయల
వారు విన నవధరించి దళనాయకుల పిలువ నంపగా వారు వచ్చి
పొడగని నిలిచి వినయముతోడట్టు సింహాసనరాజ్యములో గల గిరిదుర్గ
వనదుర్గ జలదుర్గ స్థలదుర్గముల యందు కావలికట్లు ప్రిహరిబడగరములు
న్న బీగముద్రలు స్వామివారి ప్రతాపమువల్ల జతనమై వున్నది, సా
మంతరాచకార్యములు విశేషములుగా లేదు అని విన్నపం శాయంగా,
ఆపెంబడిగా తలారి జంగమయ్య వచ్చి రాయలవారి సముఖానకు అడ్డబడి
చేతులుకట్టుకొని నిలిచి దళనాయకులతోను విద్యానగరపట్టణములోనున్న
వెలి పాళ్యములయందు న్న యాదిహెచ్చరికలు గలిగి రాత్రి పగళ్లు
తలార్లు జతనమై జాగ్రతగా కాస్తావున్నారు; గనక పట్టణములో గల
అష్టాదశవర్ణాదులవారున్న అత్యంతసంతోషపడులై అతివైభవములతో
డట్టు నిత్యకల్యాణములు న్న పచ్చతోరణములున్న గల్గివున్నా రని
విన్నపం శాయంగా, దళనాయకులు విని రాయలవారికి విన్నపంజేసి

రాయవాచకము

నారు. ఆ పిమ్మట విఠలవిరూపాక్షస్వామి ధ్వజారోహణమై వున్నది రథోత్సవానకు విజయం శాయవలెను. అని విన్న పంశాయంగా దగ్గరవున్న దళనాయకులు ఆతీరున్నె రాయలవారు విచ్చేస్తావున్నారు. స్వామి రథారూఢులైన తోడుతోనె వచ్చి విన్నపం శాయమని అంప్పించి రాయల నగరి తొమ్మిది సంపర్శితులనున్న పిలువనంపగా కరణాలు వచ్చి పదు నెనిమిది రేపుల లెక్కలున్న వినుపించిన తర్వాత రాయల వారు దిక్కలనుంచి వచ్చిన కమ్మకాకితములు యేకాం తముగా వినుపించ్చగా విని ప్రధానులను దళవాయిని రప్పించ్చుక కొంతదడవు యేకాంతపుకొలువుగానుండి ఆపిమ్మట నిండు కొలువుకు వచ్చినవారై సకల సామాజికు లను రప్పించుక నాలుగారుఘడియలు పేరోలగంబై కూ ర్చుండివుండగా నగరిఅల్లుండ్లు కొమాళ్ళు దొరమన్నీలు ప్రభువులు పాళ్యగార్లు అమరనాయకులు ఆప్తులు, ఆశ్రితులు, విద్వాంసులు. పురోహితులు, ఆచార్యపురుషు, జియ్యంగార్లు, యతీశ్వరులు, దైవజ్ఞులు, భేషజులు, రౌతులు మావుతులు, చేర్వగార్లు, రాజులు, వందివై తాళికులు పాటకులు, పఠాణీకులు, శాస్త్రజ్ఞులు, నాటకాలంకారులు, విద్యాధికులు, వీణాధరులు ఇవి మొదలుగా గల డెబ్బై రెండు వినియోగాలవారున్న వచ్చి కొలువుండ గా దైవజ్ఞులున్న లక్షణీకులున్న దళనాయకులలోను ఆగ తానాగత భూతభవిష్యద్వర్తమానములుగా పర్శసంగం శాయంగా ఆ వెంబడిని విద్యానగరం పట్టం గ్గావించ్చేటందుకు మునుపు విద్యారణ్య శ్రీపాదాలు యెందుండిరి వారు ఇచ్చటికి కారణమేమి వారు వచ్చి పట్టం గావించినది యేట్లు అని ఆడిగినదులకు ముల్లం ద్రడిండిమపుంభావసరస్వతి విద్యారణ్యాల వచనాలున్న విజ్ఞానేశ్వర మనువచ నాలున్న ఆయనకు దెలిశివుండును పుంభావ సరస్వతి విన్న

విద్యారణ్యప్రశంస

పంజేశినవివరం; మూకాంబికయందు జ్ఞానేంద్రసరస్వతులు విద్యారణ్యులకు ఆశ్రమస్వీకార మిచ్చి జ్ఞానోపదేశం జేశి సన్యాసాశ్రమమునకు సంమకాం

రాయవాచకము

చనలోష్ణం డై కామక్రోధములు కట్టిబెట్టి మదమాత్సర్యములు విడిచి
శత్రువుల మిత్రువులుగా జూచి తిట్టినవార దీవించినవార
లుగాయెంచి భూమియె పర్యంకముగా శయనించి భిక్షన్నమె అమృతాన్న
మని తృప్తుం డై కాషాయవస్త్రములు గట్టి నియతబ్రహ్మధ్యానవిపుణతను
ఏకాంగుం డై మౌనముతోడట్టు గ్రామైకరాత్రముగా చరింప మని ఉపదే
శించిన ప్రకారానకు చలింపక సంచరింపంగా పురాతన పుణ్యంవల్ల
యేవూర యేయింటికి పోయిన మృష్టాన్న భిక్షము బెట్టుదురు అయన్నము
దెచ్చి గురువు లయిన జ్ఞానేంద్రసరస్వతుల సన్నిధానమున వుంచగాను
వారు జూచి సన్యాసులకు భిక్షన్నము అర్హమింతేగాని మృష్టాన్నము
యోగ్యము గాదు అట్టిపట్ల రాజయోగ్యమైన అన్నము దేవచ్చునా అని
కోపగించుకోంగా విద్యారణ్యులు యీశరీరానకు కావలె నని యిచ్చచేతను
అడిగినవాడనుగాను. యేవూర యేయింటికి పోయినా యీరీతిని భిక్షం
బెట్టుతావున్నారు. యీప్రారబ్ధానకు ఏమిశేతును అని విన్నపంబా
యంగా, జ్ఞానేంద్రులవారు విద్యారణ్యుల పరిశోధించవలశి తమశిష్యులను
వెంబడి పంపగా, వార్లు విద్యారణ్యుల వెంబడిని పోయి అక్కడక్కడ
పంచభక్ష్య పరమాన్నములో డట్టు భిక్షంబెట్టులును గని వచ్చి గురు
పులయిన జ్ఞానేంద్రులతో యీవివరం పలకరించగా వారు యితని
పురాతన పుణ్యఫలము తప్పింపరాదు ప్రారబ్ధం అనుభవించక తీరదు
అని మనస్సున యెంచి అయినా భాగీరథీయాత్రజేశి అందువాసముగావుండి
జీవన్ముక్తుండవగుమని ఆనతిచ్చి అంపంగా అనుజ్ఞాతుం డై విద్యారణ్యులు
భూప్రదక్షణముగా విరాటపురందాటి వరాటదేశానకు పోంగా ఆదిపర్వతం
సమీపాన వరాహనదీతీరాన అశ్వద్ధ వృక్షమందు ఋగ్యజుస్సామాధర్వణ
పారీణత జేసుక బ్రాహ్మణుండు ఏకదేశాస వానప్రస్థుం డై వుండగాను ఆయ
నను చేరబోయి విద్యారణ్యులు ఆ బ్రాహ్మనిపూర్వోత్తరములున్ను
గోత్రనామాలున్ను ఆడుగగా ఆ బ్రాహ్మణుండు సత్యవచనుండు గనక
తనపేరు శింగిరిభట్లండ్డురు రఘునాయకులు రాజ్యపరిపాలనం జేశే
దిలునా దశాశ్వ మేధ షోడశ. మహాదానములు న్ను శాయంగా తులా

రాయవాచకము

పురుషదానానకు యెవ్వరున్ను పూనేవారు లేరు గనక అందువల్లను యాగఫలితం శేయ మని రఘునాయకులు మాతో పలకరించగా ఆయనకొరకై తులాపురుష దానానకు ఆచార్యత్వముగా నన్ను నియమించిరి గనక వారి చేత ప్రతిగ్రహలబ్ధుం డైన దారభ్యం యీ అశ్వత్థవన మందువాసముగా వుందును తనకు ఆగత అనాగత భూత భవిష్యద్వర్తమానము లన్నియు దెలుసును అదెట్లంటేను- మీరు జ్ఞానేంద్రులవారి శిష్యులు మీనామధేయం విద్యారణ్యులు మిమ్ము భాగీరథీస్నానము జేసి అందువాసముగా వుండి అచ్చటనే జీవన్ముక్తుండవగుమని నియమించి అంపినారు గనక మీరు ఆదిక్కున ఉండతగ్గదిలేదు కాశిలో వేదవ్యాసుల దర్శనమున్ను అన్నపూర్ణ విశాలాక్షీ విశ్వేశ్వరుల దర్శనమున్ను కలిగి వారి అనుగ్రహమువల్ల తిరుగా పంపానదీ తీరానకు వచ్చి పెంపుగా ఒక పట్టంగావించి హరి హరుల పేరిట వార్లను పట్టముగట్టి ఇష్టసంపదలతో డట్టు మోదంబున వుండేటందుకు శింగిరిభట్లు ఆగతం జెప్పినందులకు, విద్యారణ్యులు శింగిరిభట్లను బ్రహ్మరక్షస్సుగా యెంచి భీతిలేక ప్రత్యుత్తర మియ్యగా దలచి వ్యాసులు మనదృష్టి గోచరులు గానేరరే వారిదరిశనం యే రీతున గలిగీని అని అడిగినందులకు వ్యాసులు మీ దృష్టి పదమయ్యేటట్టు జేశేను నేజెప్పినట్టు నడిపి్తరాయనా నాయభీష్ట కార్యమున్ను నెరవేరును, మీకున్ను. కార్యసాధకములు కలిగీని అని పలకరించె. గనక ఆతీరున్నె మీ యభీష్టకార్యము లున్ను నెరవేర్చేము అని పలకరించి నందులకు సింగిరిభట్లు పలికే ప్రకారం అయితే మీకు కరతలామలకముగ దెలిపేను అని పలుకరించగా విద్యారణ్యులు చాలా సంతోషబడి వేదవ్యాసుల దర్శనానకు హేతువుపలకరించ మనగా శింగిరిభట్లుపలికే ప్రకారం-మేము పలకరించే వార్తలు విని కాశికి బోయి మావద్దకి వస్తేను అన్ని కార్యములున్ను జెప్పేను మీరు కాశికిబోయిన సమయాన వేదవ్యాసులు కావడికుండలతో మధువున్ను భుజాన పుంచుకొని తోలుకుళ్ళాయిన్ని బిల్ల చెప్పులున్ను నీలిదట్టిన్ని పుభయపార్శ్వములు చతుర్వేదసమానము

రాయవాచకము

లెన నాలుగు శునకములుగూడి రాగా నికృష్టమయిన రూపము
తోడట్టు మధ్యాహ్న కాలమందు గంగాతీరానకువచ్చి కాపడి గట్టున
దించ్చి మణికర్ణికలోన స్నానముజేసి గట్టుకు వచ్చి గోదోహనమాత్రం
వెలపట వచ్చి నిలిచి వుందురు గనక అసమయానమీరు సంకోజపడక
అచ్చటికి బోయి వారిపాదములు ఘట్టిగా పట్టుకొని వందనంచేస్తేను వావం
టిహీనుని మీవంటియతీశ్వరులు యీరీతున వందనములు శేతురా అని
హీనకులాచారపుమాటలుగా యెన్నివిధములుగ పలకరించగా పాదములు
విడువక బట్టుకొంటే అప్పుడు వారికి దయవచ్చి అనుగ్రహించేరు
అని జెప్పంగా విద్యారణ్యులు విని అందుండి కాశికి బోయి మణికర్ణికా
ఘట్టాన కాచి వుండగా ఆలాగె మధ్యాహ్న కాల మందు శింగిరిభట్లు
పలికిన ప్రకారానకు వేషము వేసుకొని వచ్చే వేదవ్యాసుల గనుగొని
సాష్టాంగ నమస్కారములు జేసి రెండు పాదములున్ను కన్నుల
నొత్తుక భక్తియై నిలిచిన సన్యాసినిజూచి యాతండు మాస్వరూపం
తెలిశినది యెట్టు అని జ్ఞానదృష్టినిజూచి విద్యారణ్యులతోను మీరు
శింగిరిభట్లు దెలుపగా గదా మాస్వరూపం యెరిగితిరి అఇతె
మంచిదాయెను శింగిరిభట్లు బహుకాలముగా మాకుస్నేహమైవుండును
ఆయనకునిద్రాఆహారములు లేక అశ్వద్ధవన మందు చాలా అవధిపడుతావు
న్నాడు నిన్నుంచి కర్నాట కాన వఖ నగరం కానున్నది అందు ము
న్నూట అరవై యేండ్లు లక్ష్మీకటాక్షం కలిగివుండును ఆపట్టం వున్ననాళ్ల
కు ఆ సింహాసనస్థునితోదెలిపి శింగిరిభట్లకు ప్రీతిగా నిత్య కృత్యమున్ను
పంచభక్ష్యపరమాన్నముతోడట్టు మృష్టాన్నముగా సహస్రబ్రాహ్మణభో
జనం శేయించ మని ఆనరపతితో పలికి ఆనగరమందు ముప్పైనృపతులు
కీర్తి ఖ్యాతులుగల్గి నడవ కారణమున్నది అని పలకరించి కొన్ని
మంత్రరహస్యములున్ను విద్యారణ్యులకు అనుగ్రహించి వేదవ్యాసులు
అదృశ్యులయి పోగాను విద్యారణ్యులు ఆనందభరితుండై భాగీరథిలో
స్నానము జేశి కాశీ విశ్వ నాథులనునున్ని విశాలాక్షినిన్ని దర్శించి గయా
ప్రయాగలున్ను దర్శనస్నానములు జేసి ప్రయాణగతుండై శింగిరిభ

రాయవాచకము

ట్లు వున్న తావునకు వచ్చి తాము కాశికి బోయిన పూర్వోత్తరములున్ను వేదవ్యాసులు ఆనతిచ్చిన వృత్తాంతములున్ను శింగిరిభట్లకు దెలుపంగా శింగిరిభట్లు సంతోషబడి విద్యారణ్యుతోను లక్ష్మీకటాక్షమువల్ల వఱ్ఱపురం గావించి అందున రాజుల ప్రతిష్ఠ జేస్తేను ఆపురానకు తా

5 విద్యానగరనిర్మాణము

ము వచ్చి ఆయవనీపతులకు మే లొనగూర్చి కీడు పరిహరించుకొంచున్ను వుందున్ను. అచ్చట తనకు ప్రీతిగా నిరంతరమున్ను ఆనగరమందు అవ్వారిగా సత్రములున్ను దివ్యతిరుపతులున్ను పంచభూతాత్మకమైన శివస్థలాలయందున్ను గంగా, యమునా, సరస్వతీ, గోదావరీ, సింధు, 10 నర్మదా, కావేరి, తామ్రపర్ణి మొదలయిన మహానదీ తీరాలనున్ను నిరంతరం అవ్వారిగా రేయిపగలు అన్నదానము జేసేటట్టు కట్టుడ శేయ మని మనవిజేసుక విద్యారణ్యులను శింగిరిభట్లతో తాము విద్యానగరానకు వచ్చి అందుండి రాయలవారికి అహర్నిశమున్ను తాము ఆశీర్వాదము జేసుక ఉండవలెను అని పలికి అంపించుకొని విద్యారణ్యులు ఉత్తరదేశ 15 న కాశ్మీరఖండమందు మండలమిశ్రులవద్దను సకలశాస్త్రములున్ను నేర్చి చింతామణి మంత్రోపదేశముచేత లక్ష్మీదేవిని ప్రార్థనసేయంగా, ఆ ఇంది రాదేవి ప్రత్యక్షమై నీకు కావలసిన వరము లడుగు మని ఆనతియ్యగా విద్యారణ్యులు తన పేరు వొక పట్టం గావించవలసివున్నది మీరు అక్కడ యెన్నాళ్లు వానముగా వుందురో అన్నాళ్లున్ను ఆపట్టములోగల 20 ప్రజ లందరున్ను సుఖస్థితిని వుండవలెను, అందు నుంచిన్ని తనపేరు కీర్తిన్ని శాశ్వతముగా నిలుచును; భూలోకమందు ఎవ్వనిపేరయినా యెన్నాళ్లు వెలయతా వున్నదో అన్నాళ్లున్ను ప్రజలకు స్వర్గాది భోగము లున్ను ఐశ్వర్యప్రదమున్ను పుత్రపౌత్రాదివృద్ధిన్ని కలిగివుండును గనక తాము గావించే పట్టమందు మీరు శాశ్వతముగ 25 వుండేటట్టు ఆనతీయవలె నని ప్రార్థన శేయంగా, ఆమహాదేవి మీ మనస్సుప్రకారం వచ్చియుండే మని అనుగ్రహించి, నీవు మమ్ము

రాయవాచకము

తిరిగి జూడక పొమ్ము మేము నీవెంబడిగా వస్తా వున్నార మని ఆన తిచ్చి పంపగా, కాశ్మీరదేశాననుండి వుజ్జనికి వచ్చి కొల్లాపురమందుండి కిష్కింధకురాగా, విద్యారణ్యులు తుంగభద్రలో స్నానముజేసి పంపానదీతీరానకువచ్చి పంపావిరూపాక్షులను సేవించి మతంగపర్వత మెక్కి పట్టణం గావించేందుకు చతురశ్రమైన భూమిని నాలుగుదిక్కులు చూడగా, ఆ సమీపాన గోవులమందలోనున్న ఘనకాన్నిపర్వతగుహలో నున్నకుందేలు తరుమగా విద్యారణ్యులు జూచి ఆశ్చర్యబడి, లోకము లోను ఘనకం కుందేటిని తరిమేది గాని కుందేలు ఘనకాన్ని తరిమేది యెక్కడ జూడము యీస్థలమహిమయేమో అని ఆదిక్కుల నున్న పిన్న పెద్దలను విలువనంపించి అడుగగా వారుచెప్పునది— యీయొక్క స్థల మహాత్మ్యమునెంతబలవంతులుగావున్నాను మతంగమహాముసులవారి శాపమువల్ల దుర్బలుల హింసించ కూడదు అని చెప్పి వున్నారు. పూర్వ మందు కిష్కింధలో వాలిసుగ్రీవులుందురు. వారు తమలోతాము కల హించుకొని యుద్ధముజేసి ఆయొక్క యుద్ధంబుజేయగల సమయాన మహా బలవంతుండు గనక సుగ్రీవుండు వాలితో యెదురించి యుద్ధము సేయలేక పారివచ్చి యీ మతంగపర్వతముమీదికి వచ్చి వుండును. వాలి వెంటాడి రాగా పూర్వమందు వాలిని యీకొండ యెక్కకుండ మతంగమహాముని శాపమిచ్చినాడు గనుక ఆ దారభ్యం బలవంతములైన జంతువులైన మనుష్యులయినా యీదిక్కు బలవంతపు పని శేయబడదు అని చెప్పినారు అలాగున అది మొదలుగా సుగ్రీవుండు వాలితో యుద్ధము శేయకూడక యీ మతంగ పర్వతానకు వచ్చును. కాబట్టి యీస్థలానకు ఎంతబల వంతుడు వచ్చినా నిర్వాహకశక్తి లేక పారి పోవును గాని యెదురించి నిలువ లేడు అవి యేమో యీస్థలానవుండే జంతువు లయినా గాని మనుష్యులైనా గాని అరిజనులకు అసాధ్య మని జెప్పగా, విద్యారణ్యులు ఆశ్చర్యబడి, ఇది మునీశ్వరుల మహిమగల తావు అని చాలాయెంచి యీ దిక్కున పట్టణము గావించవలెను అని నిశ్చయించి అశ్వపతి గజపతి నరపతులలో నరపతియే ఘనము గనుక నరపతిరాజ్యానకు పరోపకారముగ పురం

రాయవాచకము

గావించవలెనని యెన్నటికిన్ని చెలనం లేకుండా వుండేటట్టు మంచి ముహూర్తాన శంకుస్థాపనం జేశి వాస్తుపురుషుని నిలిపి నగరికి స్థలం యేర్పఱచి నగరున్ను దేవళమున్ను కోట కొత్తళములున్ను నవద్వారములున్ను వీర్పఱచి వాస్తువులు దీర్చి నిధులు యేర్పాటు శేయవలెననితమతో కూడా విద్యాభ్యాసముచేసిన చతుర్వేద శంకరాబ్ధికుండైన శిష్యుని వెం

శంకుసాపన ముహూర్తము

బడిగా కూర్చుకొని నిశ్చయించి, యప్పుడు శాలివాహన శకాబ్దములు లెక్క ౧౧౩౭ యేండ్లు వెయ్యింన్నూట యిరువై యేడేండ్ల మీద వెళ్లే ప్రభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి స్థిర వారం శుభయోగ శుభకరణములు గూడిన శుభ ముహూర్త మందు ముహూర్తముజేసి, కృష్ణపక్షం అమావాస్యనాటి రాత్రి నిశిసమయమందు శంఖుస్థాపనంజేసేటందుకు శాస్త్రజ్ఞులనున్ను మంత్రాధికులనున్ను దైవజ్ఞులనున్ను గూర్చుక ఉత్తర దక్షిణాలు యేర్పాటుకు త్రిశంకుధ్రువులనున్ను చూచి త్రిపురషించి శంఖుస్థాపనముజేసి తూర్పుపడమరలకున్ను త్రిపురషించి శంఖ్రవులు స్థాపించి వాస్తుపురుషుని షోడశమణువులు యెత్తు బంగారున శేయించిచేవకంభమున ప్రతిష్ఠించి, ఆ స్తంభము శిరస్సునానకు జలాంతరముగా త్రవ్వి, సుముహూర్తమందు మేము శంఖనాదము చేసినారము ఆ సమయమందు స్థాపించమనేటట్టుగా శిష్యులతో పలకరించి, అంపించి లగ్నముతప్పకుండ నిరీక్షించుకొని వుండగా, ఆసమయమందువొకజంగముడుభిక్షాటనమునకు వచ్చిశంఖనాదముచేసిన వినిగురువులవారుశంఖం పూరించినారనేటట్టుగాయెంచివాస్తుపురుషునినిశ్చే పించిరిగనక ఆవెంబడినే ఆగురువులవారున్న శంఖనాదము చేశినది విని రెందోతేప శంఖం పూరించినదియేమో అని సందేహించి గురువులవారి వద్దకి వచ్చి శిష్యులు అడిగినందులకు, లగ్నం తప్పి స్థాపిస్తిరో అని జ్ఞానదృష్టిని జూచి జంగమువాండు శంఖనాదము చేసినట్టుగా దెలిసి చలనము వచ్చెనని విద్యారణ్యులు జూచి చాలా కస్తి బడి (శిష్యులు)

జేసిన దోషమువల్ల మూడువేలును ఆర్నూరేండ్లకు ఖ్యాతిగలిగి వుండ వలె నని యత్నము జేశినందుకు మున్నూట అరవై యేండ్లుగా నిలిచెను. వ్యాసుల వాక్యం తప్పక నిలిచెను అని యెంచి వాస్తుపురుషుని స్థాపించి నారు గనుక ఆదారభ్యం యీవరకు యిరవై రొమ్మిది నృపతులకు మున్నూరు యేండ్లాయెను. ఇంక అరవైయేండ్లు పట్టణమున్ను సింహాసనమున్ను నిలిచియుండును.

కృష్ణరాయల పట్టాభిషేకము

అని విన్నపంజేశి...యీ రాజ్యపట్టం కృష్ణరాయలవారికి కట్ట వలెనని దళనాయకులతో పలకరించి, నందు ..కృష్ణరాయలవారు తాము పెద్దలమైతిమి తమ మర్యాదాగా రాజ్యపరిపాలనం జేశేటందులకు పట్టాభిషేకం అధిష్ఠానకర్తలు శేయమని మంచి వేళజూచి ముద్దుటుంగర మిచ్చి నారు గనక దళనాయకులు అయ్యమరసు కొండమరసు బాచరసు యల్లమరసు వీరమరసు అప్పాజి లక్కణదశనాకులు యెల్లనదళనాయకులు అప్పరపిళ్ళ మన్నాయపిళ్ళ రాయసం రామచంద్రయ్య బొక్కసం భాస్కరయ్య అవసరం వెంకటయ్యత్రియంబకయ్య లక్ష్మీపతి ప్రధాని తిప్పరుసు దళవాయిలింగరసుసాళువనారా..... కాడు ఆర్వీటిబుక్కరాజు సాళువమేకరాజు శ్రీపతివారు బూదహల్లీవారు నంద్యాలవారు అవుకువారు... తొరగెంటివారు రాచూరి తిమ్మరాజు సంగరాజు వెలుకొంటివారు..... పెద్దసాని అక్కప్పనాయుడు కమ్మదొరలు తుళువదొరలు మొదలయినవార లందరున్న, నగరివిద్వాంసులు చతుర్వేది రామాదీక్షితులు అష్టభాషాకవిత కృష్ణావధానులు శాబ్దికం పాండిత్యం వెంకటరామశాస్త్రుల నహస్రావధాని ప్రభాకరశాస్త్రుల జోస్యులు కవీశ్వరులు మరిన్ని గలిగిన పిన్న పెద్దలు అందరున్న శాస్త్రోక్తముగ శుభముహూర్తమందలి కృష్ణరాయలవారికి మంగళస్నానం శేయించి, కళ్యాణ వేదికయందు బింగారుపీఠమున కూర్చుండనియమించి, దశదానములు షోడశమహాదానములున్ను శేయించి

రాయవాచకము

స్వర్ణతుల రజితతుల రత్నతుల మౌక్తికతుల మేరువులు కోటిగోదానాలు సహస్రకుటుంబప్రతిష్ఠలు మొదలైన దానధర్మములు శేయించి చతుస్సముద్రములనుంచిన్ని బంగారు కలశముల వుదకములు తెప్పించి మరిన్ని గంగాయమునా సరస్వతీ గోదావరీ నర్మదా సింధు కావేరి తామ్రపర్ణి మొదలయిన మహానదుల వుదకములున్ను తెప్పించి అష్టాదశ వాద్య ఘోషములున్ను మ్రోయగా, సుముహూర్తమందు బ్రాహ్మలచేత మంత్రోక్తముగ అభిషేకము శేయించి, ఆపిమ్మట కనకాభిషేకం నవ రత్నాభిషేకం శేయించి చలువల తళ్కొత్తి, పీతాంబరం ధరియించి,చందన అగరు కస్తూరి తట్టుపునుగు మొదలైన సుగంధాదుల ధరియించి, వారల సందరినిన్ని విడిదీల కంపించి, ఆపిమ్మట అల్లుండ్లు కొమాళ్ళు బంధు పరిజనులనున్ను స్నేహితులనున్ను పంక్తిని పెట్టుక ప్రసాపడి, సుగంధ జలముల హస్తప్రక్షాళనము చేశి, ఆచమనీయ్యము జేశి, గిలుకుపావాలు మెట్టీ, సంక్షేపరామాయణం చదువుతాను, శతపదాలు నడిచి, రత్నకంబళీ మీద కూర్చుండుకొని, అప్పాజి మొదలైన వార్లనున్ను దళనాయకుల నున్ను ప్రధానులనున్ను పిలువనంపించి వారలతోను కృష్ణరాయలవారు ఆనతిచ్చినది।

"వీరనృసింహ్మరాయలవారు సింహ్మాసన పరభారకం వహించ్చి నడిపించ్చిన దారభ్యం యీవరకు అచ్యుతరాయలు చంద్రమౌళిన్ని మేమున్ను కూర్చుండ్డక వుంట్టిమి, యిప్పుడు మమ్మున రాజ్యపరభారకం వహించమన్నారు గనక తమకు.... సింహ్మాసనస్థులు నడివేదేర్తు, ప్రజలను రక్షించే దేర్తు, పరిజనులకు నడిపించ్చేదేర్తు, ధర్మము ఆర్జించే దేర్తు, వ్రయించేసే దేర్తు, శత్రువుల జయించ్చే దేర్తు, మిత్రువుల పోషించే దేర్తు, ఆప్తజనుల పాలించ్చే దేర్తు, ఆశ్రితుల కొలిచినవారిని ఆదరించ్చే దేర్తు, ఆత్మసంరక్షణకు అర్హులైన వారెవ్వరు, అర్థచింత పుపాయం అర్థవ్యయం సకలమున్ను తెలిశే దేర్తు, శాశ్వతమైన కీర్తి ఖ్యాతులుగలిగే దేర్తు, ఇవి మొదలైన రాజనీతులన్నియు తాముదెలిసిన

వారుగదా మాకు లెస్సగా తెలియజెప్పవలె"నని ఆనతిచ్చినందులకు, అప్పాజి అయ్యామరసు కొండమరసు బాచరసు మొదలైనవార్లు నలుగురున్ను "స్వామివారు ఆనతిచ్చినది నీతికార్యమే సరి, సకలనీతులున్ను, విచక్షములున్ను, సకలకారన్యిర్వాహకములున్ను,సామర్థ్యములున్ను...మయ్యేది సామాజికులతో ఆలోచించేది సకలసామ్రాజ్యసాధకమని రాయలదేవునితో రాజనీతులు విన్నపంజేసినది.

కృష్ణదేవరాయనికి మంత్రులు రాజనీతియుపదేశించుట

"సింహ్మాసనాధిపతి అనంగా విష్ణు అంశ గాని యితరంగాదు. అది యేలాగంటేను "నరాణాంచ నరాధిప"మని భగవద్వాక్యం ఉన్నది.

§అందుకు నీతిపద్యం.§

క. తరుణుండై నవరత్నా
భరణుండై గంధపుష్పపరిమళయుతుఁడై
నరనాయకపరివృతుఁడై
పరఁగినవాఁడ మను నిట సభాపతియనఁగన్.

క. శ్రీరమ్యుడు విజయుండును
ధీరోదాత్తుండు సుగుణతేజోనిధియై
యూరయ సింహాసనమున
నారూఢుండగుట యెప్పు నానభనడుమన్.

ఇట్లు సింహ్మాసస్థుండు స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్రిదుర్గబలంబులను రాజసప్తాంగంబుల దెలిసి ఆందోలికా అంబర ఆభరణ వాహన రాజసామ్మాన కర్పూర తాంబూలాంబులను ఉచిత సపాంగంబులను రాశియెరుగ వలయు. సామ భేద దాన దండమాయోపాయ ఉపేక్ష మహేంద్ర జాలంబులు తెలియవలయు, రాజులకు సప్తవ్యసనంబులు గలవు. అందులకు నీతిపద్యము.

గీ. వెలఁది, జూదంబు, పానంబు, వేఁట, పలుకు
ప్రల్లదంబును, దండంబుఁబరుసఁదనము,

రాయవాచకము

సొమ్మి నిప్రయోజనముగ వమ్మిసేత
యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల.

అవి యేవి యెట్లంచేను:- వెలది, స్త్రీవ్యసనము, జూదము, జూద మాడుట, పానము, సురాపానముచేయుట, వేటపోవుట, పలుకుప్రల్లదము, తిట్టుట, అకారణంగా దండించుట, అనుచితం వెచ్చఁబెట్టుట, యీయేడు వ్యసనములున్ను వర్జించవలెను. ఇదిగాక, సుత నిధి దేవగేహ వనతటాక కృతి బ్రహ్మప్రతిష్ఠ మొదలైనవి సప్తసంతానంబుల బడయుచు, కవి విద్వాంస పౌరాణిక ఇతిహాస భట్ట పరిహాసక గాయకులను సభా సప్తాంగ పరివేష్టితుండై అస్రక్ మాంస మేదో ధాతు అస్థి మజ్జా శుక్లంబులను సప్తధాతువుల పరిజ్ఞాతుండై, లవణ ఇక్షు సురా సర్పిదధి క్షీరశుద్ధోదకంబులను సప్తసాగర పరివేష్ఠింతమైన క్షోణీ చక్రంబు నిర్వ్రకంబుగా భుజాపీఠంబున ఆదరింపుచు జంబూ ప్లక్ష కుశ క్రౌంచ శాక శాల్మలీ పుష్కర ద్వీపంబులయందు నిజేచ్ఛ కీర్తిప్రభలు వెలుగొందజేయుచు, హిమవంత మాల్యవంత నిషధ వింధ్య పారియాత్రక గంధమాదన హేమకూటంబులను సప్తకులగిరి ప్రభావంబులు దెలియుచు కశ్యప అత్రి భరద్వాజ విశ్వామిత్ర గౌతమ జమదగ్ని వసిష్ఠులను సప్తమహా ఋషీశ్వరుల తపస్సామర్థ్యంబుల కనిపింపుచు, శిరోవేష్టన కర్ణభూషణ గైరికేయక అంబర వాహన గంధ తాంబూలంబులను సప్తత్యాగంబుల నెరింగి, మరియు నాస్తిక్యంబు అనృతంబు అప్రసాదంబు అనర్థకంబు క్రోధంబు దీర్ఘ చింత దీర్ఘసూత్రితము యెరుకగలవారల యెరుంగమియు అర్థంబులయందు అనాపత్తియు అనర్థకచింత నిశ్చిత కార్యంబులు శాయమియు మంత్రంబుల రక్షింపమియు శుభంబుల ప్రయోగింపమియు విషయంబుల తగులుటయు సనంబరగిన పదునాలుగు రాజ దోషంబులు పరిహరించి కనుసృష్టి పంచత్వంబువలన గోకులంబులు నందనవసంబులు జలస్థల పదస్థల వణిక్రియ దుర్గరక్షణంబుల అర్థంబు లార్జింపుచు, పంగు అంధక మూక బధిర వికలాంగులు మొదలుగాగల పాంథుల దయతో నరసి రక్షింపుచు

రాయవాచకము

భయాతురు డై న శత్రువుశరణన్న గాచి రక్షింపుచు, అన్వీక్షీ...దండనీతి అనియెడు తర్క-విద్యార్థశాస్త్రంబుల రహస్యంబుల నెరింగి, రథారోహణ అశ్వారోహణగజారోహణ పద...లాఘవ విచక్షణుండై, దానధర్మ పరోపకారంబులగు ధర్మత్రయంబులనెరింగి, ప్రభుమంత్ర ఉత్సాహంబు లను శక్తిత్రయంబులు గలిగి శత్రు మిత్ర ఉదాసీనులను త్రివిధంబుల దారనెరింగి, ఉత్పత్తిస్థితిలయంబులను త్రివిధంబులనెరింగి, పూర్వాహ్న మధ్యాహ్న సాయంకాలంబులను త్రిసంధ్యానియమస్థుండై ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్నులను త్రేతాగ్ని హోత్రంబు సలుపుచు, శైత్య మాంద్య సౌరభ్యంబులను వాయు మూర్ధత్రయంబుల నెరింగి, యేలాగసు క్రముక ధవళపత్ర ముక్తాఫల చూర్ణంబులను త్రిగుణాత్మక రూపంబై న తాంబూలంబు లనుభవింపుచు,సత్వరజ స్తమోగుణంబులను త్రిగుణంబుల నెరింగి, ఉత్తమ మధ్య మాధమములను త్రివిధ నాయకలక్షణంబుల నెరింగి, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థపరుండై, వేద శాస్త్ర పురాణ ఇతిహాసంబులను చతుష్టయంబుల పరీక్షింపుచు, ఋగ్యజుస్సా మాధర్వణంబులను చతురాగమంబుల పరీక్షింపుచు, బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థ భిక్షుకులను చతురాశ్రమంబుల వారిని దెలిశి రక్షింపుచు, రథ గజ తురగ పదాతులను చతురంగ బల స్తోముండై, మనోబుద్ధ్యహంకార చిత్తంబులను చతుర్విధంబుల దెలిసి, క్షౌరాభ్యంగన దంతధావననిర్మల వస్త్రంబులను చతుర్విధగరగరికలుగలిగి వస్త్రాభరణగంధపుష్పంబులను చతుర్విధ శృంగారవంతుడై, ఉన్మదన మదనమోహన వశీకరణ సంతా పంబులను చతుర్విధమదనమార్గముల నెరింగి, భద్రదంత కూచిమార పాంచాల విట విదూషక పీఠమర్దన నాగరీకుల పగుదిని హస్తిని చిత్తి ని శంఖిని పద్మిని యను చతుర్విధ జాతి స్త్రీ లక్షణంబుల నెరింగి, బాల్య యౌవన కౌమారలోలులను చతుర్విధవయఃపరిపాకంబుల నెరింగి జార చతురిక సంసారిక మూతిక లక్షణంబుల నెరింగి, శబ్ద స్పర్శ రూప రస చంధంబులను పంచమహాభూతంబుల నెరింగి,శ్రోత్రత్వక్ చక్షుర్నాసికా

రాయవాచకము

జిహ్వాలను పంచేంద్రియంబుల పదిలస్థుండై, మిత్రభేద సుహృల్లాభ సం
ధివిగ్రహ లబ్ధనాశన అసంప్రేక్ష్య కార్యత్వంబుల నెరింగి, ప్రారంభో
పాయ పురుష ద్రవ్య సంపత్తి దేశకాల విభాగ వార్తా ప్రతికార్య సంధి
యను పంచాంగంబుల నెరింగి నడుపుచు, పృథి వ్యాప స్తేజో వాయు
రాకాశంబులను పంచభూతాత్మకుండైన ప్రాణాపాన వ్యానోదాన సమా
నంబులను పంచప్రాణస్థానజ్ఞుండై, అరవిందం అశోకం చూతంమల్లి కా
నీలోత్పలంబులను పంచబాణములకు లోనుగాక, ఊదుట మీటుట వ్రేయుట
రచ్చపైకం ఆలాపంబులను పంచమహావాద్యంబుల నెరింగి, భక్ష్య
భోజ్య లేహ్య చోష్య పానీయంబులను పంచవిధ ఆహారంబుల నెఱింగి,
కటుతిక్త లవణ ఆమ్ల మధు కషాయంబులను షడ్రసంబులఋణంబుల
నడుపుచు, సంధి విగ్రహ యాన ఆసన ద్వైధీభావ సమాశ్రియంబులను
రాజషాడ్గుణ్యంబులను యెరింగి, హరిశ్చంద్ర నల పురుకుత్స పురూరవ
సగర కార్తవీర్యులను ఆర్గురు చక్రవర్తుల చరిత్రంబులు వినుచు,
గయ అంబరీష శశిబిందు అనంగ్గు పృథు నృగు మరుత్త భరత రామ
దిలీప శిబి రంతిదేవ యయాతి మాంధాత భగీరథులను పదార్గురు రాజుల
కథాశ్రవణ...జైన కాపాలిక బౌద్ధ చార్వాకంబులను షడ్దర్శనంబులను
యెరింగి, వేదాంత, వైశేషిక, భాట్ట, ప్రభాకర, పూర్వోత్తరమీమాం
సంబులనియడు షట్శాస్త్రంబుల పరీక్షింపుచు, ధన ధాన్య వస్తు వాహన
బంధుజన దాసీదాసాది జనులను గలిగి భోజన వస్త్ర గంధ పుష్ప తాంబూ
లంబుల ప్రియ కామినీ సంగగోష్ఠియు పాస్పులను అష్టభోగంబు లనుభ
వింపుచు, కులము రూపము విద్యయు చలము బలము యవ్వనము
రాజ్యంకలను అష్టమదంబులను అహంకరించి, కస్తూరి కర్పూరం
చాందు జవ్వాజి అగరు పన్నీరు తట్టుపుగు శ్రీగంధంబులను పరిమళ
లేపనుండై, వాగెయు రాగెయు బహుమానంబు కేశయు శస్త్రసాధనంబు
వీరాస్త్రంబుల రాకయు అను అష్టావధానంబుల నెరింగి, శృంగార వీర
కరుణ అద్భుత హాస్య భయానక బీభత్సరౌద్రివెఱుండై, ముక్తాహా

రాయవాచకము

మాణిక్య వజ్రవైడూర్య గోమేధిక పుష్యరాగ నీలప్రవాళ మరక
తంబులను నవరత్న పరిషీతుండై, పద్మం మహాపద్మం శంఖ మకర
కచ్ఛప ముకుంద కుంద నీలవరయను నిధానంబులను గల్గి, సనయమ
భరతజలను అష్టగణ లక్షణంబుల నెరింగి, స్వరవడి ప్లుతవడి ఉభయ
వడి హ్రాద్యను స్వరవికల్ప ప్రాగ్భవ సంశయప్రభు విభాగంబుల కాకు
ఆదేశ నిత్య ఆర్య అఖండ వర్గ తక్కటి యొక్కటి సరసలాట వకుళ
లను ఇరవై వళ్ళభేదముల నెరింగి, ఋతు నాయక ఆభ్యుదయ వన గిరి
రతికేళి జలప్రమాణ రతమధుపాన క్షితిపతి పురసుత మంత్రదూత పరిణ
యాదు లనంబరిగిన అష్టాదశ వర్ణనములును దెలిసి, సంస్కృత
ప్రాకృత శూరసేన మాగధ పైశాచిక చూళిక అపభ్రంశ తెనుగులను
అష్టభాషాప్రవీణుండయి, యతిభంగ ఛందోభంగ పునరుక్త సంశయ
ప్రక్రమ వృధలావర్త నిరూపిత శబ్దవిరోధంబు గ్రామ్యంబులను దశ
విధ అపశబ్దముల జొరనియ్యక, నవరసాలంకారుండై ఛందోబద్ధమై,
మృదువర్ణన వాక్యంబులు గలిగి, వాక్యం దశ పీతాభావవై భవంబుల
నెరింగి, లక్షణ లక్ష్యంబుల కావ్య నాటకాలంకారంబుల జెప్పనేర్చిన
సుకవుల నరసి రక్షింపుచు, చూచుట చింతించుట వగచుట ఉస్సురనుట
కొనియాడుట సిగ్గు నెరుంగక యుండుట అన్నం బరోచకమగుట
జ్వరము వచ్చుట నాలుక తొట్రుపడుట జీవం తొలగజూచుట అనియెడు
దశావస్థల మర్మముల నెరింగి, వణకుట నొప్పివచ్చుట గరిగరిక
విడుచుట కలహియగుట చింతనొందుట దైన్యము నొందుట దుఃఖి
యగుట వోర్పుల పోగలుట వున్నచోట కెలసుట ఆత్మ మరచుట
నిరాహారియగుట క్రాగుట మౌనంబు దాల్చుట ఆరజీవం తొలగుట
పంచత్వమనంబరిగిన షోడశావస్థల భేదంబులెరింగి, అంగుష్టం అర
కాలు మడిమెమోకాలు జిహ్వా ఉరం నాభి కుక్షి కుచవక్ష గళ అధర
కపోల నేత్ర ఫాల మస్తకంబులను షోడశకలాస్థాన మర్మంబుల దెలిసి,
వెలిదంమి కలువ విరిశము మామిడి జాజి పొన్న పొగడ అశోకము
విరువాజి మల్లె మొల్ల గేదంగి వావిలి కలువ సురపొన్న కదళికాపుష్పం

రాయవాచకము

బులను షోడశ బాణంబుల నెరింగి, చిగురు విల్లు చెరుకువిల్లు తీగెవిల్లు పూవిల్లు నాల్గువిధంబుల విండ్లనుదెలియుటయు తేటినారి కురివేలునారి చిగురునారి తీగెనారి యనంబరిగిన నాలుగు విధంబుల నారులను నాలుగు విండ్లను ఎక్కఁబెట్టి షోడశ బాణములున్ను షోడశ కళాస్థానంబుల గురిజేశి యేయుమరునకు లోనుగాక, చౌషష్టి విద్యాప్రవీణుల అరశి రఁజీంపుచు, దుష్టజననిగ్రహంబును శిష్టజన పరిపాలనంబును జేయవలయు' ఇంకా రాజనీతులు అనేకములు గలవు అందున కించిత్ విన్నపం జేసితిమి." అని అప్పాజి అయ్యమరసు కొండమరసు బాచరసు మొదలయిన వారు విన్నపం జేశినందులకు, కృష్ణరాయలవారు వార్లంజూచి "మీకు భూత భవిష్యద్వర్తమానములున్ను దూరదృష్టి కార్యములున్ను ఆగత అనాగతములున్ను తెలిసినవారలు గనుక రాజనీతులన్నిన్ని కరతలామలకముగా పలికితిరి. భ్రమరము వాయువుచేత పువ్వులవాసన నెరింగినట్లు భ్రమరకీట న్యాయముగా నన్ను నగరికి ఆదాయమున్ను అయ్యేటందులకు యేరీతు"నని అడిగినందులకు సామాజికులు "ధర్మం తప్పక నడిస్తే నెలమూడు వానలున్ను గురుసును. భూమిన్ని బహువుగా ఫలించును. నగరివారు నాయము తప్పక కలిగిన ఆప్పనం తీస్తేను నగరివారికి అధిక శ్రేయస్సున్ను గలుగును. అందు నుంచి బొక్కసభాండారములకు రొక్క రూపాయిలు బహువుగా వచ్చును," అని రాజనీతి చెప్పినందులకు — పద్యం

న్యాయము ప్రజపెక్కవకు ము
పాయము ప్రజకలిమి సిరికుపాయం బగుటన్
న్యాయము భండారము నర
నాయకులకును నండు కీర్తి నారాయణుఁడా.

అని నీతి చదివి వినిపించి సాధువులైన వార్లకున్ను, సాధు జంతువులకున్ను, బాధజేశేవారిని శిక్షింపక పరాకు జేస్తేను రాజధర్మత్వమున్ను,

ఐశ్వర్యమున్న, జేశిన పుణ్యమున్న క్షీణమైపోవు నని సిద్ధాంతం. ఇది గాక ద్వాపరయుగమందు కలియుగాదిని పరీక్షిత్తు మహారాజు రాజ్యాభిషిక్తుండై మీవలెనే ధర్మశాస్త్రములున్న, కృతయుగమందు నాలుగు పాదములున్న, త్రేతాయుగమందు మూడు పాదములున్న, ద్వాపర యుగమందు రెండు పాదములున్న, కలియుగమందు వొక్క పాదము కనక ధర్మదేవత ధేన్వాకారమై ధర్మరాజు ధర్మపరిపాలనము శేయంగా యిన్నాళ్ళు సుఖాన వుంటిమి; యిప్పుడు కలి ప్రవేశమాయెను. మూడు పాదాలు అధర్మమున్న, వొక్క పాదం ధర్మము గనుక కాలు నిలువరాదని వొక పాదం నేలమోపలేక దుఃఖాక్రాంతయై యుండగా, పరీక్షిత్తు మహారాజు నగరశోధనకు ఏకదేశాన బయలుదేరి రాగా ధేను వును గని కాలు నిలువలేక కన్నీరు తోడట్టు చింతింపుతావుండగా జూచి, సాధువులైన వార్లను యెవరు బాధజేశిరో అని రాజు కామధేను వును అడిగినందులకు — "నీవు నన్నడుగ కారణమేమి? నిన్నుండి అయ్యే ప్రయోజనము లేమియున్నది?" అని మందలించినందులకు "మీనిమిత్యముగా అడిగినానింతే గాని వూరకే అడిగినవాడను గాను" అనిపలుకరించగా," మమ్మునుంచి నీకు అయ్యే ప్రయోజనమున్న శేయస్సును పరామర్శించక వున్నట్టయితే హానికద్దా" యని అడుగగాను, అప్పుడు పరీక్షిత్తు చెప్పిన పద్యం.

క సాధువులగు జంతువులకు
బాధలు కల్పించు ఖలుల భంజింపని రా
జాధమ మాయుస్స్వర్గ
శ్రీధనములు విడచిపోవు సిద్ధము తల్లీ.

అను నీతి చదివి తాను అర్జున పౌత్రుడు, అభిమన్యు పుత్రుండు, పరీక్షిత్తుండనువాడను అభిధానం చెప్పగా అప్పుడు కామధేనువు తాను ధర్మ

రాయవాచకము

దేవతను అని తన నిజ స్వరూపము కనిపించి నీ యాజ్ఞతో సకలమైన వానున్ను నడుచుకోవలెను. కలి దోషంబు తన్ను బొరయకుండా నీవు రాజ్యముచేసే దినాలున్ను నాలుగు పాదములతోడట్టు సంచరించేటందుకు ధర్మం పరిపాలనం శేయవలెను. అని ఆశీర్వాదముజేశి అంతర్ధానము బొందె. గనుక ఆ పరీక్షిత్తు కలి దోషమునకు వుండతగిన స్థలములున్ను వుండేటందుకు నియమముజేశి రామరాజ్యమువలెను ప్రజలకు మృత్యుపు వలన తస్కరుల వలన అనావృష్టి దోషమునకు భయము లేకుండా ధన ధాన్యముల పరిమితముగా కట్టడి శేయించి సమర్థులై శతాయుపు పరిపూర్ణులయి సుఖాన వుండిరి. గనక ఆ రీతివలెను స్వామి వారున్ను ధర్మపరిపాలనం జేసుక రాజ్యం యేలవలెనని తెలిపినారు, గనక ఆ నీతులంతా అప్పాజి మొదలయిన వారలచేత లెస్సగా విని రాయలవారు యీ వరకున్ను ఖోశ్వర నాయకుడున్ను, నరసింహ్మ నాయకుడున్ను, వీరనృసింహ్మ రాయలవారు రాజ్యపరిపాలనం గావించి నారు. గనక యిప్పుడు ఆ రాజ్యములున్ను, దుర్గములున్ను దేశములున్ను, కోటకొత్తళములున్ను, విష్ణు స్థలములున్ను, పుణ్యభూములున్ను, సామంత సరదు రాజ్యములున్ను, జూచిరావలెనని పలకరించి నందులకు స్వామివారు ఆనతిచ్చిన కార్యం.

ఉచితమేసరి, పెద్దలు వేలిన రాజ్యములు తొక్కి చూడవలెను. ఉన్న తావున్నె యున్నట్లయితె యే కార్యమున్ను తెలియదు. అటు గనక రాజ్యములోగల ప్రజలున్ను స్వామివారిని పొడగనవలెను. శత్రుజనులకున్ను, సామంతరాజులకున్ను, పరభీకరమగునట్టుగాను

లోక వార్తలు తెచ్చుటకు వేగర్ల నియమించుట

చతురంగబలములతోడట్టు అష్టదిక్కులున్ను తొక్కిజూచి కీర్తి వెలయ జేసి రావలెను. అని విన్నపం జేసినారు గనక కృష్ణరాయలనారు ఆనందముబొంది భూవిస్తారమున్ను రాజ్యములున్ను జూడవలెను అని

నిశ్చయించి మునుకలుగా చారులవలన ఆ యా దేశములున్ను, ఆ యా దిక్కులనుండే దొరలు, మన్నెరికముల నడతలున్ను, వారివారి కలిమి బలములున్ను, గ్రామాదులున్ను, పల్లె, పట్టములున్ను, పండిత పామర జనులు ఆడుకొనే వార్తలున్ను, కోటకొత్తళముల యందలి నడవడికెలు తెలిసి నానాటి ప్రవర్తకములున్ను గోప్యముగా వచ్చి పలక రించేటట్టుగా, కాలు వేగం గలిగి బుద్ధివిచక్షణులై బహుభాషాంతర ములు దెలిసి బహురూపములుగానున్ను సంచరించి అంతరంగ వార్త లరసి వచ్చేటట్టుగా విజయాపుర, అహముదానగరం, బెడదకోట, రాజ మహేంద్రం, ఆరంగం, చెన్నపట్టం, శ్రీరంగపట్టం, చదరంగపట్టం, శ్రీరంగం, మధుర, రామేశ్వరం, పుమ్మిత్తూరు, శివసముద్రం, పెను కొండ, గోలకొండ, గుర్రంకొండ, మేల్నాడు, మొరసునాడు, ఘట్టం శీమ, అరవరాజ్యం, మళయాళం, కొచ్చి, కొంకణం, కేరళం, విరాట పురం, వరాటదేశం, మగధ దేశం, మత్స్యదేశం, విదర్భదేశం, కాం భోజ నగరం, కాశ్మీరఖండం, ఢిల్లీ నగరం, ఇవి మొదలయిన తావుల కున్ను, తులువ హైమ మొదలయిన దక్షిణ రాజ్యములకున్ను, చంద్ర గిరి, గండికోట, కడప, నంద్యాల, బెల్లంకొండ, రాచూరు, ముదు గల్లు, నిడిగల్లు, మైసూరు, మొదలయిన స్థలములకున్ను వేగుర్లున్ను నియమించి అంపించి పట్టణముల సంచరించంగా అహంకరించినారనిన్ని పరులత్రోవ పోయినారని వినినానున్ను వారిని ఆజ్ఞశేయమని కట్టడ చేసినారమని మీరందరున్ను నగరి ఆజ్ఞ మీరక నడచుకొమ్మని ఆనతిచ్చి నారు.

కృష్ణరాయని నిత్యకృత్య వివరణము

కనుక ఆవి మొదలు సమమైన వార్లున్ను భయస్థులై పట్టములో నున్న. వీధులయందున్ను, మార్గములయందున్ను యెవరు యెదురు తాకినా యేమని తలంచేవారు లేక సుఖముగా సంసారము జేసే రీతికి నడి పించి రాయలవారు నిత్యకృత్యములున్ను రాత్రి కొలువుతీరిన తర్వాత

రాయవాచకము

నగరు శోధనకు విచ్చేసి సకల కార్యములున్న తెలుసుక, అరుణోదయా నికి నగరికి వచ్చి కొంతతడవు పవ్వళించి యుదయాననేలేచి దంతధావన, ముఖమజ్జన, నామ తీర్థపు కొలువుజేసుకొని పెద్దకొలువునకు వచ్చి తాము రాత్రి నగరు శోధనకు బయలమెరశినవేళ గనుకొన్న కార్యములు విన్న కార్యములన్నియు మనస్సుకు దెచ్చుకొని, తలారి జంగయ్యను జూచి రాత్రి పట్టణులోని ప్రవర్తమానములేమి అని అడుగగా సకల కార్యము లున్న విన్నపం జేసును గనక తాము జూచినందులకును సమరసముగా వున్నట్టాయన విని వూరకేవుందురు. సడచిన కార్యములలో బలదుర్బల ములు తెలుపకపోతే యీ పాళ్యాన యిటువంటి వీధిని యీయీశ్రేణిలో ఇంన్నో యింటివద్ద రాత్రి నడచిన న్యాయములు తెలిసినవాడవుగావు నిన్నన నేరములేమి నీవు తలారికం జేసేదిన్న మేము రాజ్యపరిపాలనం జేశేదిన్న లెస్సాయనని ఆగ్రహపడగా తలారి భీతిజెంద తాను రాత్రి పగలు నిద్రాహారములేక వీధులను మనుష్యుల నుంచుక ఖణేఖణే నడుచు వార్తలు పరామర్శించి రమ్మని భద్రపరచి రాయలవారికి యెవ్వరు మరుగుపడ విన్నవించినారో అని పరామర్శించగా రాయలవారు నగరు శోధనకు వెళ్ళి పరామర్శించగా కన్న కార్యమింతేగాని విన్న కార్యము గాదు అని యెంచి ఆచారభ్యం పట్టములో కాపలికట్ల వారితోను జతన ముగా కాచి నడచు కార్యములు పచ్చి తెలుపుమని దిట్టపరచి రాయలదేవుని వారు రాత్రి నగరుశోధనకు వెళ్ళుదునని వీవ్వరిని అడుగక వీధులలో దుడుకులు రానియ్యక హెచ్చరికతో నుండుమని పలికి తానున్న తనకు ఆప్తులయిన వార్లున్న తన్ను కొలిచిన వార్ల తోడట్టు రాయలదేవుని వారు కొలువుదీరి నగరిలోపలికి పోయిన ఖణమే హజారమువద్ద కాచి వుండి నగరు బీగముద్రలయిన రెండు ఘడియలకు రాయలవారు లీలావ తారముగా బయలుదేరే జాడజూచి కనుపించుకోగా, అంతటంతట హెచ్చరికగా రాగా రాయలదేవుని వారు జూచి తలారి జంగయ్యను బిలిచి "మేము నిత్యకృత్యమున్న నగరు శోధనకు బయలుమెరశి పత్తము నీవున్న నీతిగలవారున్న దూరాన కనుపట్టక రమ్మని" ఆవ

తిచ్చినారు గనక తలారి జంగయ్య ఆదారభ్యం భయము గలిగి రాయలవారు నగరు శోధనజేశి తిరుగా నగరు ప్రవేశం అయ్యేవరకున్ను వీధివీధుల వెంబడినే తిరిగి మరిగి తన విడిది కొంపకు పోవును. యీ వర్తమానములు అప్పాజిగారు మొదలైన సామాజికులు విన్నవార్లయి వారు వారు ఆలోచనాపరులై తమ తమ యిండ్లలోను రాత్రిపగళ్ళు మాట పలుకులాడుకొనేటప్పుడు యీది హెచ్చరికలు గలిగి ఆప్తాలోచనలు నడుపుతావుందురు. యీరీతిని వుండగా కృష్ణరాయలవారు నిత్యకృత్యమున్ను ప్రాతఃకాలమందు పద్యనీతిచదువమని వింట్టావుందురు. గనుక వఖనాడు పద్యనీతి చంద్రయ్య తనకు రాకూడక తన కుమారుని నగరికి అంపగా ఆయన వచ్చి సంజయనీతి, విదురనీతి, చాణుక్యనీతి, భర్తృహరి నీతిశతకము, ఇవి మొదలయిన నీతి చదివినాడు. గనక వఖపద్యమైనా తప్పక చదవగా రాయలవారు సావధానచిత్తులై వినేయెడల పద్యశతకమున వఖ నీతి పద్యము.

క. బలవర్గము సామంతుల
బలమున కగ్గలముగల నృపాలున కొదవే
బలిమె పెబన్నృపతి కాజ్ఞా
బలనంపద కెంత దవ్వు బద్దె నరేంద్రా.

అని నీతి పద్యము చదువగా రాయలవారు ఆ పద్యము ఇనుమారు ముమ్మారు చదువమని మనస్సునకు తెచ్చుక వఖనాడు కొలువులోపలను కరణీకుల పిలువనంపి వారలతోను కర్నాటక సింహాసనమునకు ఎన్ని లక్షల రాజ్యములు ? ఆ రాజ్యములో గిరిదుర్గ, స్థలదుర్గ, వనదుర్గ, జలదుర్గములు యెన్ని ? కోటలు యెన్ని ? నగరములు గ్రామభూములు యెన్ని ? యేయేదుర్గాలకు యెంత నగరి బొక్కసాన వుండె? కొక్కరూపాయలకున్ను, నవరత్న భూషణములకున్ను: స్థాపించివుంచిన నిక్షేపములకున్ను, శీమమణియగార్లమీద చెల్లునిలువకున్ను, నగరికై జీతం, యేనుగ, గుర్రం, పరిజనాలకున్ను, వివరముగా లెక్కవాసి

రాయవాచకము

తెచ్చి చదువమని తొంమ్మిది నంప్రతులనున్న పిలుపించి ఆనతిచ్చిరి, గనక చిన్నభండారం అల్లాలనాథుండు విన్నపం జేశినది. "యీ వరకున్న వీర నృసింహరాయలవారు లెఖ్క-పఖ్క-లు అడిగి పరామరిశించిన వారు కారు. ఇప్పుడు స్వామివారు లెఖ్క-లు పరామరిక జేస్తున్నారు గనక యేయే లెఖ్క-లు విన్నపం కాయమన్నారో ఆయా లెఖ్క-లు

కోశాది వివరణము

శేకరించి వ్రాసి నేట మర్నాటను అన్నియు విన్నపం జేశేమని లెఖ్క-పఖ్క-లు జాగ్రత్తగా రేయుపగలు వ్రాసి శేకరించి ఆ మఱునాడు లెఖ్క-విన్నపం జేశినది. విద్యారణ్యస్వాములవారు యీ పట్టం గాపించే టప్పుడు సింహాసనస్థునికి నిక్షేపించినది తొంబై తొమ్మిది కోట్లు యాబై యారు లక్షల ద్రవ్యంగాక భూషణములు నాలుగు కోట్లున్న, నవరత్న ముల ఆరు కోట్లున్న, వున్నది. అవిగాక యీ వరకున్న సింహాస నస్థులు సింహాసనమున్న నడుపుకొని శెలవు శిద్ధాయాలు పోగా బొక్క-సాన వుంచినది పందొమ్మిది కోట్ల యాబై యారు లక్షలద్రవ్యం. ఇదిగాక కర్ణాటక రాజ్యం పదికోట్లు యెనబై నాలుగు లక్షలున్న, దేవాదాయం, బ్రహ్మదాయం, సర్వమాన్యం, మఠపరములకు అరవై లక్షలు పోగా నిలిచినది పదికోట్లున్న, ఇరవై నాలుగు లక్షల రాజ్యాన జీరాసంజ్ఞోక గుర్రములకు, రోజు గుర్రం వొఖ్క-ంటికి నూరేశి ఘొట్ల లెక్క- గుర్రములు వెయ్యింటికి లక్ష ఘట్ల వంతున గుర్రాలు యిరువై నాలుగు వేలింటికి, యిరువై నాలుగు లక్షలున్న, యేనుగ వఖ్క-ంటికి రోజు వెయ్యేశిఘొట్ల లెక్క-, యేనుగలు నూట యిరువైయింటికి పంద్రెండు లక్షలకున్న యేనుగలు వెయ్యిన్నేనూర్రు. బంటు ఒక్క-ం టికి నెలకు ఘట్టి రెండేశి వరాలలెక్క-, బంట్లు వెయ్యింటికి రెండు వేల వంతున రెండులక్షల బంట్లకు రోజు నాలుగు లక్షలున్న, యీ లెక్క-ప్రకారాన అమరనాయకం, గుర్రాలు వీనుగలున్న, పంద్రెండు వేలున్న, కాల్బలములు రెండు లక్షలున్న, ఇందుకు రోజుకున్న

ఆయకం, ఆదవని, చెయ్యేటి దుర్గం, గుత్తి, గండికోట, చంద్రగిరి, గుర్రం కొండ, మద్దూరు, సోమగిరి, త్రిశిరపురం, కున్నత్తూరు, పెను కొండ, ముస్తి దులయిన దుర్గములున్న, నంద్యాల, శ్రీరంగపట్టం, వుమ్మత్తూరు, దళనాయకుల కోట్లావల్లంకోట, మధుర, పాళ్యం కోట, దిండికల్లు మొదలైన సత్యవేడు, కొట్టికల్లు, డంకినీకోట, నారణవనం మొదలైన వనదుర్గములు దేశములు గల రాజ్యమున్న యేలుకొని కొలుస్తావున్నారు. లెఖ్ఖ క్రమానికి శీమలు కొని యేనుగు, గుర్రములు, బంటు బయదలు, ఆబద్ధతికి కొలువక వున్నారు. గనక చిత్తానకు తే నవధరించేటట్టు శాయవలెను. అని విన్నపం శాయంగా రాయలవారు కరణాలతోను అమరనాయకానకు నగరికవిలె కావలిప్రకారానకు యేనుగు, గుర్రంబంటు బయదలకు వివరముగా లెఖ్ఖ వ్రాసితెమ్మని ఆనతిచ్చిన తర్వాత నగరికైజీతం, యేనుగు, గుర్రం, రాణువకు లెఖ్ఖ యేమిన్న చదువలే దని మనస్సున యెంచి అప్పాజి అయ్యమరసు మొదలైన వారిని జూచి సుందర నడిపించతగ్గ కార్యములకు ఆలోచన యేమని ఆడిగినందులకు, అందరున్న వూరకే వుండగా సాళువ తిమ్మరసు గారు ఆలోచనపరుడై యేమిన్న పలకరించక స్వామివారు చిత్తానకు వరిపోయినట్టు నడిపింతామని సంబుద్ధిగా విన్నపంజేశినాడు గనక రాయలవారు తమచిత్తాన సింహాసన పరభారమునకు కర్తల జేసినమాత్రం ఇంతే గాని సకల ప్రపంచమున్న సామాజికులు ముఖాంతరముగానే నడుస్తా వున్నది తమమాట పలుకులు యెవ్వరు వినేరు అధికారతరుణమందు స్వాతంత్ర్యముగా నడిపిస్తే మంత్రభిన్నమై కార్యములు కొనసాగదు. కాబట్టి వాకిటి పిన్న పెద్దలు తమరయ్యే తెలుసుకొని ఒక కార్యం నడిపిస్తే అప్పుడు తమకు స్వతంత్రముగా నడుచును. అనుచు, మనస్సున దూరయోచన యెంచి ఒకనాటి రాత్రి నగరు శోధనకు బయలుదేరినట్టు నగరు వెడలి పట్టానకు రెండామడదూరాన ఉత్తరపుదిక్కున వొక దేవళము

రాయవాచకము

కృష్ణరాయలు పట్టణ శోధనకుంబోవుట

ఉండగా అక్కడికిపోయి నిలిచి నంబివాణ్ని నీళ్ళు తెమ్మని దంతధావన ముఖమజ్జన నామతీర్థమై స్వామి నివేదనమైన ప్రసాద పఱ్యారములు తెప్పించుక ఆరగించి కూర్చుండగా అంతట పట్టంలో యెప్పటివలెనే సాళువ తిమ్మరసుగారు నగరికి వచ్చి రాయలవారు పుష్పోదయమైనారో అని పరామరశించగా అచ్చట కాచియుండే దాదులు హెగ్గడికత్యలు బోన కత్తెలు అణ్ణగర్లు నిన్న రాత్రి రాయలవారు నగర శోధనకు పోయినట్టే యింకా రాలేదు అని పలికినారు. గనక వారలతోను యికను యెవరు వచ్చి అడిగినా గాని రాయలవారు శిరోభారమై ఇంకా పుష్పోదయం కాయలేదు అని చెప్పేటట్టు నియమించి హజారముఖానకు వచ్చి కూర్చుండి గూఢచారులను అష్టదిక్కుల మార్గములనున్ను పరిశోధించి యేకాంతముగ వచ్చి పలుకరించమని అంపగా, ఆచారులు యెనిమిది దిక్కులకున్ను బోయి విచారించిరి గనక వారిలో పరిశోధకుండైన గూఢచారుడు వచ్చి సాళువ తిమ్మరుసుగారితో పట్టానకు రెండామడ దూరానకు ఉత్తరముగాను పళ్ళికొండరంగనాథస్వామి సన్నిధికి ఏకాంతముగా విచ్చేసి కూచుండుక పట్టణము దిక్కు ముఖము చూస్తావున్నారని రహస్యముగా పిలువగా అప్పాజి దొరమన్నీలకు, అమరనాయకుల కందరికిన్ని రాయలవారు వేటబోవుతావున్నారు మీ స్తోమముల తోడట్టు శీఘ్ర గతిగా రమ్మని అందరికి చీట్లువ్రాయించి అంపించి తాము మునకలుగా తరలిబోయినారు గనక పట్టణములోగల రౌతులు, మా వుత్తలు, బంట్లు, పరివారములున్ను, దొరలు మన్నెరికములున్ను అందరున్ను ఆ క్షణమే కదిలి పోఇనారు. అందుకు మునుకలుగా తిమ్మరసయ్యగారు కూడాను విల్లుబెట్టు మేరకు అందలముడిగ్గి బంటు బయదలన్ను, యేనుగ గుర్రములనున్ను, బారుదీరివుండేటట్టు కట్టడజేశి మితపరిజనము తోడట్టు కొంత దూరముబోయి అచ్చట అందరినిన్ని నిలువమని యేకదేశాన తాము వక్కరే కోట వెలపట వొంటిగా పోగా రాయలవారు తిమ్మరసయ్య వచ్చేదిగని పచ్చడము నిండారుగాగప్పుకొని నిద్రపోయ్యేరీతిగా వుండగా

రాయవాచకము

అప్పాజి రాయలవారి వద్ద చేతులు కట్టుకొని నిలుచుండి పుండగా కొంత శేపునకు కనుపించుకోక ఆ తర్వాత రాయలవారు నిదుర మేలుగాంచిన రీతిగా లేచి అప్పాజిని జూచినవారై మీరు యిచ్చటికి యేల వస్తిరి అని అడుగగా తిమ్మరసయ్యఅడ్డబడివిన్నపంజేశినది-స్వామివారు నిన్నరాత్రి నగరు శోధనకు బయలుమెరిసినట్టే యిచ్చటికి విచ్చేశిన మార్గము తెలియక యథావత్తుగానే నగరికిపోయి పుష్పోదయమైనారో అని అడుగగ హెగ్గడి

తిమ్మరుసు రాయలవారిని మందలించుట

కత్తెలున్ను అణ్ణగళులున్ను రాయలవారు నగరు శోధనకు పోయి నట్టే వచ్చినవారు గారని చెప్పగా మనస్సుకు చాలా విచారమై ఆయా దిక్కులకు చారుల నంపగా అచ్చట విచ్చేశి వున్నారని చెప్పగా విని యీ వార్త ప్రకటించరాదు అని మనసున యెంచి రాయలయారు వేట మార్గముగా సాగిపోయినారు గనక దొరమన్నీల అందరిన్ని తమతమ స్తోమములతోడట్టు శీఘ్రగతిగా సాగి రమ్మని చీట్లు అంపించి వద్దనున్న వారితోను రాయలవారు వేటమార్గముగా సాగిపోయ్యేటప్పుడు రమ్మని ఆనతిచ్చి అంపినారు గనక పోవలశివున్నది అని వార్లతో మందలించి కదలి వస్తిని. స్వామివారు యీ రీతిని రావచ్చునా? యీ వార్తలు లోకులకు తెలిసితేను పట్టమున్ను కోలుపోపును. దునేదారులు విన్నాన్ను అపకీర్తి, గనక యింతటి కార్యము జేశేది అనుచితము. స్వామివారి చిత్తాన యింత కార్యమెంచి రావచ్చునా అని నీతి మార్గముగా నున్ను భయోత్పాతములుగనున్ను తెలిపినందులకు రాయలవారు, "సింహాసన పరభారకం వహించే మీవంటి పెద్దలువుండగా అట్టి కార్యములు యేల వచ్చిని మీరు తృణాన్ని బట్టితే మేరువు కాయగలరు. ఆ మేరువునే తృణముగా నడిపించగలరు. ఆ ఘటనఘటనా సామర్థ్యములు మీకే గలవు", అని వ్యంగ్యోక్తులుగా ఆనతిచ్చినందులకు సాళువతిమ్మరసయ్య పలికినది, "ఆరీతే అవును. అవి యేమియంచేను స్వామివారు సకల కార్య భారములున్ను మామీద పూనికె జేసి నడిపించంగా ఆరీతున

నడుస్తా వున్నది. చిత్తానకు రాకుంటే మేమనగా తృణమాత్రం. తృణ గ్రాహి యయిన యింద్రనీలము ఖ్యాతిబొందును. తృణమని యెంచి గ్రహించక వున్నట్టాయెనా జాతి నీలము గాదని వెల తరుగును. అటు గనక యేలిన స్వామివారి ప్రతాపమువల్ల నేగదా కొలిచినవారు ఘనమౌట కొలిచినవార్లను ఘనముగా నడపగానే యేలినవారికి కీర్తి ఖ్యాతులు గలుగుట," అని ద్వంద్వార్థముగా విన్నపముచేశి పట్టానకు విచ్చేయుడా అని తెలిపినందులకు రాయలవారు తన ధోరతన మేమి అనంగా యేండి తన అంక్కవంక్కలకు యెవరు వచ్చేరు, రాని వారిని మేము యేమి జెప్పేము, దండించనర్హులముగాము దండనాయకత్వం లేనివారికి ధరణి యేలేదెట్లు, ధర్మపరిపాలనం చేసేదేరీతు, దుష్టనిగ్రహం శిష్టపరిపాల నం శేయవలెనని చెప్పి తిరుగా అందుకు ప్రతిచింత కట్టివచ్చేము లేనప్ప టికి రాకూడదని నాలుగారు ఘడియలు ఆలోచనశేయగా, సాళువ తిమ్మర సయ్య స్వామివారు ఆసతిచ్చిన యంతమట్టున్ను యథార్థమున్ను కార్య సరవిన్ని అవును. అందులకు యిది బుద్ధియని ఆనతిచ్చినట్టయితే స్వామి వారి ప్రతాపమువల్ల అన్ని కార్యములున్ను అమరిక అయ్యాని. అని తెలిపినందులకు రాయల దేవుని వారు తంమున స్వతంత్రులు తెచ్చిరిగా ఆ రీతున్నే నడీపించుడా అని ఆనతిచ్చి యిన్నాళ్ళున్ను నీతిపద్యము వింటము వఖనాటియండ్డున విశేషమైన బుద్ధిమార్గములుగా వఖ నీతి పద్యము వింటిమి గనుక అది మొదలుగా ఆ రీతున నడిపించుకోవలెనని బుద్ధిబొడమి సామంత బలముకన్నా అధికమైన బలాల సంతరించి తురకలమట్టుబెట్టవలెననియెంచినారము. యిందుకు యేమంటేకై జీతము లేఖ యే కార్యములున్ను కొనసాగదు గనక యిప్పుడు కైజీతము, యేనుగు, గుర్రము, బంటు, బయదలు సహితముగా గట్టి ఆముస్తీదు తోడట్టు పట్టప్రవేశం గావలెనని ఆనతిచ్చినారు, గనుక సాళువ తిమ్మర సయ్య యీ కార్యానకు స్వామివారు యీరీతునరావచ్చునా యీ క్షణాన్నె దేవర వారి చిత్తానకు వచ్చేటట్టు యేనుగు గుర్రాలు బంట్లునందరినిన్ని పంతరించేము. మరి వెనుకమ చతురంగ బలములతోడట్టు పట్టానకు

విజయం శేయండా అని విన్నపం జేశినందులకు యీ క్షణాన్నె నగరికి యేనుగ గుర్రము బంటు సహితముగా అమరికజేసేను, అని విన్నపము జేశి తోడుతోనే దొరమన్నెవార్లను అమరనాయకంవార్లను రవుతు రాణువును డెభ్భై రెండు వినియోగాల వారున్ను కొలువునకు రమ్మని కండాచారం కరణాలపిలిపించి వారితోను సింహ్మాసనాన అమరనాయకం యేను గులెన్ని, గుర్రాలెన్ని, కాల్బలమెంత అని అడిగినందులకు గణికులు పలుకరించిన వివరం.

రాయల సేన వివరణము

గుర్రాలు యిరువై నాలుగు వేలు, యేనుగ ఘట్టాలు నూట యిరువై, కాల్బలము రెండు లక్షలు. ఇందులకుస్థితి నెలవొఖంటికి నలభై లక్షలు వంతున సంవత్సరానికి నాలుగుకోట్లు యెనభై లక్షలకు అమరనాయకానకు శీమలు ఏలుచున్నారు. అని గణికులు విన్నపంచేశినందులకు వారలతోను రాయలవారు అమరం యేనుగు గుర్రాలకున్ను, బంట్లకున్ను, నేడు నాలుగారు ఘడియలలోగా గణుతిబెట్టి గణుతికి లేనియేనుగు, గుర్రాలు, కాల్బలమునకున్ను వీరనరసింహ్మరాయలవారు యేలుకొన్న దారభ్యం యీ వరకున్ను పది సంవత్సరాలాయెను గనక వారివారిమీది రొక్క నిలువలు లెఖ్ఖజూచి తోడుతోనె నిలువదూకలు హరువుశాయమని నిరుత్తరువుగా ఆనతిచ్చిరి గనక అదే రీతికి కరణాలు వెలపటికి వచ్చి గుర్రం రాణువ, గణుతిపెట్టంగా వఖటికి నగమున్ను నాలుగింటికి వఖ పాలున్ను గణుతికి తక్కువబడె గనక అమరగార్లమీది నిలువ రొఖ్ఖమునకు ఆక్షణమందేవొప్పుజెప్పమనగా వార్లుబహుదినాలనుంచిన్ని ప్రఖ్యాతిగా తిన్నవారు కాబట్టి తమమీది నేరం తప్పిపోతే చాలునని తమమీది మోపాది అయిన రొక్కానకు యియ్యవెరవు లేదుగనక శీమల యెప్పటివలెనే నడిపితేను యిప్పుడు పుండే యేనుగ గుర్రాలను నగరికి వెలకట్టి యిచ్చి ఆపిమ్మట తాము సంతరించుకొనేము, అని విన్నపం శేయగా మంచిదే యని అమరగార్లమీది నిలువలకు యేనుగ గుర్రాలను

రాయవాచకము

వెలకట్టుకోగా యేనుగలున్న పండ్రెండు వేల గుర్రాలున్న లక్షబంట్లయేలే దొరలనున్న నగరికరబడి ఆయనుగనక ఆయేనుగ, గుర్రాలు, కాల్బలము రాయలవారి సముఖానకు తెచ్చివిడిచి చిత్తం వచ్చిన వారికి వెచ్చబెట్టండా యని విన్నపం జేయంగా రాయలవారు ఆశ్చర్యబడి అప్పాజిగారితో అఘటనఘటనాసామర్థ్యము మీకె కలదు అని ఉచిత సప్తాంగము, కుళ్లాయి, కబాయ, తాళి, చౌకట్లు, పీతాంబరం, గంధ కస్తూరి తాంబూలాదిగాయిచ్చి కైజీతం యేనుగలకు తుఱువమూవటీలున్న, కైజీతం గుర్రాలకు కబ్బిలిరౌతులున్న, మొరస రౌతులున్న, తుఱువర్తునున్న యేలికబంట్లను వ్రాయించి ఆపిమ్మటను రాయలవారు బంగారు చౌడోలుముస్తీపు అయిన మస్తి మదహస్తియనే యేనుగను ఎక్కుకొని సాళువతిమ్మరసయ్యను తమవెనుకనుకూర్చుండమనిచతురంగ బలముతోడట్టు విద్యానగరపట్టం ప్రవేశమై తర్వాత అప్పాజి తిమ్మరసు మొదలైన వార్లను యిండ్లకుపంపించి తమ ఆప్తులతోను అప్పాజి సాళువ తిమ్మరసయ్యలవలె నియ్యోగులుకద్దా అటువంటి నియ్యోగులు వుండగా వఱునాటనే కైజీతం కట్టవలెననిన్ని, లేకుంటే పట్టానకు రామనిన్ని దుష్కరవచనంగా పలకరించినందుకు తాలిమి గలిగి ఆ తీరున్నె అమరిక జేశేను, అని యేనూరుయేనుగలున్న, పండ్రెండువేల గుర్రాలున్న, లక్ష మనిషి బంట్లనున్న, నిమిషమాత్రాన సముఖానకు రప్పించి చిత్తం వచ్చిన వారికి శెలవు శాయమనగా, చూచి ఆశ్చర్యబడి ముందర తుర కాణ్యం మేద కార్యం శేశేవారమై కర్నాటక రౌతుల మూవుతుల పంతరించవలెనని దృష్టిచేత కబ్బిలిరౌతులకున్న, తుఱువరౌతులకున్న, మొరస రౌతులకున్న, పండ్రెండు వేల గుర్రాలకున్న, యేలికబంట్లగా వ్రాయిస్తిమి అని మాటిమాటికి కొనియాడుతా పలకరించి మరి వెనక గుర్రాలు పండ్రెండు వేలున్న, యేనుగలు యేనూరు, రౌతులు మావటీలు వెచ్చబెట్టి ఆయా గుర్రాల రౌతులకు మావటీలకున్న పంబళం పారికెలు కట్టడజేశి ఆయాలాయం గుర్రాలకు కడ్డికవళములు పరామరశించేటట్టు నలుగురు పారుబత్యగార్లను ఆరుగురు కరణాలనున్న పదా

రుగురు అంగజాదులనున్న ఆరుగురు మిడుపు గొల్లలన్ను కట్టడజేశి, నానాటి చెల్లువెచ్చానకు బొక్కసాన యిమ్మనేటట్టుగా నిరుత్తరవుజేశి నల్లప్రజలు లక్షకున్న నెలనెలకు తప్పక సంబళం దిద్దుమని వొళి కర్ణికం యేర్పాటుజేశి మరివెనుక నేడుగదా దొరతనమున్ను ప్రభుత్వమున్ను యేర్పాటు ఆయను అని సంతసించి, మరిన్ని అమరగార్లకు యేనూరు యేనుగలు, పండ్రెండువేల గుర్రాలున్ను క్రయంగట్టి యిచ్చేటప్పుడు వళ్ళైనా అన్యాయమనకుండా వారువార్ల సమ్మతి మీదనే క్రయంగట్టి యిచ్చిరి గనక ఆ యేనుగుల క్రయం విన్నప్పటికిన్ని నగటున యేనుగ వొక్కంటికి ఆరేశివేల లెక్క యేనుగలు యిరువై యింటికిన్ని లక్ష యిరవై వేల వంతున యేనుగ ఘట్టముయాభై యింటికి ముప్పై లక్షలున్ను గుర్రాలక్రయం గుర్రంవళ్ళకంటికి యేనూరు వరాల వంతున గుర్రాలు వెయ్యింటికి రెండు లక్షల లెక్కను గుర్రాలు పండ్రెడు వేలకు యిరువై నాలుగు లక్షలున్ను, నిమిషమాత్రములోగా యేనుగ గుర్రాలవల్ల నగరికి ఆ యాభై నాలుగు లక్షలకు ఆదాయం జేసేను.

సాళువ తిమ్మరసు ప్రశంస

"అపూర్వమైనమనుష్యులు దొరికితేను సకలమున్ను సంతరించ్చవచ్చును." అని రాయలదేవుండు పలకరించగా అయ్య మరసుగారు విన్నపం జేశినది—"సింహాసనస్థునకు స్త్రీలున్ను రత్నములున్ను కలిగినది అయితే అంతకన్నా అధికం మహీపతుల కనగా- నీపతిద్యం.

క. పత్ని ధరిత్రియుఁ బురుషులె
రత్నము లెప్పుడుఁ బురంధ్రిరత్నములు శిలా
రత్నము లవనీపతులకుఁ
బత్నులె రత్నములు వగవ బద్దెనరేంద్రా.

అని అన్నాదు గనుక రాజులైన వారలు అనువైన పురుష రత్నాన్ని సంతరిస్తే ఆయనా నవరత్నములున్ను చతురంగ బలము

లనున్న సంతరించ్చగలడు. అటు గనక అప్పాజి సాధారణ నియ్యోగిగా యెంచవద్దు. ఆయన అసాధారణ నియ్యోగి. అఘటనఘటనా సామర్థ్యం ఆయనకే గలదు. అవి యేలాగంటేను— అందరున్న మనుష్యులు. అందరికిన్న అవయవాలు సరి. ఇందులో ఉత్తములు మధ్యములు అధములు అని యెరిగి యేర్పరచవలెను. అది యేలాగంటేను— గుణాధిక్యము వల్లను యెక్కువ. మరిన్న పంచలోహములున్న అన్నియు సరి. అందున బంగారు హెచ్చింది యేంది అంటే వొరియకకు రాంగా వన్నె హెచ్చించినట్లు గుణాధిక్యంవల్ల మనుష్యులలోనున్న అప్పాజిని అధికుడని యెరుగవలెను. ఆది యేలాగంటేను—

శ్లో. శతేషుజాయతే శూరః సహస్రేషుచ పండితః,
వక్తాశతసహస్రేషు దాతాభవతి నా నవ.

అనే నీతి ప్రకారానకు నూటికి వక బంటును వెయ్యింటికి వఖ పండితుడున్న లక్షకు వఖడు వక్తుండై సభాస్థలిని మాటపలుకులాడును. శీమలో వఖడు దాత అనేది కలండో లేడో అన్నట్టు వొఖరు గాక అందరికిన్న ఆగుణములు య్యాల వచ్చీని", అని అయ్య మఠసు విన్నపంజేసి ఆప్తాలోచనగా వార్త లాడుతా వుండగా విజయాపురాననుండి వేగర్లు వచ్చినారని మారీచి రామయ్య వచ్చి కృష్ణరాయలవారితోను విన్నపంజేశిన వివరం.

విజయాపుర వృత్తాంతము

విజయాపురానకు బోయిపట్టం వెళిపాళ్యములు, కోటకొత్తళములు, రవుతులు, మావుత్తులు, యేనుగ గుర్రాలు, కాల్బలం, అమరనాయకం వార్లను అందరినిన్న జూచి నగరివాకిటికిపోయి, దాదిమహలు ముందుగా ముందర దివాణంలో ముందర ఆయావజీర్లు దొరలు దొండో పండితులు మొదలయిన వారు నియ్యోగులు వారివద్ద కుతపనమలక వారి హేజీబులు ముకుంద పండితులు మొదలయినవారు కూర్చుండి

రాయవాచకము

ఆలోచన జేశినది:—కర్నాటకం సింహ్మాసనానకు నడవంగా కృష్ణరా యల వారిని అధిష్టాన కర్తల జేశిన దారభ్యం తురకల మీద కార్యం శాయవలెనని ఆలోచనజేశి అందుకైన యత్నములు శేస్తావున్నారు. అన్ని వివరాలకు విజయనగరాసనుండిన్ని కాకితములు వ్రాశివచ్చెను.

అశ్వపతి గజపతి నరపతుల తారతమ్యము

అశ్వపతి గజపతి నరపతులలో నరపతిసింహ్మాసనమే అధికము. కడమ రెండు సింహ్మాసనములున్ను వారి వెనకను అనిపిన్న పెద్దలు ఆలోచనగా చెప్పినందులకు గోలకొండ వారి ముద్దాపండితులు "సింహ్మాసనాలంచె మూడున్ను సరి. ఇందులో సింహ్మాసనాధిక్యములు కలవా" అని ఆగ్రహపడగా నిజాం రవుతులు మావుత్తులు లశికీరీతనాన సరిగదా ద్రవ్యసామగ్రియందు దుర్గముల యందు కొదవ; అట్టి పట్ల అధికమని జెప్పవలశిన కారణమెంద్ది. అన్నందులకు గోలకొండవారి ముద్దా పండితులు వ్యంగ్యోక్తముగా కాక యేమి మరేమి యిందులలో న్యూనాధిక్యములు యెంచ అవకాశమేమివున్నది? వొకరికొకరు వీకవాక్యముగా ఆడుకొన్నందులకు బాహా బలేంద్రునివారి బ్రంహ్మపంత్తులు వారలతోను యీమూడు సింహ్మాసనము లనగా బ్రంహ్మ విష్ణు మహేశ్వరుల అంశలుగా వుండును. అందున తారతమ్యములు యేరీతో ఆరీతు వలెనే అశ్వపతి గుర్రాలకున్ను, గజపతి యేనుగలకున్ను, నరపతి కర్నాటక సింహ్మాసనానకున్ను గనక నరపతియే హెచ్చు, అవి యేలా గంటేను — భగవద్వాక్యం 'నరాణాంచ నరాధిపం' అనే వచనము వల్లనున్ను ఆ రాజ్యములోను దేవాదాయం బ్రంహ్మదాయం పుణ్యతీర్థములు నదులు పుష్కరుణులు గలిగి వున్నది, ఇదిగాక విష్ణుప్రత్యక్షమై వెంకటాచలాన వున్నారు, ఆ రాజ్యములో వుండే స్వామికి కడమ రాజ్యములో పెద్దలు బుద్ధిశాలులు బ్రాంహ్మలు యతీశ్వరులు మఠాధిపతులు రాజులు మొదలైన వారలందరున్ను కానుక కష్ణములు కొంచు

రాయవాచకము

బోయి స్వామికి సమర్పించి వస్తావున్నారు గనక కర్నాటకం సింహ్మ సనాధిపతులు పుణ్యశ్లోకులు, ఆ పిమ్మట గజపతి సింహ్మాసనమండ్డు జగన్నాయకులు వేంచేశి వున్నారు గనక రెండోపర్యాయము అశ్వపతి వారున్ను గంగాతీరాన విశ్వనాథుల రాజ్యములో వున్నారు, వారి తెగల వారున్ను కర్నాటకం సరదున వున్నారు. మీరు కర్నాటకాధిపతులతో సరి యన నగునె, అని మధ్యస్థభావముగా అన్నందులకు దొండ్డో పండితులు, ముద్దో పండితులు, దాదో పండితులు ముగ్గురున్ను దొడ్డ నియ్యోగులు గనక తెలుసుకొని తమ దొరలు మద్యపానులు దేవబ్రాహ్మణ విశ్వాసము లేవు. మ్లేచ్ఛులు గోహింసకులు, వారిని గొలిచిన వారము గనక దూరదృష్టి విచారించుకొన అవకాశ మంత లేక అహంకార గుణమువల్ల అనవలశిన దంటిమి. బ్రహ్మపంతులవారు పలకరించినది యదార్థ మని యెంచినవారై ఆ తర్వాత మంత్రాలోచనగా వార్త లాడినవి. కర్నాటకం వారు సరదు బలమించ్చి వచ్చే గజపతి వారికిన్ని మనకున్ను మున్నెరికగా వుండగా వుండును. ఆ రీతు గాకుండ అందునకై న యత్నంగని నరుదు దుర్గాలను రస్తుసామగ్రీలు వేయించి బలపంతముగా యేనుగ గుర్రాలు కాల్బలములు వుంచవలెను. అని ఆలోచన జేశినవారై యెదుల శాహువారితోను యీ పర్యాయములు యెరుకశాయగా ఆగ్రహబడి "కర్నాటకం వారు తుంగభద్ర దాటి వచ్చిరా యీవరకున్ను యీశ్వరనాయకుండున్ను నరసనాయకుండున్ను వీరనరసింహ్మరాయలవారున్ను యేలినందు కన్నా కృష్ణరాయలవారు యేలేది యేమున్నది" అని అన్నందులకు దొండో పండితులు మొదలైనవారు "రాజనీతి అది మొనకు రాదు. గనక వుండే యత్నములు వుండగా దైవసహాయం యేతీరో తెలియదు గనక నిజాం శాహువారున్ను, కుతుపనమలకవారున్ను విజయనగరాన నుండి కాకితములు వ్రాసి వచ్చినది వివి ఆలోచనపరులై యిక్కడికి కాకితములు అంపి తమతమ సరుదు స్థలములు పదిలపరుచుకొని యాది హెచ్చరికలతో

వున్నారు, బాహుబలేంద్రునివారి బ్రహ్మోపంతులువారి వారిసరదు గిరి దుర్గములయందు రస్తుసామగ్రీలు వేయించి బలవంతముగా వుండేటట్టుగా యేనుగ గుర్రాలున్ను, రవుతున్ను అంపించేవారై వున్నారు. మన మున్ను ఇక్కేరి బసవాపట్టం శంకరనాయడు ఆది కొమాళ్లు బోయి రామప్పగారి సరదు స్థలాలకున్ను రస్తుసామగ్రీలున్ను మూకస్తోమాదులున్ను అంపించవలె" ననగా ఆ తీరున్నె అంపించమని విజయాపురం కోట కొత్తళములున్ను లెస్సగా తీర్చి రస్తుసామగ్రీలు వేయించమని మందలించగా, వాకిటి పారుబత్యగార్లు యెనిమిది దినాలనుండిన్ని పిరంగి, జవురు జంగులు, గుంట్టుకోవులు, దంతెన రాళ్ళు, యెత్తు రాళ్ళు, గశికలు, పులితలలు, కోట వెలుపట గుర్రాలు జొచ్చిరాకుండా గుర్రపు నిలుపు రాళ్ళు, వేయించేదిన్ని, దిక్కులకు వేగుర్లను అంపి నానాటి సమాచారములు తోడుతోనే వచ్చి తమతో దెలుప మని అరవై వేగుర్లను విద్యానగరపట్టానకు అంపించినారు విజయాపుర దేశములో గల ప్రజలందరున్ను ఆలోచనపరులై వున్నారు. సరుదుల ఉండేవార్లు యీవార్త విని చీటిపాటి చిక్కు చిల్వానములు విజయాపురానకు అంపుతావున్నారు, అనిన్ని ఆపట్టములో వారువారు ఆడుకొనే వార్తలున్ను కన్న విన్నది యంతాను విన్నపము శేయగా, రాయలవారున్ను అప్పాజి అయ్యామరసు కొండమరసుగారు విని, విజయాపురం అహముదానగరం గోలకొండవారికి యిక్కడవుండే వారి స్థానాపతులు నడిచిన ప్రవర్తమానములకు బ్రాశి అంపిన కార్యానికి యాది హెచ్చరికలు కలిగి, యింత ఆలోచనజేశి యదులశాహుకున్ను తెలిపి ఆయనాను సరుదుస్థలాలకు రస్తుసామగ్రీలు అంపించినారు గనుక వారి యాది హెచ్చరికలున్ను కలిమిబలుముల కున్ను సరి వున్నందా అని వేగుల వారికి వుడుగరల యిచ్చి విజయాపురాన్నె పుండి నానాటివర్తమానములున్ను లెస్సగా తెలిసిరమ్మని అంపి, వద్దనున్న వూడిగాలవార్లను కడకు పొమ్మని అప్పాజి మొదలైన సామాజికులున్ను, రాయలవారున్ను ఆలోచనగా మాటలాడుకొన్న వివరం:— రాయలవారు ఆస్పాజి మొదలైన వారి తోను "మేము ఏక

రాయవాచకము

దేశాన వీకవదంతిగా తురకాణ్యంమీద కార్యం శేయవలెనని యెంచిన ఆలోచనకు యిప్పుడే నడిపిస్తా వున్నారు. యీకార్యం ధైర్యంమీద నడిపేదో భీతిచేత హెచ్చరికపడేదో" అని అడిగినందులకు అప్పాజి ప్రభృతులైనవారు దిక్కులవార్తల విందును, విన్న వేళకు ఆ ప్రసంగ ములు తలపక నాలుగార్లు దినములు వెనుక సరుదు స్థలాలు చూచేనిమి త్యముగా ఆశీమాధిపతి వస్తున్నాడని వదంతి పుట్టించి ఆయా స్థలముల వుండేవారికి కోటకొత్తళములున్ను రస్తుసామగ్రీలున్ను వైచి యాది హెచ్చరికలతో వుండవలె నని సమదళం వారు సంతరించేబట్టు నడిపిం చేది గంహారమున్ను ధైర్యమున్నుగాక యీరీతి నడిపించేదెల్లా బుద్ధి చంచలత్వాన నడిపించే ప్రయోజన మని అన్నందులకు, అయ్యమరసు కొండమరసుగారు తురక లనగా మద్యపాయులు, మందుతినేవారు,

తురుష్కుల శీలము

లాలారిపురుషులు గనక వార్లకు చాలా భీతి గలిగి యుండును. పానము జేసినంత పొద్దున్న తమ దేహములు తాము యెరుగరు గనుక ఆసమ యమందు స్మరణ యెరుగరు. అప్పుడు యెవ్వరు అడ్డమైన నరుకు దురు. కలియుగరాక్షసుల తీరై వుందురు. స్మరణ తెలిశిన తర్వాత తమ జాతి స్వభావం యిటువలెగదా అని విచారపడుదురు. బ్రాహ్మలు వుప్పు పులుసుతో అన్నం పర్రిసాపడుదురు గనక వారలకు మదమాత్స ర్యములు లేవు. ఆని యెంచి వాకిటిపారుపత్యమంతా వారినే శేయ మని తమ ఆజ్ఞలో నడుచుక వారి మాట మీద నామజాదులు అంపుతా వారు తీశి వచ్చేటట్టు యేర్పాటుచేసి తామున్న వారి బుద్ధిమతులలో నడు చుక వత్తురు. అటుగనుక నియ్యోగులు యేరీతిని నడిపిస్తే ఆరీతున నడుచును. నియ్యోగులతో ద్వివిధమైతే దొరనుండి తమ ప్రాణాలకు హానియై దొరతనమునకున్ను చలనం వచ్చును, అటుగనక యేకగ్రీవ మై ఆ మూడు తెగల నియ్యోగులున్ను ఆలోచన శేసుక నడిపించే కార్య

మని తెలిపి "వారు స్వాయత్తులు గారు, పరాయత్తులుగాని స్వామివారు ఉభయాయత్తులు కాబట్టి దేవరవారి ఆలోచనకు సరిలేదు. తురకలు మూడు తెగలవారున్ను యేకాలోచనపరులై కార్యముఖానకు నడిపిస్తే లక్షయాభై వేల గుర్రాలున్ను వెయ్యింన్నేనూరు మదహత్తుల్ను మూడు లక్షలపాయుదళములున్ను వార్లనుజయించేటందుకు అంతకన్నా ద్విగుణమైన బలముచేత జయించవలెను; కర్నాటకాన అన్ని గుర్రములున్ను సంతరించేమా కాదు. చతురంగబలాలున్ను వుండవలెననేటందులకు కైజీతం గుర్రాలు పన్నెండువేలున్ను, అమరనాయకం గుర్రాలు యిరువై నాలుగువేలున్ను, కైజీతం యేనుగులు యాభైఘట్టాలున్ను, అమరపు యేనుగలు నూటయిరువైఘట్టాలు, కైజీతం రాణువ నూతనం సహాగా మూడులక్షలున్ను, అమరం పగను అయిదులక్షలున్ను, బలం బంట్లున్ను యీ మట్టుబలముతోనున్ను వివరం మీద సమరమిస్తేను తురకల కార్యమనగా యెంత" అని విన్నపం శేయగా రాయలవారు సామాజికుల లోను ధైర్యమువల్లనున్ను లక్ష్మీకటాక్షమువల్లనున్ను దైవసహాయము వల్లనున్ను జయంగలుగును, అందుకు—

శ్లో॥ యతో ధైర్యస్తతో లక్ష్మీః యతో లక్ష్మీస్తతో హరిః
యతో హరి స్తతో ధర్మః యతో ధర్మస్తతో జయః॥

అని పెద్దలు చెప్పుదురు గనక అన్నిటికిన్ని ధైర్యము ముఖ్యముగవక మీరు ధైర్యశాలులు మీరు పూనిన కార్యము లన్నిన్ని చేకూడును. యేనుగలున్ను గుర్రాలున్ను కాల్బలమున్ను కారణం గాదు. దైవ సహాయమువల్లనే రాజ్యములు దీవులు పరిపాలించవలెను. తొల్లి ఆర్గురు చక్రవర్తులు తాము వున్న తావున్నె వుండిగదా ఆజ్ఞాచక్రము చేత సప్తద్వీపములున్ను యేలిరి. ఆ పిమ్మట పదార్గురు రాజులున్ను భూమి పరిపాలించిరి. ఆరీతినే స్వామివారికి వేంకటేశ్వరుల సహాయం గలదు" అని తెలుపగా విన్నవారై "ముందరి కార్యాలోచనకు అనుసారిగా

నడిపించుడా" అని అప్పాజి మొదలై నవారితో ఆనతిచ్చి ఆయా దిక్కు-ల నుండి వేగర్లుకమ్మ కాకితములు తెచ్చినారా అని పరామరిశించగా అహముదా నగరాననుండ్డిన్ని వేగుల రామున్ను గోలకొండనుండ్డిన్ని వేగుల గోపోజిన్ని వచ్చినారని తెలుపగా వద్దనున్న వార్లను కడకు నంపించి వేగర్లను రప్పించుక అచ్చటి సమాచారములు అడుగగా వారు విజయనగరమున నుండిన్ని తరలిన దారభ్యం అహముదానగరం గోల

అహమదాబాదు గోలకొండల వృత్తాంతము

పరదేశుల శోధనము

కొండ ప్రవేశమయ్యేపర్యంత్యం నిత్యపయనగతుల వూళ్లన్ను పట్టణ ములున్ను దాటి ఆయాసరుదులున్ను పరస్థలం శీమవారినిన్ని పరదేసుల నున్ను మరిన్ని మార్గస్థులుగా వచ్చేవారినిన్ని శోధించేదిన్ని కమ్మకాకిత ములు లేనివార్లను యెక్క-డి నుండి వస్తున్నావు, యెవరి తెగల వారు అని బెదరించి అడిగేదిన్ని, ఆ తర్వాత పొమ్మనేదిన్ని, ఆపట్టంలోనికి పోయి వెలిపాళ్యములు జూచి కోటలోనికి పొయ్యేటప్పుడు యెరుకగల వారు వచ్చి వీరు తమ వారనిన్ని వీరినుండి వక కార్యములు వస్తే మేమే నేరస్తులమనిన్ని భరవసముగా చెప్పిన తర్వాత శిఖామీద శిఖా వేసి కోటలోపలికి అంపుదురు. కడమ జనులవారికి ఆ శిఖా జూపితేను కోటలోనికి విడుతురు కొత్తవాలు అనే తలారికి ఆ ముద్రజూపి పట్ట ములో సంచరించవలెను. కోటలో వుండే దినాలెల్లా తిరిగి తమ శీమకు వచ్చేటప్పుడు మొదటి పారుబత్యగానితో యెరుకజేసి పారుబత్యగాని శిఖా చేతికిచ్చి శిఖా వేయించుకొని కొత్తవాలు అనే తలారకి జూపి కోట వాకిళ్ళకు వచ్చి వాకిటివార్లకున్ను ఆముద్రజూపిన తర్వాత అంపుదురు. అటువంటి దుర్ఘటనముల నన్నిన్ని నేర్పున గడచి దివాణం ముందర

తురుష్క-రాజ్యములో దండన విధము

దిన మొక్క-ంటికి ఆజ్ఞలు జేశేదిన్ని, నడిమికి తెగవేశేదిన్ని, రంపాన

మనుష్యుల గోసేదిన్ని, గోనెలో మనుష్యుల వేసిగట్టి యినుపగుదియల గొట్టేదిన్ని, చొలకు శింగ్గాణికొవలనారుల తగిలించేదిన్ని, రెండుతులాల బరువుగల రాళ్ళు కాళ్ళకుగట్టి పాడుగోడలకు యిరుగడల దిగవేశే దిన్ని, మూటకట్లుగా కట్టి యెండ్లలో దొల్లించేదిన్ని, కాలు చేయి కర్ణ నాశిక ఛేదనం జేశేదిన్ని, ఇదిగాక శీమ మణియగార్లను అనేకవిధముగా బాధలు బెట్టేదిన్ని, యేనుగ కాలగట్టి దొర్లించేదిన్ని, యీరీతిగా అనేక విధములుగా చూడ భీకరమైన బాధలకు వెరచి నగరికి పైకం ఇస్తే ప్రాణాలతో విడుతురు. యిచ్చేటందుకు అవకాశం లేకుంటే హింస చేతనే నడివీధిలోనే చంపుదురు. యీరీతి యానబెట్టి బాధలు చూస్తా వుండి పెంబడినే ఆయాధిపత్యము నగరి మహలుకు ముందర యెదు రుగానె కట్టివుందురు. గనక అందుండ్డి ఆయాచావిళ్ళ వారు సలాము శేయంగ్గా మొదటిదొర మితపరిజనములతో మహలుమీద కొలువై యుండ్డి కొలువుదీరి నగరికి పొయ్యేటప్పుడు వున్నతమైన మార్గములు గానె కట్టివుండ్డును గనక ఆ వున్నతస్థానమందు నిలిచి వెలిచావళ్ళలో వుండేవార్లను జూచి వారివార్లకు నిత్యకట్టడ బహుమానము సన్మా నంబులు నడిపించ్చే క్రమానికి నడిపించ్చమని ఉత్తరువు ఇయ్యగానే ఆయాపనులవారు రొక్కంవుడుగరలు దట్టీకబాయి తలపాగ పట్టీలు యివి అన్నింన్ని ఆయాచావిళ్ళలోనే వుండ్డును గనక తోడుతోనె తెచ్చి మొదటిదొర ముండ్డుగానె వారివార్లకు ఇయ్యగా సకలమైన వార్లున్ను కొలువుజేశి వుండ్డురు గనక యెందరు వచ్చినా వార్లకు గ్రాసం కట్టడజేశి వుండ్డును గనక వారలకు గ్రాసం యిప్పించ్చి మరి వెనక నగళ్లోనికి పోదురు నియ్యోగులు దిక్కులనుండ్డి వచ్చిన కమ్మకాగి తములు చదివించ్చుక విని యేనుగలున్ను కొంత్తపాయదళమున్ను నామజాదులు ఆకోచనశేయగా విన్నవివరం:- విజయాపురం ఆహాముదా నగరం గోలకొండ్డమీద కార్యం శేయ మని మూడులక్షల గుర్రాలున్ను వెయ్యి యేనుగలున్ను కొంత్త పాయదళమున్ను నామజాదుల జేశినారు వారువచ్చి దిగితే వారలతో పోరాడేది దుర్ఘటమై వుండ్డును. ఉత్తరాన

రాయవాచకము

అఘపురం వారున్ను దక్షిణాన కర్ణాటకం వారున్ను తూర్పున గజపతివారున్ను కనిపించుకొనేటట్టు వున్నది. అశ్వపతి గజపతి నరపతులలో యీమూడు సింహాసనాలవారినిన్ని విరుద్ధమైనవారి యెవ్వరినిన్ని కనమని కొలిచేవారము కాము. మూడు సింహాసనములకున్ను గురి లేక వుండ్డగాను మూడుతెగల రాజ్యములోను యేలుబడియైన గడిస్థలాలు ఆక్రమించ్చుకొని మెడబలిమిని దినాలు క్రమిస్తావుంట్టిమి. వారితోవారు అన్యోన్యమై కార్యం శేయమని తమ తమ సరదులవుండ్డి వాల్లను కనుపించ్చుకొమ్మని నామజాదులు అంప్పితే వారితో పోరాడేది శక్యము గాదు తాము జేసిన అదృష్టమువల్లనున్ను తమ దొరల పాలిటి కర్తరు వల్లనున్ను అంత్తరమన్నీలమై అపువై యేండ్లుబట్టిన్ని, అవనికి అధిపతులు లేకుండ్డగ యెదులశాహు కుతుపనమలక నిజాంశాహు అనేపేరు గలిగి వున్నది. సింధు దేశము నుండి గోదావరీ పర్యంతమున్ను

మూడు దక్షిణ హిందూరాజ్యములు

అఘుపురంవారున్ను కేరళం మొదలు కృష్ణవేణిపర్యంతమును కర్ణాటకం వారున్ను జగన్నాధమున నుండి బెడదకోట పర్యంత్తం గజపతివారున్ను యేలుదురు. యీమూడు సింహాసనాలవారికి అంద్దుబడిగాక అసాధ్యమైన దుర్గాలున్ను చేపట్టి త్రిపురాలవలె వున్నది గనక భయము లేదని తమలో తాము ఆలోచన జేసుకవుండ్డంగా తాత్కాళిక మతి అనే ఆయన వారితోను మీరు జేసిన ఆలోచన యథార్థమౌను త్రిపురాలలోనున్న రాక్షసులు మహాబలవంత్తులు యీశ్వరవరప్రసాదము పల కామగమనం గలిగి సురులు అసురులు మొదలైన వారలచేత వొక్కరిచేత నయినా లయం లేకుండ్డా వరమడుక్కొని పంద్రెండ్డు యేండ్లకు వొకసారి మూడుం ముక్కాలుఘడియ త్రిపురులు ముగ్గురున్ను కూడివుండ్డి ఆలోచన జేసుకొని యెప్పటివలె యధాయధలై సంచరింపుదురు- ఆటువంటి త్రిపురాధిపతులకు కాలం కూడేటప్పుడు భూదేవి బ్రహ్మదేవునితోను విష్ణుదేవునితోనున్ను అధర్మపతులైన త్రిపురులను

మోయలేనని మొరబెట్టగా బ్రహ్మదేవుడు త్రిపురాలవారిని వఱరిచేత నిగ్ర
హించ శక్యముగాదు, నీవు రథమై వేదములు గుర్రాలై మేరుపర్వతము
విల్లై. ఆదిశేషుడు నారియై క్షీరాబ్ధిశాయి నారాయణాస్త్రమై ఫాలలోచనుండు
రథికుండై త్రిపురాలను నేల గూలిస్తే ఆప్పుడు ఆ దానవులు నాశమై
పోవుదురు అని అనుగ్రహించిరి. ఆరీతిగాను విజయాపురం అహముదా
నగరం గోలకొండ్డ అనే త్రిపురాలకు మూడు సింహ్మాసనాలవారున్ను
యెప్పుడు కనిపించ్చుకొంటా వున్నారో అప్పుడు అపాయం వచ్చేది
నిశ్చయమని తాత్కాలికమతి తెలుపగా ఆ నియ్యోగులు అందరున్ను
"ఆనీతు అవును అయినా పున్నదినాలకు రాజలక్షణములున్ను మంత్రా
లోచనలున్ను నడపవలె గనక వూరకే వుండరాదు యిప్పుడు కర్నా
టక సింహాసనానకు కృష్ణరాయలవారిని అధిష్టానకర్తల జేశినదారభ్యం
తురకలమిద కార్యంజేశే ఆలోచన అక్కడవుండే ముఖాములు కాకిత
ములు అంప్పినారు. అది నిమిత్యం ఆలోచనపరులై హానివృద్ధులకు
లోనై యెదులసాహువారికి వ్రాయించ్చి అంప్పించినారుగనక వారున్ను
తమతమ కాగితములు సరదు స్థలాలకు రస్తుసామగ్రీలు అంప్పించి గడి
స్థలాలకు బలవంతముగా వుండ్డేటట్టుగా తాణ్యములకు నామజాదులు
అంప్పించి మొదటి స్థలానికిన్ని యాదిహెచ్చరికలతో పున్నారని వ్రాశి
వచ్చెను. మన రెండు తెగలవారున్ను శీమసరుదులు వున్నదుర్గములు
కోటస్థలములకు అంప్పతగినవార్లను ఆంప్పించి కర్నాటకంవారు
దళము కూర్చుకొని స్థళము తర్లి సరుదులకు వచ్చేవారై వకప్రదేశాన
దిగినారని కమ్మకాగితములు వస్తే అప్పుడు అంద్దుకు తగిన ఆలోచన
జేశి నడిపించ్చు కొండ్డాము. ఇప్పుడు నా నాటి ప్రవర్తకములు తెలిశివచ్చి
చెప్పమని నూటయిరువై వేగుల్లను పయనంశేశి అహముదానగరం
వారున్ను గోలకొండ్డ వారున్ను అంష్టుగా విద్యానగరానకు బహువేష
భాషల బహురూపాలుగా వచ్చి వారు వేగుల్లను అంప్పించి మరిన్ని
ఆలోచనశేశేవివరం- కృష్ణరాయలవారు తురకారణ్యం మీద దళమెత్తి
వచ్చి అనిమొనల కార్యం పూని నడిపించే యడల జయాపజయములు

రాయవాచకము

యెవరికని దైవజ్ఞులయిన బ్రాంహ్మలనున్ను ముల్లాశాస్త్ర ప్రనీణులయిన పక్కీరులనున్ను భూత భవిష్య ద్వర్తమానములు తెలిశిన శఖునజ్ఞుల నున్ను పిలుపించ్చి అడుగగా వాల్లుకన్నాటకమున విష్ణు అంశగా నృపతి ఉద్భవించి యీ రాజ్యమున్ను అశ్వపతి రాజ్యమున్ను గజపతి రాజ్యమున్ను అంత్తా జయించిజయస్తంభము వేయించ్చి మగుడి పొయ్యే టప్పుడు కల్యాణ వేంకటేశ్వరుల దర్శంచ్చి నూటయెనిమిది దివ్య తిరుపతులనున్ను డెబ్భైరెండ్డు దేవస్థానములున్ను పదునెనిమిది శక్తుల నున్ను సేవించ్చి సేతువుకుపోయి రామనాధుల దర్శంచ్చి ధనుష్కోటిలో ఖడ్గము కడిగి కన్నాటకం సింహాసనాన అసువై నాలుగు యేండ్లు యెదురులేక యేకచక్రముగాను రాజ్యమేలేటట్టు వున్నది అని చెప్పినారు గనుక పిన్న పెద్దలు ఆతీరే అవుగాబోలు మ్లేఛులు అధర్మానకున్ను నిర్దయ త్వమునకున్ను రాక్షసకృత్యమునకున్ను వెరవరు గనక భూదేవి తాళునా, త్రిపురాలకు వచ్చినట్టు వచ్చునేమో తెలియదు అని అంద్దరున్ను ఆలోచన శేసుక తమ తమ ఇండ్లకు పోగా వారితో కూడావుండ్డి నగరు వెడలి పక్కీరులతోకూడా పట్టము వెళ్ళివచ్చి భాగీరధినుండ్డిన్ని రామధను ష్కోటికి వచ్చి వచ్చేవారి వెంబ్బడి నీళ్లుదాటి కన్నాటకమునకు వచ్చి యెప్పటి వేషముదాల్చి బట్టమునకు వస్తిమి. అహముదానగరం గోల కొండ్డలో కన్న విన్న వార్తలు వేగుల అరవరాముడున్ను పక్కీరి గోపోజి యిద్దరు తెలియ విన్నపము శేయగా రాయలవారితోను అప్పాజి అయ్యామరసు కొండమరసుగారున్ను తురకారణ్య మనగా యెముని రాజ్యమువంట్టిది ఆ పట్టము అటువంట్టిది ఆ వూరిలో వుండ్డేవారు యమ దూతలు అనేటండ్డులకు సంద్దేహంలేదు అటువంట్టి దిక్కులకు బోయి సకలవార్తలున్ను పరామరికశేసుక స్వామివారి ప్రతాపమువల్ల మ్లేఛు లయినవారి నగళ్ళున్ను రాజ్యములున్ను నూరుభాషల భూములున్ను మహారాష్ట్ర గుజ్జెరి గర్ణోజి యిటువంట్టి గాయకులతో కలహస్థులై కష్ట బడక సంచ్చరించ్చి పట్టానకు వచ్చినారంత్తే గాని అరపేద కాలుపేద మనుష్యులయిన వారికి పోనురాను శక్యమా అని నగరు వేగులకును

రాయవాచకము

కొనియాడగా రాయలవారు చాలా సంతోషబడిలా యేనూరేశిఘట్లుంన్ను
ఉడగరులు యిచ్చి యెప్పటివలెనే ఆయాపట్టముల నంచ్చరించి నానాటి
సమాచారములువచ్చి విన్నపంశాయమని అంపిపించ్చి వద్దనున్నవార్లను
కడకు పొమ్మని రాయలవారు సామాజికులతో విజయాపురం వర్తమా
నాలున్ను అహమదానగరం గోలకొండ్డవార్తలున్ను వింట్టిరేగా ఆ
రెండ్డు ఇండ్ల వారికిన్ని చాలా ఆలోచనపుట్టి యింత్తే శివార్తలకు హేతువు
యెంద్ది అచి అడుగగా సామాజికులు యీ వరకున్ను తురకాణ్యము
మీద కార్యం శేయవలెనని వదంత్తి పుట్టింద్ది లేదు గనక యీ సింహ్మా
సనస్థులనుండి విచారం లేక వుండ్డగా వూరకె వుండ్డిరి యిప్పుడు స్వామి
వారు సింహ్మాసనానకు కర్తలై దానక్షేత్రములు కనుపించ్చు వాత్త
లుగా ఆనతిస్తిరి గనక అరిజనులైనవార్లకు ఆలోచన పుట్టకవుండ్డునా
మీరు దినమున్ను ఆ మూడు తెగలవారి ముఖాములతోను వినయమైన
వార్తలు ఆనతిస్తేను వారు బుద్ధిశాలులు గనక తమ యేలిన వారిని
స్వామివారనిన్ని అట్టి పట్టగతాన సింహ్మానస్థులైనవారు శేశినసంబ్భళం
సారికెలు యిపిపించ్చి దిక్కల స్థానాపతులతోడట్టు కొలువుకువస్తే కమ్మ
కాకితములు గలిగితేను మాట పలుకులు నడిపించ్చినట్టయితే ఇప్పుడున్ను
నడుచుకవచ్చే మర్యాద వక్కలాకులు యిచ్చి అంప్పుదురు. ఆరీతిగ
స్వామివారు పట్టాభిషిక్తులైన దారభ్యం నిలిచిన వారి కేమి రౌతురాణువ
కేమి బొక్కసాననే రొక్కరూపాయలు ఇమ్మని కట్టడజేశి కైజీతం
నిలిపి గతం అమరపు దొరతనములవారి శీమ నంబంద్ధాలున్ను నడిపి
నగరి నియ్యోగులకు పరస్థళం నియ్యోగులకు బహుమాన నంమ్మాన
ములున్ను ఉచితముగా రొఖ్కరూపాయి లున్ను యిచ్చి మూడు తెగల
వారిపట్ల లియ్యమైన మాటలున్ను ఆడుతా ఉన్నారు గాబట్టి ఆ మూడు
తెగల నియ్యోగులున్ను కన్నాటకాంన్నె బహుదినాలుగా వుంన్నారు
యిదిగాక వార్లు నీతిప్రబంధములు చదివి వుండ్డురు కాబట్టి ఆలోచన
పసులై వ్రాశి అంపిపించ్చినారు అనినంద్దులకు రాయలవారు మేము
ఆగ్రహబడి ఆ రీతిని యీ రీతిని ఆనతిచ్చినవారముగాము వారికి వారి

యేలినవారి మర్యాదగా బిహూమాన సన్మానములుగా వినయమైన సరస పల్లాపములుగా అంద్దుము అని నంద్దులకు అయ్యమరసు స్వామివారు వినయపూర్వకముగా యెప్పుడు ఆనతిచ్చినారో ఆదే విపరీతమని యెంచ్చ వచ్చును ఆదెట్లంటిరా అంద్దుకు నీతిపద్యం.

క. ఘనుఁడా వినయం బాడిన
వినయంబా మీఁద నదియు విపరీత మగుం
గొననుండి విల్లు వంగుట
వినయంబా యెదుటివాని వేగమె త్రుంచ్చు.

ఆనే అర్థము గనక కన్న కార్యములున్ను విన్నవాత్తలున్ను హృదయాలోచన అనుమానముగానున్ను నియ్యోగులు వ్రాసేది చాణుక్య నీతి గనక ఆ రీతిని వ్రాతురు అక్కడివారు ఆ కాకితములు జూచుక ఆ వార్త ఆలోచన నడపతగినదే ఆ వార్తలు పరిశోధించి చెప్పినారని సామాజికులు విన్నపం శేశినారు గనక మనముంద్దర నడిపించ్చే కార్య ములకు హేతువుతోస్తుంన్నది అని పలుకరించ్చి అప్పాజి మొదలయిన వాల్ల అంపించుకో వచ్చిన తర్వాత అయ్యసమలక ఆంకుళఖా నుండ్డు రాణాజగదేవు గణుతి తిమ్మప్పనాయడు రాచూరి రామినాయడు పెమ్మసాని రామలింగమనాయడు హండ్డే మల్లారావు బోయి రామప్పహతి వాణం కొమాళ్ళయిన పదునెనిమిది కప్పణాలవారున్ను దళనాయకులు అప్పరపిళ్ళ కుప్పరపిళ్ళ సాళువనాయడు కొమార తిమ్మప్ప పంగ్గరాజు చెర్వ్రప్రధాని తిప్పరసు అయ్యప్పనాయడు కొటకం విశ్వనాధనాయడు చెవ్వప్ప నాయడు అక్కప్ప నాయడు కృష్ణప్పనాయడు వెలిగోటి యాచమనాయడు కన్నడ బసవప్పనాయడు సాళువ మేకరాజు మట్ల అనంతరాజు తిమ్మరాజు వీరమరాజు మొదలయిన వారుంన్ను బొమ్మి రెడ్డి నాగారెడ్డి బసువారెడ్డి మొదలయిన రెడ్డి కొమాళ్ళుంన్ను కమ్మ నాయకులు విఠలప్పనాయడు అల్లుండ్లు కొమాళ్ళు రాచరికం మొదలైన

అమరనాయకం వాల్లూంన్ను రప్పించ్చి వారి వారి యోగక్షేమాదులు
అడిగి మీవద్ద యేనుగ గుర్రాలు బంట్లు పరిజనాలు యెంత వున్నదని
అడిగినందులకు విఠలప్ప నాయనిస్థానాపతులున్ను పరశురామనాయడితె
గాను అమరగాల్లూ స్థానాపతులలో వీరభద్రయ్య అనే ఆయనాను దళ
పతి రాయడున్ను రాయలవారితోను స్వామివారు కైజీతం కట్టిన వెనక
అమరపుశీమలకు నగరి లెఖ్ఖలప్రకారానకు కుంద్దకం లేకుండా వారు
వాల్లూ యేనుగ గుర్రాలు రావుత్తులు మావుత్తులు బంట్లు పరిజనము
లున్ను సంత్తరించ్చినారు యిన్నాళ్ళవలె కాదు స్వామి వారు యేవ్యాళ
రాచకార్యానకు ఉద్యుక్తులై కదులుదురు అనిన్ని చిత్తం వచ్చినప్పుడు
గణితిబెట్ట కరణీకులకు ఉత్తరవు యిచ్చి వారువచ్చి గణితిపెట్టినప్పటి
కింన్ని నగరి లెఖ్ఖకన్నా పదేశి యేనుగలున్ను నూరేశి గుర్రాలున్ను
పెయ్యి మనిషి బంట్లున్ను అధికముగా వుండవలెనని సంత్తసించ్చినారు,
స్వామి వారి సొమ్ము ఇన్నాళ్లు ప్రసాబద్దంద్దుకు నగరి అవసరకార్యా
లకు చిత్తం రా నడిచే వారై యున్నారు—అని విన్నపంశేశినంద్దులకు
రాయలవారు చాలా సంతోషపరులై అమరగాల్లతోను నింద్దుకొలువై
వుండ్డగా అయ్యనమలక అంకుశరావుతోను మీరు విజయాపురాన బహా
దినాలు వుంట్టిరి గనక యెదులసాహువారి దొరతనముకన్నా మీ దొర
తనం పూర్వమైనది అని విండ్డుము వారి పూర్వోత్తరములున్ను నిజాం
శాహా కుతుపనమలక వారి వర్త మానములున్ను మీరు దెలిశి
వుండ్డురు గనక వీరలకు దొరతనం వచ్చేదేరీతు అని ఆడిగినంద్దులకు
అయ్యనమలక రాయలదేవునితోను విన్నపంశేశిన వివరం— అశ్వపతి
గజపతి నరపతి యీ మూడు సింహ్మాసనాలకు గల రాజ్యములో ఢిల్లి
సురధాణికింన్ని వోరగంటి ప్రతాపరుద్రునికింన్ని గాక పదిహేను సంవ్వ
త్సరములు పోరాడెను అంతట దుర్గాలలోనున్ను కోటలోనున్ను రస్తు
సామగ్రీలు సరిపోయగనక ప్రతాపరుద్రుండ్డు ప్రజలను వూరకే నంప్పేది
ధర్మం కాదని వెలుబడి సమరం శేయగా దైవగతిని ఢిల్లి సురధాణీచా
తను ప్రతాపరుద్రుండ్డు తగిలెను గనక జయభేరి వేయించ్చి ఢిల్లికి

రాయవాచకము

ఢిల్లిలోనున్న ప్రతాపరుద్రుని వృత్తాంతము

కొంచ్చుపాయనని అసమాచారము విని సురధాణితల్లిగారు ప్రతాపరుద్రుణ్ణి చూడవలెనని కొడుకున అడుగగా ఆయన వొఖనాడు నిద్రపొయ్యేటప్పుడు చూడమని చెప్పినాడు గనక ఆ తీరుంన్నె ఆయమ్మ రాత్రివేళ నిద్రపొయ్యే సమయాన వొరగంట్టి ప్రతాపరుద్రుండ్డు మనుష్యశక్తిగాదు రుద్రాంశ త్రిశూల డుమరులతోడట్టు వుంన్నాడు అటువంట్టి రాజును నీవుపట్టుకరాపచ్చునా అని అన్నండ్దులకు సురధాణి నవ్వి ప్రతాపరుద్రుండ్డు నిద్రబోగా చూస్తే మీకు యీశ్వరాంశమై కనుపట్టెగదా నేను నిద్రపొయ్యేటప్పుడు చూడుమూ అని చెప్పి అంపె గనక ఆ తెరంగ్గుననె సురధాణి నిద్రపొయ్యేటప్పుడు చూడండా శేషశాయిగా శంఖచక్రగదా యుధములతో లక్ష్మిసమేతుడై శ్రీవత్స కౌస్తుభముతోడట్టు విష్ణస్వరూపమై కనుపట్టె గాబట్టి ఆయమ్మ జూచి ఆశ్చర్యబడి యింత్తటి వాడవు వుంట్టే ప్రతాపరుద్రుణ్ణి తోడుకవచ్చునా అని మనన్నున యెంచి మనాడు ఢిల్లిసురధాణితోను మీ మహిమలు మీకె తెలుసును ప్రతాపరుద్రుణ్ణి పంజ్జిబెట్టుక ప్రసాబడి బహుమాన సన్మానములు శేశి పొరిగింట్టికి అంప్పితె నీకీతిశ శాశ్వతముగా వుండ్డును అని తల్లిగారు చెప్పగా ఆ తీరుగానె మంజ్జన భోజనాదుల ప్రతాపరుద్రుణ్ణి తృప్తిశేయించే బహుమాన సన్మానములు శేశి వోరగంటికి అంప్పిరి గనక ఆ వార్తలు విని వుండ్డురేగదా.

అహమ్మదానగర, విజాపుర, గోలకొండ రాజ్యవృత్తాంతము

ఖెడదకోట బరుదు అనే ఆయన కొంత్త రాజ్యమున్ను కొంత్త దుర్గలున్ను ఆక్రమించ్చుక బలవంతుండై రాజ్యం శేస్తావుండ్డును ఆయన వద్ద గిండ్డిబెట్టుకవుండ్డగా ఆతగానికి యెదులశాహ అనే పేరు వచ్చెను, కుక్కల కాపాడేటందులకు చేర్వగాడై యుండ్డగా కుతుపనమలక అనే

పేరు వచ్చెను, యీ ముగ్గిలో యెదులశాహు అనే ఆయన విజయాపుర మున్ను నిజాంశాహు అనే ఆయన అహముదానగరమున్ను కుతుపన మలక అనే అనే ఆయనగోలకొండ్డానున్ను యీ మూడు సంస్థానాలున్ను యేలుతావుండ్డుకు- బెడదకోట బరీదు వారు వీరల దొరతనము లనంగా నూరేండ్లదనిన్ని వారిలో నిజాంశాహు పెద్దలు ఆ తర్వాత యెదుల శాహు ఆ పిమ్మట కుతుపనమలక యీ క్రమాన సింహాసనాలను ఉడుగర బహుమానం వక్కలాకులున్ను నడువుచు యీ మూడు యిండ్లనున్ను మంచి గుర్రాలుగా లక్ష గుర్రాలున్ను నూరు యేనుగ ఘట్టాలన్ను గలవు. కాల్బలంయేలే రాజ్యముగాదు కొలిచే తురకలు లేరు. కన్నాడకాన చతురంగ్గబలమున్ను కలదు గనక యిక్కడి జగడాల నేపు ఆ దేశమువారు యెరుగరు, అటుగనక కన్నాడకంవారి ముండ్డుర కడమ దొరతనాల వారు నిలువలేరు- అని కన్న కార్యములు తెలిపినండ్డులకు అంక్కశరావు జగదేవరావు పలకరించినది సరే అని మలకరావు జెప్పినది- అని మొనలను తారశిల్లినప్పుడు తురకలు యెదురు బలమున్ను తనబలమున్ను జూచుక జగడం శేశేదిలేదు- ముష్కరముగా నడవగా యెదటివారు విరిగినట్టాయనా యెండ్డుబోయినా విడువక నరుకుదురు- యెదటివారు హన్మత్తుగా నిల్చినట్టాయనా వెనక బతిమాలుదురు- ఆ వర్తమానములు యెరిగి వాకిటి పిన్నపెద్దలు నియ్యోగులు జగడం శేశేది కార్యంగాదు, తీశిరమ్మంట్టే ఆ క్షణమె తీశివచ్చే దింత్తెగాని ఆని మొనలకు వచ్చి వెనక తీశివచ్చినట్లు అయితే ప్రభుత్వానకు కొదవగా అనే అభిమానం యెంచ్చి నిలిచేది లేదు, అటు గనక కన్నాడకం వారు విచక్షణులై కార్యాకార్యములు తెలిశి జగడ మిచ్చి పోరాని కార్యమైతే యెదురెక్కి నడచి ఉత్తరింతురు కాబట్టి ప్రభుశక్తి గలదు గనక బంట్లు బయిదళాలున్ను అంద్దరున్ను పనికివత్తురు అని దెబుపగా వద్దనున్న అమరనాయకం వారలు అంద్దరున్ను ఆ తీరున్నె అవునని విన్నపం శేశినారు గనక రాయలవారు ముంద్దువెనకలు జగడాలు జంక్కలు శేశి జయాపజయములలో వుండ్డిన

రాయవాచకము

మీకు లెస్సాయగా తెలుసును గనక తురకల మీది కార్యం శేయ
వలసివుంన్నది. అంద్దరున్ను తలలు కడుక్కొని పయనములై
వుండ్డుడా ప్రత్యేకంగ్గా ఉడుగర వక్కలాకులు యిచ్చి పంప్పినవారై
ఆప్పాజి మొదలయిన ఆప్తులతో మాటలాడుతా వుండ్డంగా గజపతి
వారల రాజ్యంబు శ్రీపురుషోత్తమాన నుండ్డింద్ది వేగులవాయువేగి
హనుమంత్తయ్యాను మనోవేగి పురుషామృగమయ్యాను వచ్చి నిలిచి
రాయలదేవునితో విన్నపం శేశినారు గనక రాయలవారనిన వివరం-
విద్యానగరమంద్దునుండ్డి పయనగతుల తలిక గజపతి రాజ్యంబ్బు శీమ
భూములున్ను చూస్తా రాజమహేంద్రిం వారు కటకము మొదలయినవి
వీక్షించ్చి ముకుంద్ద బాహుబలేంద్రులు జగన్నాధాన నుండ్డగా పురుషో
త్తమానాకు పోతిమి. శ్రీకృష్ణదేవుని పట్టం శృంగారమునకు పద్యం-

సి. ఏవంక(జూచిన హేమకుంభప్రభా
మండితోజ్జ్వల సభామంటపములు
నేవీధి(జూచిన నిక్షురంభా సంభ
దర్పణాంచిత గృహద్వారభూమి
యేచాయ(జూచిన నిభతురం(గానేక
రాహుత్త సుభటవిరాజితంబు
నేదిక్కుచూచిన నేణనేత్రాకుచ
ఘనసారమృగమదగంధలహరి

యెచట(గను(గొన్న నవరత్నఖచిత రచిత
హాటకోన్నతవివిధశృంగారవనము
గలిగి చూపట్టు దేదీప్యకలితమగుచు
శుభకరంబగు పట్టనశోభితంబు.

యిట్టి శృంగార శేఖరమయిన పట్టమంద్దు జగన్నాయకులు మహోత్సవ
మునకు దిగ్దేశములనుండి వచ్చిన గృహస్తులు యతీశ్వరులు వానప్రస్థు
లు బ్రంహ్మచారులు బ్రాహ్మణోత్తములు పుణ్యాంగనలుంన్న క్షత్రి

యులు వైశ్యులు శూద్రులు తక్కిన పదునెనిమిది జాతులవారున్ను వచ్చి స్వామిని దశీంచ్చి స్వామి యొక్క పర్శిసాదం మీరు వారనక స్వామి దేవళములో సృష్టిదోషం దృష్టిదోషం వర్ణాశ్రమ ధర్మ నీత శుచి అశుచి కలియుగ వైకుంఠమై వొప్పుతావుండ్డే ఆ యొక్క శ్రీతారకబ్రంహ్మమైన జగన్నాధుల మహిమాను ఆస్తలం వర్తమాన ములున్ను పర్శిసాద ప్రభావములున్ను వనీంప వెయ్యి శిరస్సులున్ను రెండువేల జింహ్మలున్ను గల ఆదిశేషునకైన లెక్కింప నలవిగావు అన్నట్టు తోచును- ముకుంద్ద గజపతివారు బ్రాహ్మముహూర్తాన నిదుర మేల్కాంచిన వారై విపర్శివర్యద్వయదర్శనంశేశి షోడశపాత్రు లున్ను తామున్ను నిత్యాసారిగా రెండ్డామడ మూడామడ దూరంపోయి తిరుగావచ్చి ముఖమజ్జన నామతీర్థమై గర్శిహారాధనశేశి జగన్నాధులకు పూజావిధాన పర్శికారాన షోడశోపచార పూజలున్ను సహస్రనామార్చన నైవేద్యాలుశేశి దీపారాధన పుష్పాంజలిశేశి ప్రదక్షిణ నమస్కారములు శేశి పురము గృహం వెలువడి వచ్చేసమయాన పరదునేదాల్లీ స్థానాపతు లయిన ఆఘుపురం వారి అనంత్తోజి పంత్తులున్ను మానశింగ్గువారి మాధవయ్యాను చాందువారి చెంన్నగిరయ్యాను కటకంవారి కరుణా కరయ్యాను వోరగంట్టివారి వోబళయ్యాను ఢిల్లి సురతాణివారి ఢాకోజి పంత్తులున్ను బెడదకోట వారి బేకోజి పంత్తులున్ను గోలకొండ్డ వారి గోపోజీపంత్తులున్ను అహముదానగరం పయ్యపరాజున్ను విజయాపురం వీరమరాజున్ను పురాణపురం పురంద్దరయ్యాను బాగానగరం బాబోజీ పంత్తులున్ను మొదలుగాగల ముఖాములైన స్థానాపతులు అంద్దరున్ను ప్రాతఃకాలమంద్దు స్నానసంధ్యావందనాద్దులు ఆచరించ్చి తెల్లనిపట్టు ధోవతులు కట్టుకొని చలువలు భయిరవాసల్లుగా వేసుకొని శుచిరుచి తోడట్టు దేవతార్చన సమయానకు వచ్చినవారై దేవపూజా గృహం ముంద్దర లక్ష్మీచావడిలో కూర్చుండ్డగాను గజపతివారువచ్చి నవరత్న ఖచితమైన బంగ్గారు పీటమీద కూర్చుండి వారివారి పురాణీకులున్ను పిలుపించ్చుక పురాణశ్రవణమైన తర్వాత ఆశ్రుతులైన విద్వజ్జనుల్లుం

రాయవాచకము

న్ను ఆశీర్వచనపూర్వకముగా యిచ్చిన విభూతిగంధాక్షత నారికేళ లకుచ
ఫలాదులు గజపతివారు రెండు చేతులా అందుకొని శిరసావహించి వారల
కున్ను స్థానాపతులకున్ను జగన్నాయక ప్రసాద పణ్యారములు వక్క-
లాకులున్ను యిప్పించి వాలకను విడిదీలకు పంపినవారై పేరొ
క్క బ్రాహ్మని బిలిచి పాదప్రక్షాళనం శేశి గంధాక్షిత పుష్పములచేత
లెస్సగా పాదపూజశేశి నూరు ఘెట్లున్ను వక్కలాకులున్ను యిప్పించి
ఆపాదతీర్థమున్ను పుచ్చుకొని ఆపాదరేణువు శిరసావహించి తర్వాత
తాము పాదప్రక్షాళనం చేసుకొని ఆచమనం శేశినవారై బంధుజనుల
తోడట్టు బంగ్గారుపళ్ళెరములు వుంచ్చమని ప్రసాపాటుకు కూర్చుంన్న
తాపున వక్షపదార్థమున్ను కొదవబడకుండ్డా సకలమున్ను పడ్డించ్చమని
ఆపంజ్తిని వొక్షతావున తెరగట్టి ఆ తెరలో నవరత్న స్థాపితమైన పీఠ
మున సుఖాసీనులై కూచుండ్డగా పదివన్నె బంగ్గారున నూరుశేరుల
శేయించ్చిన పళ్ళెరమున్ను ఆ పళ్లెరం మధ్య వెల హెచ్చు గోమేధిక
ముంచ్చి పళ్ళెరములో వడ్డించ్చి ప్రసాపడేపట్ల వక్షతేప కలుపుకొన్న
కూర మరి వొక్షతేప కలుపుకోకుండ్డా భక్ష్యాలలో వొక్షసారి భక్షించినది
రెండ్డోతేప భక్షించ్చకుండ్డా బానిశెలు హెచ్చరికలుగా చూస్తావుండ్టి
పరాకున ముట్టినప్పటికిన్ని బెత్తపుకోలచేత హస్తముమీద స్పరిశించ్చి
ముట్టవలదు గనక ఆరీతె తిరుగా అంట్టక ఆరోహణం శేశి యీ రీతున
సకలవస్తువులున్ను భుజియించ్చి లేచిన పిమ్మట చేతులు గట్టుకొని శత
పదాలు నడుస్తుంన్ను సంక్షేప రామాయణం పారాయణం అయిన తర్వాత
వస్త్రాభరణాలంకారులై పేరోలగంబై సకలమయిన వారున్ను నగరి
వాకిట కూర్చుండ్డివుండ్డగా గజపతివారు వక్షఅంతస్తు చావళ్ళోనికి వచ్చి
కూర్చుండి రెండ్డు వినియోగముల వారుంన్ను పిలుపించ్చి వారు వారు
వుండతగిన పునుకులు కూర్చుండ్డనియమించ్చి ప్రస్తావోచితముగా షోడశ
పాత్రులతోనున్ను పరస్థలపునియ్యోగులతోనున్ను సంభాషణ శేయగా
నిజాంశాహువారి నీలాద్రిపంత్తులు వారుంన్ను యెదులశాహు కుతుపన
మలక వారి స్థానాపతులున్ను ఆంప్పించ్చిన కాకితములున్ను కన్నా

టకాధీశ్వరులు కార్యముఖానకు నడిచే వారై చతురంగబలమున్ను జత
శేసుక బైలుమెరసి సరుదులకు వచ్చి కనుపించ్చుకునేవారై వున్నారు,
యీవరకు ఉత్తరందక్షిణం దొరలకార్యాలకు హాని వృద్ధులకు సహాయం
సంపత్తి నడుపుదురు. ప్రబలమైన కార్యాలయితే అంద్దరున్ను వీక
గ్రీవమై ఉత్తరం అఘుపురం వారి కార్యాలకున్ను నిర్వహింత్తురుగా-
యిప్పుడు అంతేశికార్యాలు యేమివున్నది, సరుదున వుండ్డేవారు గనుక
యితరం గాదు గదా, యెదులశాహున్ను నిజాంశాహున్ను కుతుపనమలక
వారున్ను సరదుస్థలాలు స్థోమళుద్దిగా యోచనశాయగా పనిలేదు అంద్దుకు
మించ్చిన కార్యాలయితే అహాముదు నగరం పర్యంత్తం వత్తురు, అని
ఘనంగ్గా వ్రాశి అంప్పినారు- మనుష్యయత్నమున అపజయమని
యెంచ్చరాదు- కన్నాటకం వారికి జయం నిశ్చయం అయినప్పటి
కింన్ని సరదుల మూడు తెగలవారున్ను విరిగినట్టయితే మీ శీమలన్నిన్ని
కోలుబోయి మీకున్ను అవధి వచ్చును, కాబట్టి దీర్ఘయోచన విచారించ్చు
కొని యాది హెచ్చరికలు గలిగి నడిపించ్చుకోవలెను, అని మంత్రాలో
చనగా అన్నంద్దులకు గజపతివారు అంన్నింటికింన్ని మన పాలిటి జగ
న్నాయకులు వున్నారు అని మంద్దలించ్చినందులకు మూడు తెగలవారి
నియ్యోగులున్ను మీకు జగన్నాయకులున్ను తమ దొరలకు కర్తరున్ను
వున్నారుకా కన్నాటకంవారు యేరుదాటి రాకుండా తమ మూడుతెగల
కలిమిబలములున్ను కృష్ణదాటి రాకుండా పాళ్యం దిగి వుండ్డేటట్టు అంపు
తున్నారు. మీ తెగ నామజాదులుంన్ను సరదు స్థలాలబలవంత్తులై
యుండేటట్టు కట్టడశేయండా అని తెలుపగా గజపతి వారున్ను ఆరీతి
అమరిక శేశే మని కొండ్డవీడు, ఉదయగిరి, బెల్లంకొండ్డ, నాగార్జునం
కొండ్డ, కందూరు మొదలైన స్థలాదులకు యాది హెచ్చరికలు కలిగి
వుండ్డ దగ్గదనేటట్టుగా నామజాదులు పంపినవారై షోడశపాత్రులతో
నున్ను యాది హెచ్చరికలు గలిగి వుండ్డమని మంద్దలించ్చగా వారు
వాల్లూ సరుదులకున్ను దుర్గాలకున్ను రస్తుసామగ్రీలు అంప్పినారు.
యిదిగాక ముకుంద్దగజపతి వారు షోడశపాత్రులుంన్ను తామున్ను దిన

రాయవాచకము

ప్రతింన్ని గోదావరీస్నానాకు పోయి నదీస్నానం జేశి జగన్నాయకులకు పూజానమస్కారములు శేశి బైలు మెరశి పట్టానకు వచ్చేటందుకు రెండు ఝాములు చెల్లును గనక తాము దిగిన స్థానఘట్టానకు చుట్టున్ను ఘడియత్రోవకు మనిషి సంచారము లేకుండ్డా శేశి శబ్దమున్ను వినరా కుండ్డా శేయుడా అని షోడశపాత్రులతో చెప్పి దిట్టవరచివుంద్దురు గనక కాపుకడలు ఆయా ప్రాంత్యాదులున్ను సద్దుశేయక వున్న తావులనె వుంద్దురు- గోదావరీనదికి వుత్తరపు భాగానకు యెనిమిది గుర్రాల వారున్ను గొండ్డారణ్యాం నమీపం గనక ఆ దిక్కులనుండి మొగలాయి గుర్రాలువచ్చి వీరువారని యెరుగరు గనక వఱు కార్యంవస్తే మోసం వచ్చునని యెంచి అవిమొనలు నాలుగు గుర్రాల వారున్ను చుట్టు రెండు ఘడియల మేరకు మనిషి సంచారము లేక తిరుగాడుతా వుండేటంద్దులకు రెండు గుర్రాలవారున్ను గజపతివారి నమీపాన యేటికట్టున రెండు గుర్రాలవారున్ను యీ రీతున పదహారు గుర్రాలవారున్ను జాగ్రత్తగా కాచుకవుందురు, గనక గజపతివారి స్థానసంధ్యావంద్దనాది కృత్యము లున్ను జగన్నాయకుల పూజాపునస్కారములున్ను ఆయిన తోడుతోనె వూరికి వత్తురు, యీరీతిని వుండగా వఱునాడు గజపతివారు స్థానానకు వచ్చి షోడశపాత్రులను యెప్పటిక్రమం చుట్టుపట్ల జాగ్రత్తగా కాచి వుండమని పలుకరించి తాము స్నానముశేసి తమకృత్యముతోవుండ్డిరి. యీ పదహారు గుర్రాలవారున్ను నాటిదినం యెప్పటివలెనె స్నాన ఘట్టానకు రెండు గుర్రాలవారున్ను గొండ్డారణ్యం చాయల నాలుగు గుర్రాలవారున్ను యీరీతున తిరుగుతావుండ్డగా అట్టిపట్ల కొండ్డలో వున్న దొరలు గజపతివారు గుర్రాలతొడట్టు గోదావరీస్నానాకు వచ్చినాడని వేగంగ్గా యీసమయమంద్దలి తురకలు నాలుగువేలగుర్రాల వారున్ను చుట్టుకొండ్డామని యోచనచేశి నాలుగు దొరతనాలవారున్ను డాలుడమామి టోకించ్చగా తప్పు మార్గములుగాను గుర్రాలున్ను యేను గులున్ను రవుతులున్ను మావుతులున్ను వచ్చేరభసం విని షోడశపాత్రు లలో ఆ దిక్కున తిరుగుతావుంచ్చే నాలుగు గుర్రాలవారున్ను యెదు

రుగా వోయి సమర మిచ్చినారు గనక నాలుగు తెగలవారున్ను నాలుగు వేలగుర్రాలవారున్ను యీ నాలుగు గుర్రాల వారికింన్ని చుట్టుకొని వుండ్డగా ఆ నలుగురున్ను తమ తమ గుర్రాలతోడట్టు నాలుగువేల గుర్రాలతోడట్టున్ను తారశిల్లి నాలుగుతోవలా తరుమగా రెండుతులా నరుకుతాపోగా వేటారుతునకలుగా గుర్రాలున్ను రవుతులున్ను వీధికి నన్నూరు యేనూరు లెక్కపడసారి యారీతి నాలుగు వీధులను వేయి గుర్రాలున్ను అంన్ని రౌతులుంన్ను చాపకట్టుగా బడగా యధాయధలుగా చెడి విరిగి పారిపోయి వఱతట్టు నిలిచివుండ్డగా నాలుగు గుర్రాలవారున్ను అలశి నిలిచిరి గనక యీలోగా సరాళము పోయిన యెనిమిది గుర్రాల వారున్ను తిరుగా వచ్చే వేళ తురకలు గుర్రాలనుగని సమరమయ్యగా నిలుపలేక పటాపంచ్చలై పారిపోయినవారున్ను రణమందు మడిశిపోయి నవారున్ను యీరీతున బహుగుర్రాలవారు మడిశి పారిపోయిరి. అని అలశి నిలిచి నాలుగు గుర్రాలవారున్ను సరాళంపోయివచ్చిన యెనిమిది గుర్రాలవారున్ను అంతు పండ్రెండు గుర్రాలవారుంన్ను గూడి గజపతి వార్వద్దికిరాగా తురకలు తిరుగా శేఖరించ్చుకొని వెంట్టాడిరి గనక చుట్టు సరాళముపోయిన రెండు గుర్రాలున్ను తూర్పు దిక్కునవుండ్డి వచ్చెను. అంత్తలో ఆ మొగలాయిగుర్రాలు ఆ మట్టున నిలువక వెంబడించ్చుక రాంగా గజపతివారు జూచి గుర్రాలు మించి వచ్చెను యిఖను ఇక్కడ పుంట్టే మోసం వచ్చును. అని యెంచి గుర్రాలమీది దృష్టిచేత జగన్నా యకులును మరచి బహువేగాన గుర్రాంన్ని యెక్కుకొని షోడశపాత్రు లతోడట్టు యేసు దాటి కొంత్తతడవువచ్చి జగన్నాయకులను మరచి యెత్తకవస్తిమిగదా అని తలంచుకొని తిరిగి జూచే యడల గుర్రాల వారు ఉత్తరపుగట్టుకువచ్చి సమరమందు అలశిన గుర్రాలు గనక నీళ్ళు జూపుతావుండ్డగా వారలజూచి దేవపూజ పెట్ట్యంతలో స్వామిని వేంచ్చేపు శేయమరచి వుత్తపెట్ట్య యెత్తుకవచ్చినారము అని అచ్చట నిల్వబడి గజ పతివారు చాలా విచారబడగా షోడశపాత్రులలో వొకడు చూచి యింత పూత్రానకు దేవరవారు విచారపడ పనిలేదు. తాను పోయి యెత్తుకో

రాయవాచకము

వచ్చే నని చెప్పి అంపించుకొని వచ్చి నదిలో దేవతార్చన శేశినదిక్కున చూడంగా అచ్చట జగన్నాయకులు వేంచ్చేశివుండ్డగా జూచి యెప్పటి వలెనే దేవపూజపెట్ట్యాలో వేంచ్చేపు చేసుకొని రాగా గుర్రాల రౌతుగని వెంట్టాడిరాంగా వార్లను తెగవేశి యేరుదాంటి గజపతి వారివద్దికి తెచ్చి యియ్యగా గజపతివారు చాలా సంతోషబడి నేడు నిదురలేచిన వ్యాళ యెటువంట్టిదో వృధాకలహ మాయను అనిన్ని జగడము శేశినవారు తమతో యెరుక శేయక నయ్యేకయ్యము నుంచి బహుగుర్రాలున్ను రౌతులనున్ను నొప్పిస్తిమి అని సమర మిచ్చిన పండ్రెండు గుర్రాల వారికిన్ని జగన్నాయకులు వేంచ్చేపు శేసుక వచ్చినరవుతులకున్ను ఉడుగర వక్కలాకులు యిచ్చినారు గనక తక్కినముగ్గురున్ను తమకు జగడం యెత్తుకపాయనని విచారమున వస్తాపుండ్డంగా అంద్దులో నొఖ పాత్రుడు గజపతివారి ముంద్దర రాంగా వఖవనప్రదేశమున వచ్చేటప్పుడు వొకమాని కొమ్మ గుర్రం మీద వుండ్డెరవుతు అడ్డబడివుండ్డె గనక ఆమానికొమ్మను తనచేతి మర్త్యఖండాన తెగవేశె గనక గజపతివారు జూచి సంతోషబడి ఆపాతృనికిన్ని వుడుగరలు యిచ్చెను. కడమ రెండుగుర్రాలవారున్ను తమకు యేమిన్ని లేకపాయనని రాంగా మార్గం మధ్యే నాలుగు మనుష్యుల నిలువున వొఖ చింత్తమాని కొమ్మ అడ్డముగా వుండ్టగా తన గుర్రాన్ని కాలాడించ్చి గుర్రమున్ను తానున్ను హరిణిపుటంగ్గా యెగశి చింతమానుకొమ్మ రెండుచేతులా పట్టుకొని నిండు సంజ్ఞోకం గుర్రాని తొడల నిడుకొని గుర్రమున్ను తానున్ను అంత రిక్షమున ప్రేలాడుతావుండ్డిగా ఆవర్తమానం గజపతివారు జూచి చాలా సంతోషబడి ఆ సమయాన కత్తి కట్టలాలు యిరువై ముప్పై తెష్ణించి వేశి గుర్రమున్ను రౌతున్ను దించ్చి వారికిన్ని ఉడుగరలు యిచ్చిరి. వఖగుర్రం పాత్రునికి బహుమానం లేక వుండగా గోదావరి గెట్టున వఖకాలువ రెండు మనిషి నిలువున అరువై న నాలుగు అడుగుల వెడల్పున అడ్డమై వుండ్డగా తన గుర్రాన్ని చబుకునవేశి కాలువ దాటించ్చగా గజపతి వారు జూచి ఆ రౌతునకున్ను వుడుగరలు యిచ్చి అందరికిన్ని యేకముగా సంతోషబడశేశి మరి వేడుకగా పట్టానకు

రాయవాచకము

పోయిరి గనక యివి యల్లా మేమున్న జూచినవారమై పట్టములోనికి వచ్చి గజపతి వారి నగళ్ళున్న షోడశపాత్రుల యిండ్లున్న వాల్లగరిడిన్ని ఆగరిడిలో సాధన శేశేవాల్లగనున్న చూస్తిమి వారు శేశే సాధన మెరవళ్ళు దేవదానవులు పహా శేయలేరు. శీమాంత్తరం జగజెట్లు జేసే సాధనమెరవళ్ళు చూచివుందురు. ఆ తీరుగాదు. బారలేయె త్త వలెను, అటువంట్టి సంగ్గడాలు యెత్తేదిగాక అడ్డముగా యెత్తుతున్నారు, కొంమ్మిది పడ్డెల గోతాం మానిసి చెయ్యెత్తుపొడుగు వాడిని యెత్తేదిన్ని పైబడ తోసుకొనేదిన్ని గాక గోతాం తొడల నిడుము యెత్తుకొని అడ్డ దూలానను వేలాడుతావున్నారు, అది యేలాగంట్టేను- జగడములో రౌతు రౌతున చంక్క-నిడుకొని అమాంత్యముగా గొంచ్చుపోదురు. అదిగాక గుర్రాలు విడువక పోరాడితె శక్యముగాదని విడిపోదురు. జీరాన్జోకం గుర్రాలవారికి పోటువాటు తాకిన అందుకు వెరవరు. అటువంటి రవు తును చంక్క- వేసుకబొయ్యే మని చూతురు. ఆ సమయానకు తెలివి గలిగి కడకతోడ బలిమిగలిగి వుండ్డేటందుకు యీ రీతున సాధనలు శేతురు. చుమ్మి మత్తె ఖండం వఖమనిషి తలమోపుకదు ఆమర్త్యా ఖడంతీసుక నూరుగజాల గోడలు యేమిన్ని లేకుండా నరకుతావున్నారు. చింతచేవకంబాలు ఆ ఖడ్గంచేత అరిటిబొండ్డి నరికినట్టు నరకుతావున్నారు. గెడ్డపారలు రెండొకటికా నాటి తెగపో నరకుతా వున్నారు. వారలు లాలాపు బిల్లలు గెంప్పనిండ్డా తెచ్చి పెట్టుక నాలుగు అయిదు తాళాలు వఖటిగా మెలిపెట్టివేస్తే కరమల వాండ్లు వాటిని విడిపించ్చలేక సమ్మెటతో గట్టి విడిపించి చక్క-గా కొట్టి మరుచునాటకి తెచ్చి యిస్తా వున్నారు.మరిన్ని యినుపగుదియలు గురిపెట్టి విరువమన్న దిక్కు-న్నె విరుస్తావున్నారు. యీ శీమజెట్లు ఆడకు వచ్చిజూచి సాధన మెరవళ్ళు తమకు అసాధ్యమని వత్తురు. అచ్చట కలిమి బిలములున్న యెక్క-డా జూచిందిలేదు- అదిగాక గజపతివారి యెవ్వరికీ త్యాగమిచ్చినా యేనుగ, గుర్రం, తాళి, చౌకట్లు, దట్టీ, కూళ్లాఇ, కబాయి, వక్క-లాకులు యిచ్చే దింత్తే గాని యీ దేశంవలె వుడుగరల వక్క-లాకులు మాత్రం యిచ్చి

అంపేది లేదు. అనింన్ని మఠింన్ని కన్నవిన్న వాత్తఁలు ఆలోచనలు మొదలుగా వింన్నపంశాయగా రాయలవారితోను అప్పాజిగారు పలుకరించ్చిన వివరం. గజపతివారనంగ్గా పుణ్య శ్లోకుండ్డు; తురకల వలె గాదు; దేవబ్రాహ్మణ విశ్వాసం కద్దు, అదెట్లంట్టేను- ముకుంద బాహుబలేంద్ర గజపతివారలకు శత్రువులైనవారు. జగన్నాయకులను పూజించ్చే అర్చకులకు వెయ్యారులు లంచ్చమిచ్చి వొద్దికశేసుక నిత్య

గజపతివారికి విరోధులు విషప్రయోగము చేయించుట

కృత్యమున్ను జగన్నాయకులను శేవించ్చి తీర్థప్రసాదములున్ను పుచ్చుకొనిగాని ప్రసాబడేది లేదు. గనక వఱనాటికి తీర్థములో వత్సనాభము కలిపి యిమ్మని నియమించ్చగా ఆ అర్చకులు ఆద్రోహానకు లోనై ఆ తీరుననే తీర్థములో వత్సనాభము కలిపి స్వామి పన్నిధిని గజపతివారికి తీర్థం ప్రసాదించ్చే వ్యేళ నంబివానికి చేతులు వణకసాగెను. అప్పుడు గజపతివారు చూచి చెయ్యి వణక నిమిత్యమేమి అని అడుగగా భయస్థుడై చెప్ప వెరచి వుండ్డె గనక గజపతివారు జూచి యేలవెరచేరు కలిగిన అర్ధం నిలువరముగా చెప్పమనంగా అరిన్మపాలులు శేయించ్చిన కార్యం సవిస్తరముగా చెప్పెను. గనక ఆ విషోదకము తెమ్మని చేత తీసుకొని అప్పుడు చెప్పిన శ్లోకం—

ఆరిర్మాత్రం విషం పథ్య మధర్మో ధర్మత్రాంవ్రజేత్
అనుకూలే జగన్నాథే విపరీతే విపర్యయమ్.

అనే శ్లోకం చదివి తీర్థం పుచ్చుకోగా ఆ విషం జీన్నానకు వచ్చెను. ఆ వాతఁ లోకప్రసిద్ధమాయను. వారు అటువంటి దైవజ్ఞులని గజపతివారి గుణాతిశయములు యెంచ్చినవారై వేగురులకు వుడుగర వక్కలాకులున్ను వెయ్యేశిఘట్లున్ను యిచ్చి యింక్కా ఆయాదేశములకు బోయి

నానాటి వార్తలు దెలిసివచ్చి చెప్పుమని వాయువేగి హనుమంతయ్యను మనోవేగి పురుషామృగయ్యనున్న అంపించ్చి రాయలవారున్ను అప్పాజివారున్ను ఆప్తాలోచనగా దిక్కుల వార్తలు విన్నారేకా ముంద్దర తురకలమీదికి కదలి పోయ్యేకార్యములకు ఆలోచన యెంది అని అడుగగా అప్పుడు అమరపు దొరలనున్ను ఆయిత్తపాటుతో వున్నారు, దండ్డు యాత్రలకు లగ్నం వుంచ్చేటందుకు జ్యోస్యులను పిలుపించ్చి

రాయలు తురకల మీదికి యుద్ధమునకు వెడలుట

ముహూర్తం వుంచమని ఆనతియ్యగా ఆ తీరుననె అప్పాజిగారు జోస్యుల రప్పించ్చి సుదినం సుముహూర్తం సులగ్నం కూడినవేళ వెలిగుడారము వేశేటట్టుగానున్న పాళ్యం కదలిపోయ్యేటంద్దులకున్న ప్రవేశానకున్న లగ్నం నిశ్చయించ్చుక రాయలవారికి యెరుక శేయగా ఆ తీరుననె, వెలిగుడారం వేయించ్చమని ఆనతిచ్చినారు. గనక అదేరీతికి అప్పాజి రాయలవారితోను తురకాణ్యంమీద దళమెత్తేటప్పుడు బోయదొరలంద్దరి నిన్న రప్పించ్చి పదునెనిమిది కప్పణాలవారినిన్న నగరవిందు బెట్టించ్చి హరిబాణం కొమాళ్ళతోను కార్యముఖానకు తురకాణ్యం శీమలోను మునకలుగా బోయి దిగి మూడేశి ఆమడదూరం సారిసరాళంపోయి మను ష్యుల, పసలం, ప్రాయలు, గొర్రెలు, మేకల, గుర్రాల వుండ్డకుండా కొళ్ళబెట్ట మనింన్ని యెదిరితోడట్టు సకల సన్నాహములతోడట్టు బయలు మెరశి వెలిగుడారమునకు వచ్చి నిలిచి దొరమన్నీలనున్ను, రవుతుల, మావతులనున్ను, వినియోగం పైకంవాల్లనున్ను, మునుపటివారు వెనకటివారు, యెడవంక్కంవారలనున్ను అందరినింన్ని రప్పించుక వారివాల్లతో మాటపలుకులు ఆడి మీమీస్తోమములతో ఆయత్తపాటుతో రమ్మని బలవంక్కం అమరనాయకం వాల్లతోనున్ను నగరికైజీతం వారితోనున్ను నగరి తొంమ్మిది సంప్రతుల వారితోనున్ను నగరి లెఖ్క ప్రకారానకు యేనుగ, గుర్రాలు,రౌతురాణువ, గలట్టుపైధళం వారినింన్ని గణితి తీసుకొని కన్నాటకానదిం స్వతంత్రస్వామ్యం కావలికట్లు

రాయవాచకము

గుంపుల వారినింన్ని పాళ్యగాల్లనుంన్ను నగరిలెక్క-ప్రకారానకు అంద్దరినిన్ని రప్పించ్చి పయనం తర్లడా అని కరణీకులతోనుంన్ని, రాయసం, కటికం, దినసరి, అవసరం, వినియోగపైకం వాల్లతో నున్ను ఆనతిచ్చి కొంత్తగుర్రం రాణువనున్ను విజయనగర పట్టణము నకు రక్షణీయ్యముగా సాళువ తిమ్మరసయ్యగారినింన్ని పట్టమంద్దుపుంచ్చి దండ్డుయాత్రకు జయధ్వనిగా దిక్కు-లు పిక్క-టిల్లేటందుకు భేరితాడనము శేశి డమామి టోకించమని ఉత్తరపుశేశి రౌతులకు మావుత్తులకు ఆమర నాయకంవార్లను, అళ్లుండ్లు, కొమాళ్ళకు, రాజులకు, జట్లకు, కంమ్మ నాయకులకు అందరినిన్ని పయనంజెప్పి రంమ్మని కటికాలవారికి వుత్త రవుయిచ్చి తాముంన్ను భోజనం జేసుకొని మూడో నగరా టోకించ్చమని ఆనతిచ్చి గుర్రం యెక్కు-కొని పయనంగతుల కడలి వుమ్మత్తూరు శివ సముద్రానకు వచ్చి గంగారావు వూడెముమీంద కార్యముశేశి వుదరదోలి ఆస్థలాలు వక్క-నాటనె సాధించ్చి అక్క-డ వూడిగాలవాల్లను వుంచ్చి అందునుండి శ్రీరంగపట్టం కోటకైచీని కోటకొత్తళములు జూచి మీద ఆదిరంగనాయకుల శేవించ్చి యిక్కె-రి ఆ రంగ్గానకు వచ్చి సుక్కు-ల నాయడికి నాయడిమూకలను జూచి విజయాపురం సరుదుల నడవమనంగ్గా సరుదుస్థలాలవుండ్డి గురిమనుష్యులనుంన్ను దుర్గాలవుండ్డేరాణువనుంన్ను నిర్వహించ్చలేక విడిచి పారిపోసాగిరి. గనక అందుండ్డి రాచూరి, ముదికల్లు, అద్దంకి, ఆదవని ఇవి మొదలైన స్థలాదులకు తాణ్యములు వుంచ్చి దినమొక్క-టిగా సారినడవగా స్థలముల వుండేవారు మునుకలు గానె వచ్చేదళాన్ని జూచి పారిపోయిరి. గనక సాధించ్చిన స్థలములకు తాణ్యమువుంచ్చి గోలకొండ్డవారి సరదుస్థలాలకై నడవంగా అక్క-డ మూడు తెగాల రౌతులుంన్ను యెదురించ్చి యేరుదాటి వచ్చి మోర్చావేశి పాళ్యముదిగినారు గనక ఆ వర్తమానం తెలిశిన వేగర్లు వచ్చి రాయల దేవునితోను తురకలు లక్ష గుర్రాలుతోడట్టున్ను వెయ్యి యేను(గులతో డట్టున్ను కృష్ణదాటివచ్చి పాళ్యందిగినా రని వారి కలిమి బలములున్ను వారి పృధుతలున్ను పలుకరించ్చి వారి శీమలో మన తెగలవార్లు

లోజొచ్చి మూడామడకు మూడామడ వుండ్డే గ్రామాదులు కొళ్ళబెట్టే దింన్ని పాతరలు శోధించి ధాన్యదపసములు యెత్తే దింన్ని గ్రహస్థుల ఇండ్లలొ జొచ్చిపోయి ముండ్డుపెనక దాంచియుంచ్చిన చండ్డాన నిక్షేపములు యెత్తే దింన్ని వూళ్ళుపల్లెలు కాల్చేదింన్ని పసలం, ప్రాయలు, మేకలు, గొర్రెలు, గుర్రాలున్ను పట్టుకవచ్చి కాసుకు వకటిగా అమ్మేది యీరీతిగా నిర్నామం శేశేదింన్ని దుర్గములలో వుండే వాళ్లెల్లా జతనమైవున్నార నిన్ని విన్నపం శేయంగా రాయలవారు విని తురకలు కృష్ణవేణిదాంటి వచ్చి దెరిజావేశి దిగేట్టా అని ఆగ్రహించుకొని అమరనాయకం వారలలో పెమ్మసాని రామలింగ్గమనాయణ్ణి బిలిచి తురకలు కృష్ణవేణిదాంటి వచ్చి దెరిజావేశి పాళ్యం దిగినారట యిందులకు యేరీతున నడవవలెనో అని అడిగినందులకు- తురకలకార్యమనంగా యెంత్తమాత్రం - దేవరవారి ప్రతాపమువల్ల దెరిజాతాళ్ళు తెగకోశను. అప్పుడు భేరితాడనంశేశి నడిస్తేను తురకలు మూడుతెగలవారున్ను పటాపంచ్చలై విరిగి యధాయధలై తమతమస్థలాదులుకు పొయ్యేట్టు శేశెను. యిదిగాక యీ గ్రీష్మకాలాన దగదప్పులకు తాళి వాండ్లు నిలువలేరు. అని విన్నపం శాయగా తనకు శెలవులకు యిమ్మనగా రాయలవారు చాలా సంత్తోషబడి రామలింగ్గమనాయనికి పట్టీలు ఇచ్చి అంప్పగా రామలింగ్గమనాయడు వెలువడిని వచ్చి తన తెగకమ్మ దొరతనాలవారి నంద్దరిని రప్పించుక వారలకున్ను చెయ్యెత్తిమ్రొక్కి యిన్నాళ్ళున్ను రాయలవారి సంబ్భళములు ప్రసాబడి బ్రతికితిమి. యేలినవారికి యిప్పుడు కార్యనరవికలిగి అని మొనకువచ్చి యెదటివారిమీదికి నడువమని బహుమానం వక్కలాకులు ఇచ్చి పంప్పగా వస్తిమి. యీ బహుమానం మీది గనక మిమ్మ్మనుండి మానుషము లుంన్ను ముంద్దరికి కంమ్మకులం వారికి బ్రతుకలున్ను ప్రతిష్టలున్ను కీర్తిమాటవాసులు కలుగశేశేటంద్దులకున్ను స్వర్గాదిభోగములు అనుభవించేటందులకున్ను తనతోకూడ నడచేవారెల్లా నడువండ్డా తక్కినవారెల్లా బారులో నిలువుడా అని తొక్కి నడువగా ఆయన సంతరించ్చిన యెనభై వేల చివ్వలవారున్ను రణపెండ్లికొడుకులై యిక్కడి ఆశపాశలు

రాయవాచకము

విడిచి కయ్యా మంద్దేదే వియ్యమంద్దేదిగా యెంచ్చి ఆని మీది దృష్టిచేత రామలింగమనాయని వెంబ్బడిని నడువంగా తురకలు యీవార్త్తలువిని డెరిజావద్ద జీరాసంజ్జోగంతో విత్సుకత్తుల రౌతులు అరవై వేలున్ను వారిని చుట్టుక నిండుసంజ్జోకం గుర్రాలు పదివేలకున్ను వాల్లను అనుభవించ్చుక యుండ్డె మదహత్తులు వెయ్యింటికిన్ని యీరీతిని డెరిజావద్దవుంచ్చి మూడు తెగల తురకలున్ను తమ తమ పాళ్యములో ఆయత్తపాటుతో జాగ్రతగలిగి యుండగా రామలింగమ నాయుడు తురకల పాళ్యంవారి సమీపానకు పోగానే గుర్రాన్ని కత్తికేడం తీసుకొని యేనుగల బారుమీద శైలతటమునకు లంఘించ్చు సింహ్వాపుపిల్లల చందాన తొక్కినడిచి మదహత్తీల తొండముల ఖండములుగా నరికి మావటీలను యీటెలచేత కుమ్మి తోయగా యేనుగలవారి మీందికి నడవగలవారు గుర్రాల పక్కెర లెత్తికురుచ యీటెలతోనున్ను పిడి యీటలతోనున్ను పంద్దిబల్లెములతో నున్ను గుచ్చి తోశేదిన్ని దోసకాయల చంద్దాన వేటారుతునకలుగా నరికేదిన్ని యీరీతు నొప్పించగా గుర్రాలవారు వెనకముంద్దై పార సాగెను. అప్పుడు నాలుగువేల గుర్రం చాపకట్టుగా బడగా ఆటువెనక విచ్చుకత్తుల రవుతులమీద నడిచి జగడమియ్యగా సరిచావులుగా ఆరువేలకు నాలుగువేల రవుతులు పడిరి. అంతట రామలింగమనాయుడు జీరీజుతాళ్ళు తెగకోఇంచ్చగా డెరిజా నేల కూలిన ఖణాన్నె కృష్ణరాయల వారు భేరితాడనం శేయించి మదహత్తి నెక్కికొని ఉభయచ్ఛత్రము లతోనున్ను మకలపెక్కెములతో నూటయిరువై ఘట్టములు యేనుగలున్ను ఆరవైవేల గుర్రాలున్ను అఇదులఖల పాయదళమున్ను పొట్లముగా నడిచిరి, గనక ఆ ఖణాంన్నె కృష్ణవేణి వుభయతీరాలున్ను ప్రవాహం నిండి రాసాగెను, జగడముఖానకు తురకల యేనుగల మొన చేస్తే గ్రీష్మకాలం యెండ్డచేతను డస్సిన యేనుగలు గనక దగదప్పి పుట్టి చల్లగాలిచేత కాలుజారి కృష్ణవేణిలో బోయిపడెను. గుర్రాల రౌతులు యేరు నీళ్ళు వచ్చెను యివతలనుండ్డి కార్యం కాదని గుర్రాల వారు యేనుగుల వెంబ్బడినె తిరిగి మొదటి దొరలు ముగ్గురున్ను

ద్వైవీకంగా పెడతలపోటుగా ప్రవాహంవచ్చె గనక యిక్కడను పాళ్యం
డిగి జగడమిచ్చేమంట్టే రస్తుసామగ్రీలున్ను అమరదు. అని దొరలు
ముగ్గురున్ను నియ్యోగులతో ఆలోచనగా వారి అన్నిటికింన్ని యేరు
దాంటి ఆవలనిల్చి సరిపోయినట్టు నడిపించ్చుకొందాము శీమకు తిరుగగానె
యేరు నిండ్డారుగా వచ్చెను రాయలవారున్ను వెంబ్బడించ్చి నడిచి జగడం 5
శేయగా ఆందరున్ను విరిగి పారిపోయిరి. కొందఱు యేట్లో బడిరి గనక
సగం రెండ్డుపాళ్ళు యేటివరద పోయిరి. వఱపాలు దక్షణపు గట్టున నిల
చెను. ఏనుగ లన్నింన్ని నీళ్ళు విడిచి గట్టుకు రాకపాయను. గనక
మావటీలు యిఱను నిలువకూడదని దిగి ప్రాణాలతోడట్టు తప్పి పారి
పోయిరి, మూడుతెగల తురకలున్ను ఆంతట యేనుగుల మీదనుంచిన్ని
వోడలమీదికి దిగి వుత్తరపుగెట్టు యెక్కి ఆలోచనపరులై యీసమయాన
నిలిచేది కార్యం కాదని తమతమ స్థలాదులకు హత శేషులైనవారి
గూర్చుక గట్టెక్కిన గుర్రాలతోడట్టు విజయాపురం, గోలకొండ్డ, అహ
ముదానగరం చేరబోయినారు. గనక కృష్ణరాయలవారు కృష్ణవేణి
వొడ్డుకువచ్చి మూడు తెగల తురకల యేనుగ గుర్రాలున్ను నగర కట్టి 15
పెట్టమనింన్ని గుడారాలు నిశానులు నగారా మొదలైనది మొదట
జగడాన దొరికింద్ది గనక ఆదంత్తానగరకట్టమని అప్పాజి మొదలయిన
నియ్యోగులతోనున్ను ముక్కతిమ్మన్న మొదలయిన కవీశ్వరుల
దిక్కుజూచి నేటిజయం యేరీతు అని అడిగినందులకు ముక్క తిమ్మన్న
చెప్పిన పద్యం-

క. నరసింహకృష్ణరాయా
దురమున నీపేరుపేరఁ దురకలఁ ద్రుంచెఁ
గరిరాజవరదుఁ డవనీ
కరిఘటములు నిన్నుఁజూచి గ్రక్కునఁ దిరిగెఁ.

అని ముక్క తిమ్మయ్య అలసానిపెద్దన్న మాడనగారి మల్లయ్య
మొదలైనవారు విన్నపం శేశినందులకు అప్పాజి, ఆయ్యమరసు, కొండ

రాయవాచకము

మరసు, బాచరనుగారున్ను అనేక స్తుత్యములుగా విన్నపంజేశి కృష్ణవేణీ యీసమయాన నిండ్డేరు వచ్చినంద్దువల్ల మ్లేచ్ఛులకు అపజయమై నిలువ లేక తమతమస్థలాలకు పోయినట్లాయను. యేరు నీళ్ళు వడిసి కాలినడ అయినతోడుతోనే ముంద్దరకార్యము ఖానకు నడవవలెను. యీ ఆషాఢ శ్రావణాలు రెండు నెలలున్ను యేటికి దక్షిణముగానున్నె తురకల దుర్గాలున్ను కోటస్థలాలున్ను గజపతిదుర్గములున్ను స్థలములున్ను చేకూర్చుక ఆతర్వాత అహముదానగరం పర్యంతమున్ను పోయి రావలెను. అని విన్నపం శేశినంద్దులకు కృష్ణరాయలవారు మీరు చెప్పినది కార్యసరవి అవును. మునుకలుగా యేరుదాపిటి మ్లేచ్ఛులరాజ్యానకు కదలిపొయ్యి నట్టాయనా గజపతివారి కీమలోనుంన్ను ఉదయగిరి, కంద్దూరు, కొండ్డవీడు, బెల్లంకొండ్డ, నాగార్జునం కొండ్డ, వినుకొండ మొదలైన దుర్గాలలో వున్నవారు మనదండ్డుకు రస్తుసామగ్రీలు రానీకుండ్డా అరికట్టుదురు. ఆ రీతిగాకుండా మునకలుగా ఆయాస్థలాలు సాధించి ఆయా దుర్గాలను మనతెగ తాంబ్యాములు వుంస్తే రస్తుసామగ్రీలు నడుచును. అని ఆనతిచ్చినాయ గనక వద్దనున్న పిన్నపెద్దలు కార్యముగా యెంచి ముంద్దరతరలే యత్నం గనవలెనన్నారు. కాబట్టి రాయలవారు రవుతు రాణువ దొరమన్నీలకు అంద్దరికిన్నీ పయనం చెప్పించ్చి భేరీ ధమామి కాహళాలవారిని రప్పించ్చి నగారా కూచి శేయించ్చ మని వారలా భేరిపూజ సేయించ్చి బోకించ్చిన జయధ్వనికి పద్యం—

క. ధాత్రీకుఁడంత దిగ్జయ
యాత్రాసంరంభజృంభియటోపగతిఁ
శత్రువుల గుండె లవియఁగ
జైత్రప్రస్థానభేరి సేయించుటయ్యెఁ.

ఉ. భూకంపంబు జనింప రొప్పఁగ మహాంభోరాసు లుప్పొంగఁగా
లోకాలోకములెల్లఁ బెల్లగిల ముల్లోకంబు ఘూర్ణిల్లస

స్తోకవ్యాప్తినజాండగోళదళనోద్భూతధ్వనిం బోలె వ
ర్షాకాలాంబుదగర్జితధ్వనిసమారంభంబులై మీఱగ.

వారులున్ను పయనమని దెలిశి ఆయత్తపాటున కాచివుండగా రాయల
వారు బయలుమెరశి గుర్రంయెక్కి సకలసన్నాహములతోడట్టు సకల

రాయలవారు ఉదయగిరి మొదలయిన దుర్గముల మీఁదికి దండెత్తుట

దళసమేతుడై గుత్తికండ్డికోటమార్గముగా ఉదయగిరికివచ్చిన హుర్మత్తు
అనే దుగ్గముపై లగ్గయెక్కగా దుగ్గములలోనివారు తమచేతనై
నట్టు సమరంశేశి మండ్డగుండ్డు శలపై నిర్వహించ్చ లేక కౌలిచ్చినారు
గనక కాలున దించ్చి శత్రుజనాలు వెళ్ళిపోయిన తర్వాత రాయలవారు
దుగ్గంపై నెక్కి జూచి యింత రస్తు వుండ్డగా యేమని కౌలిచ్చి వెళ్ళి
పోయిరి. అని ఆశ్చర్యబడి కంప్పన్నను దుగ్గమండ్డు తాంబ్యం
వుంచ్చి కందూర్కిపోగా డమామిధ్వని విన్నషణాన్నె ఆస్థలంవారు
వెళ్ళిపోయిరి. గనక ఆస్థలం తొక్కిచూచి అచ్చట తాణ్యం వుంచ్చి
కొండ్డవీటికి కదలిపోగా దుగ్గములలో నున్న వూడెములవారు సము
ద్రం పొంగి వచ్చేరీతిని సేనాసముద్రం కదలివచ్చేదిగని కాలుధూళి
మిన్నుముట్టి సూర్యరశ్మి గప్పినన గని స్థలములు విడిచి పొయ్యేవారు
న్ను కాహళధ్వని విని పారేవారున్ను యీరీతున కొండవీడుశీమ కోటలు
దుర్గాలలోనున్నవారలు సరాళభ్రష్టులై తమతమ దొరలున్న తావుకు
పోసాగిరి. బోయదొరలు పదునెనిమిది కప్పణాలవారున్ను మూడులక్షల
పాయదళమున్ను కొండ్డవీడు, కొండ్డపల్లె, బెల్లంకొండ్డ, వినుకొండ్డ,
నాగార్జునకొండ్డ మొదలయిన దుర్గాలకు యేలుబడియైన శీమ లాద్యం
తం నిపాతం శేస్తావున్నారుగనక ఆయాశీమలోగల ప్రజలందరున్ను
సకలమును కొళ్ళయిచ్చి మిక్కిలి అండ్డుపడి అయిన దుగ్గాలు జేరినారు-
అని వేగల్ల్ల అక్కడగ్గడ నడుచు యోగక్షేమములు ఖణేఖణే వచ్చి

రాయవాచకము

విన్నపం శాయంగా విన్నవారై తిరుగా వార్లను ఆయా తావులకు అంపించ్చి కొండ్డవీంటికి పోయి జగడమియ్యగా క్కొనమూకలవారు విరిగిన మాత్రాన్నె కొండ్డవీండు కోటలోనివారు తీశిపోయినారు గనక ఆ దుర్గ్గంమీద సమరం శేయంగా దుర్గ్గంలో వున్నవారు తమచాత అయినమట్టు వఱటిన్నర దినం పోరాడి రాత్రి దుర్గం విడిచిపోగా మరుచు నాడు దుర్గ్గమెక్కి జూచి ఆ దుర్గ్గమంద్దు కొండ్డయ్యను తాణ్యం వుంచ్చి వినికొండ్డకై నడవంగా వారు యీ వార్తలు విని స్థలం నిర్వ హింప్పనేరమని యెంచ్చి మునకలుగా వెళ్ళిపోయిరి. అక్కడ భాస్క రయ్యనువుంచ్చి బెల్లంకొండ్డకై నడవగావారు పిరంగ్గినాదం విని బెల్లం కొండ్డవారు పారిపోయిరి. యిచ్చట వీరభద్రయ్యను తాణ్యముంచ్చి నాగార్జునఁకొండకై నడవగా వారు నానాప్రయత్నముల నాట మన్నె ట పోరాడి చేతగాక తమనాటికి పోయిరి. గనక అచ్చట అయ్యలయ్య గారిని వుంచ్చి అహముదానగరానకు నడవగా కొనమూకలవారు వెలి పాశ్యలు చొరబడి చెర జొరాబట్టి చాలా కంపోలం శేయంగా కోటలోని గుర్రాలు వారు వెళ్ళివచ్చి యెదుటనిలిచి జగడమియ్యగా మూడుం ముక్కాలు ఘడియలలోగా రెండువేలుంన్నెనమంన్నారు గుర్రాలున్ను ఆంన్నియు రౌతులున్ను చావకట్టుగా మృతంబొంద్దిరి. గనక యీ సమాచారం కోటలోవున్న మొదటి దొరలయినవారు విని ఇఖను మనం కోటలో నిలిచి వున్నట్టయితే చేపట్టుగా పట్టుకబోదురు. అంద్దునుంచ్చి చాలా అవమర్యాద అని యెంచ్చి యేమి బోయినా బోని అని కోట విడిచి పాఱిపోయిరి. గనక రాయలవారు ఆ కోట యిడియకొట్టించ్చి ఆ పట్టం యెంత్తమేరో అంతమేరానున్ను వెలిపాళ్యాలుంన్ను దున్నించ్చి ఆమి డాలు జిల్లేళ్ళు విత్తించ్చి ఆంద్దుండ్డి గజపతి రాజ్యానకై నడవగా అప్పాజి రాయలవారితో మూడుతెగల తురకల రాజ్యమంత్తాక పోలం శేశి వారి దుర్గ్గాలున్ను స్థలాలున్ను కట్టుకొని అహముదానగరం ఆమిద్యాలు విత్తించ్చి గజపతివారి గిరిదుర్గ్గం జలదుర్గ్గం స్థలదుర్గ్గం వన దుర్గ్గం యివి అన్నియి ఆక్రమించ్చినట్టాయను, ముంద్దర కదలి

పొయ్యేది కార్యం కాదు. కనములు దాటిపోవలెను, కనములలోనున్న గజపతివారి తెగవారు సామగ్రీలు రానియ్యరు. అని మంత్రాలోచనగా విన్నపం శేశినంద్దులకు ఆ విశదం రాయలవారు చిత్తానవుంచ్చుక ముందర కదిలిపోవలెననే దృష్టిని తమకు యెదురు లేదని యెంచ్చి అప్పాజి గారు విన్నపం శేశినంద్దులకు అవుగాములు ఉత్తరవియ్యక కదలిపోగా గజపతివారి కనమలనడమ పొయ్యేటప్పుడు చితాపుఖానుడనేవాడు అరవై వేల శింగ్గాణి రౌతులతోడట్టు కనుమ మార్గమున పొయ్యే రౌతు రాణువమీద చిత్తవాన గురిశినరీతి అమ్మ్మల గురియించ్చగా అంమ్మ్మల నుండ్డి తప్పించుకొనువారున్ను ఆయంమ్మ్మలకు యెదురై నిలిచినవారున్ను ముంద్డు వెనక తెలియక నిలిచినవారున్ను ఆడాడ దిగ్భ్రిమ పడివున్న వారున్ను యీరీతిని వుండ్డగా చితాపుఖానునికి యెదురులేదు గనక జగడం శేయగా ఆ సమయాన కన్నాటకం కైజీతం రౌతులు చితాపుఖానునికి పెడతలపోటుగా యిరుపార్శ్వాల కనమల పొడుపున నెక్కి చితాపుఖానుని వెనకదిక్కులకై వచ్చి శింగ్గాణులనుతనున్న ఖడ్గములచేతనున్న బరిజీలచేతనున్ను వేటారు తునకలుగా నరకగా చితాపుఖానుని తెగలకు కనుమలో నిలువకూడక విరిగి పారగా వెంబ్బడించ్చి తరుముకబోయి వారిని దుర్గంచొర దోలి తిరుగావచ్చిరి. గనక అప్పుడు చితాపుఖానుని తెగలో యిరువై మూడువేల స్తోమమున్ను నాల్గువేలగుర్రమున్ను వశ తావున్నె మడిసి అటుతర్వాత సమదళం ఆద్యంతమున్ను ముంద్దరకదలి పోయిరి. గనక ఆ కనుమల్లో ముప్పైవేల స్తోమాన్ని తాణ్యం వుంచ్చి అవతల గజపతివారి సీమాద్యంత్తం నిపాతం శేసుకపోయి పోట్లూరి సింహ్మాద్రివద్ద పాళ్యం దిగిరి. గనక యీ వర్తమానం గజపతివారు విని యేదులసాహు, కుతుపనమలక, నిజాంశాహు వారు ముగ్గురున్ను నిలువలేక తిరిగి స్థలాలువచ్చిరి. గనక ముగ్గురు దునెదాల్లకానున్ను వీగతోలిన బలవంత్తులతో తాము వీకదేశాన పోరాడేది యేరీతు అని ఆప్తులతో ఆలోచనశేయగా వారు గజపతివారితోను మన సింహ్మాసనా నకు షోడశపాత్రుల యొక్క భుజబలపరాక్రమాన యీ క్షోణీచక్రం

యేలుబడికి వచ్చును. యీవరకు కర్ణాటకంవారు మనశీమలోనికి వచ్చినవారుగాదు. పెద్దగజపతివారువుండ్డేటప్పుడు వారు సేతుయాత్ర కొరకై కంచ్చి, కాళహస్తి, అరుణాచలం, చిదంబ్బరం, జంబుకేశ్వరం, కుంభకోణం మార్గముగా శేతువుకు పొయ్యేటప్పుడు వెంట్టవచ్చిన రౌతులు రాణువవారు రాయలవారి శీమలో గల శివస్థలాదులున్ను విష్ణుస్థలాదులున్ను తటాకాలున్ను అగ్రహారాలున్ను పల్లెలున్ను వనములున్ను హానిశేశి వచ్చి వుందురు, అదిగాక వారిశీమలోకొన్ని స్థలాదులున్ను అక్రమించి మన్ననమర్యాదలు తప్పించ్చి వుండ్డురు గనక అవి మనస్సున నుంచ్చి కృష్ణరాయలవారు కారణీక జన్మలైనవారు కాబట్టి సూడువిప్పే కొరకు మ్లేఛులయిన తురకలను వీగతోలి మనశీమలోనికి వచ్చి గిరిదుర్గ స్థలదుర్గ జలదుర్గ వనదుర్గములను యేండ్ల పరువళ్ళు పోరాడిన సాధ్యంకాదు- అట్టి దుర్గాలను కోటకొత్తళాలు దినమొక్కటిగా సారిమార్గముచేత ఆక్రమించ్చి తక్కిన కోటలు ధూళికోటలుగా సాధించ్చినవారైరి గనక మనిషిమాత్రంవారుగారు. విష్ణు అంశ, అప్పందులకు గజపతివారు ఆరీతి అవును,తమపెద్దలు కర్ణాటకానకు అపరాధం తలంచ్చి నందువల్ల వారు బలవంతులై మనరాజ్యం మీద దండెత్తి వచ్చినారు. వారిని జయించేటందులకు జయాపజయం కనవలెనని షోడశపాత్రులను పిలువనంప్పగా- బలభద్రపాత్రుడు, దుర్గాపాత్రుడు, భీమాపాత్రుడు, ముకుందపాత్రుడు, భీకరపాత్రుడు, భైరవపాత్రుడు, రణరంగపాత్రుడు, అఖండపాత్రుడు, మురారిపాత్రుడు, వజ్రముష్టిపాత్రుడు, తురగరేశంపాత్రుడు, అశనీపాత్రుడు, అసహాయపాత్రుడు, గజాంకుశపాత్రుడు, మృగేంద్రపాత్రుడు మొదలయినవారు పదారుపాత్రులు వచ్చి గజపతివారి పొడగనగా వారలను కూచ్చుండ నియమించ్చి వారలతో ఇదివరకున్ను నడచిన కార్యాలన్నింన్ని విన్నారేకా- కర్ణాటకంవారు కనముల దాంటి అహముదానగరానకు వచ్చి నిపాతం శేశి పోల్లూరి సింహ్మాద్రివద్ద శిబిరం దిగినారు, యిక్కడికి నాలుగు క్రోశములమేర వచ్చివున్నారు; రేపుమర్నాట

దాటిమార్గ్గంగా గుర్రం రాణువ వచ్చును. అప్పుడైనా కనుపించుకో వలెగాని మొదటిస్థళం విడువరాదు, ఆలోచనగా అడిగినంద్దులకు షోడశ పాత్రులు యీ ఆలోచన మునుపు మూడు తెగల దునేదార్లున్ను కర్నాట టకం వారికి వెముఖొసరించ్చి నిలువలేక తమతమ స్థలాదులకు పొయి నందువల్ల యెవ్వరినిన్ని యెంచ్చక తురకారణ్యం శీమలు దాంటి మన గడికనమలుంన్ను జొచ్చి పట్టం సమీపానకు వచ్చినారు- యీ సమయాన మనం ఆ మూడు తెగలవారికిన్ని చెప్పి అంప్పించి వారు నరుదులుం న్ను బలవంతముగా వుండ్డ మని మనమున్ను యిక్కడను కనుపించ్చు కొంటే యెండ్డుబోనుంన్నారు- కాళహస్తి ఆరభ్యం జగన్నాధంపర్యం త్తం మనశీమ- ఆట్టిపట్ల యెదురు యెంచ్చక లోతు యెరుగరు గనక లోజొచ్చి వచ్చినారు, మంత్రాలోచనమీద వచ్చిన కార్యం కాదు,హోమిక మీదికార్యం గనక వారికే ముప్పు, మన కార్యం జయమౌను; వారు యాయులు మనం స్థాయులు. మనశీమ ప్రజలకు వారలవీంగతోలి స్థలా లున్ను నిలుపవలెనని ఉత్సాహపుష్టి గనక ఇట్టిపట్ల మనం కనుపించు కొంట్టేను కన్నాటకంవారు నిలువలేక తమ శీమకు పొయ్యే మని బోదురు. రేపు ఉదయాంన్నె స్వామివారు రౌతురాణువకు వక్కలాకు లిప్పించ్చి అంద్దనినిన్ని ఆయత్తపడి రమ్మనడా- మీరు వఱప్రదేశాన రాజచిహ్నాలు పట్టించ్చుక ఉన్నతస్థలానవుండ్డి వేడుకచూస్తే చాలును. తాము పదారురముంన్ను జగడమిచ్చిన కర్నాటకం వారిని పారదోలి వారి బొక్కసభండారములున్ను యేనుగ గుర్రాలున్ను మొదటిదొరల నున్ను హస్తగతం చేసుకవచ్చి సముఖానవుంచ్చే మని వారువారులు తమతమకు తోచినట్లు సాహసపరాక్రమములున్ను యుద్ధరంగ్గమంద్దు వేటారు తునకలుగా నరికేమనిన్ని మదహత్తుల తొండ్డములతో కూడా కొమ్మ్మలు ఖండ్డించ్చే మనిన్ని చెరుకుల నరికినట్లు కాల్బలములనున్ను వాల్లచేఖండ్డములనుంన్ను ఖండ్డించేమనిన్ని వింగ్గి శీమపట్టితే అంద్దరి నిన్ని చెరలు తోలుకవచ్చేమనిన్ని శపధపూర్వకముగా చెప్పినారు, గనక గజపతివారు చాలా సంతోషబడి మీరువొక్కక్కరే వొక్కక్క-

రాయవాచకము

శానను భీభత్సు శాయగలరు; మీరు పదార్గురున్ను పది దిక్కు-ల కనిపిం చ్చుక కార్యం శేస్తే ఘాలివానాను వురుములున్ను పిడుగులున్ను బడి నట్లు భీభత్సుగా పొరుదురు యిదిగాక పూర్వమంద్దు అర్జనుండ్డు ఉత్తర గోగ్రహణమందు దుర్యోధనాదులమీద నడచి యుద్ధం శేశి ఆవుల త్రిప్పుక వచ్చేటప్పుడు అంద్దరి పోగులున్ను శిరోవేష్టనలున్ను వొడశి వచ్చినట్టుగా గలరు- మీరు రణభీకరానకు కర్నాటకంవారు రణభీతిని వణకెత్తి యెవ్వరికింన్ని శరీరాలు తెలియక విస్మృతి బొంద్ది కాళ్లచేతు లాడక యెక్కడివారక్కడనె నిలిచివుందురు- మీరు అంత్త కార్యం శేయవలెను—తాము పయడు బియ్యమువారు, మిగిలిన బొక్కసభండా రానవుండ్డె రొక్కరోజనాలు శీమభూములు మొదలుగా గల భాగ్యం మీ దింన్ని, రవుతులు రాణువ వారిదింన్ని. అటుగనెక కీర్తిఅపకీర్తులు విచారించుక ఆనిమొనను యేరీతున నడిపించుకోవలనో ఆరీతి శేయుడా - అని షోడశపాత్రులకు ఉచితసప్తాంగ్గంబ్బులున్ను శిరోవేష్టి తాశి చొకట్లు కబాయి దట్టి కస్తూరి వక్కలాకులు యిచ్చి ప్రియపూర్వకముగా యీ వరకు తమవల్ల నేర్పునేరములున్ను ఆగ్రహనిగ్రహములున్ను వాగ్దోష ములున్ను యేమి కలిగినా అవియెల్ల మనసున వుంచ్చక యీరీతున జయానికి ఉపాయం కనపలెనో ఆరీతున కర్నాటకం వారిని విముఖుల శేశి గజపతి అనే పేరున్ను రాజ్యమున్ను నిలుపవలెను- అని అన్నందు లకు షోడశపాత్రులు—అన్నింటికిన్ని జగన్నాయకులు వున్నారు, రేపు ఉదయాంన్నే మేమున్ను ఆయత్తబడి వస్తున్నారము మీరున్ను ఆయత్త బడి రావలెను— అని అన్నందులకు అంద్దరున్ను యేకవాక్యముగా పలుకరించ్చిరి గనక ఆ వివరం ఆద్యంత్తం కన్నాటకంవారి స్థాన పతి కమలనాభయ్య కృష్ణరాయలవారి సమక్షమానకు సత్కృభ్రముగా కాకితము వ్రాయించి ముద్రబడిజేశి అతి గోప్యముగా రాయలవారు అంత్తఃపురాన వుంన్నప్పటికిన్ని ఆయన చేతనే కాకితములు యిమ్మని చెప్పి అంప్పగా పొద్దుచేర నాలుగు ఘడియలప్పుడు వేగర్లు వచ్చి కాకిత ములు యిచ్చినాలుగా—రాయలవారు తామె కాకితములుచడివి జూచుకొని

కార్యం బిసతప్పి తబ్బిబ్బాయను అని చాలా చింత్తనొందినవారై అప్పుడు అప్పాజిమాటలు వినకవచ్చినందులకు ఇంత్త కార్యం వచ్చెను- అని తమలో తామే చింత్తచేసుక అంద్దరికిన్ని ప్రాణహానులు వచ్చెను, షోడశ పాత్రులు చెప్పేదొఖటిన్ని శేశేదొఖటిన్ని కాదు; యెంత్తవెళ్ళనాడినా అంత్తా నడిపించ్చగలవారు- వారలపరాక్రమానకు యెవరుంనిలుపలేరు, అని నిలిచిన దిక్కున నిలువక వున్నదిక్కున వుండ్డక అరిజాలపడి అందరికిన్ని యింత్తకార్యం వచ్చనని ప్రజలు చింత్త పడుతావుండ్డంగ్గ పాళ్యములో ఆడాడ గలిబిలి అయ్యేదిన్ని మూకలు గుమిగూడి గుప గుసలుగా మాట లాడెదిన్ని అందువల్ల కొందరికి భయోత్పాతముగా తోచేదిన్ని యీరీతిని వుండ్డగా రాయలవారు దీపటికొలువై విచ్చేశి నట్టుగా నడిపించ్చి నగరశోధనగా పాళ్యాలు చూస్తారాగా వారువార్లు ఆడు కొనే వార్తలు- ఉదయమైతే గజపతివారిపాళ్యం మన పాళ్యం మీద పడుతావున్నారనిన్ని ఆరీతే అయితే కర్నాటకంవారి బలం నిలువ దనిన్ని రాయలవారు అప్పాజి మాటలు వినక లోజొచ్చి వచ్చినందువల్ల అపాయం వచ్చెననిన్ని యిందుకు యిప్పుడైనా అప్పాజి చెప్పినట్టువింట్టే ఆయన అపాయానకు తగ్గ ఉపాయం చింత్తించ్చగలడనిన్ని అక్కడ క్కడ పిన్నపెద్దలు రౌతులు రాణువవారు ఆ సకలమున్ను ఉత్సాహ మగ్నులై ఆడుకొనేమాటలున్ను వార్లు భీతిజెంద్దిన వార్లునున్ను చూచిన వారై రాయలవారు అప్పాజి గుడారమునకు పోయినారు- గనక అప్పాజి రాయలవారు వచ్చేది జూచి తనవద్దనున్నవార్లు యెరుగకుండ్డ అంద్దరి నిన్ని పటకుటీరములకు పొమ్మని అంప్పించి తాము సగళ్ళోనికి పోయినట్లు పోయెగనక అంతస్తు గుడారములో రాయలవారిని విచ్చేశికూ ర్చుండ్డమని రాయలవారితోను ఏకదేశాన విచ్చేశేటంతకార్యం యేంద్ది అనిన్ని పిలువనంపిస్తే నేను వచ్చి విన్నపం శేయనా అని అన్నందు లకు రాయలవారు, తాము ఏకదేశాన రాతగ్గ కార్యం గనక వస్తిమి- అది యేమంట్టె గజపతి దగ్గరనున్న కమలనాభయ్య అంప్పించ్చిన కాకితం చదువు కొమ్మని చేతికి యియ్యగా అప్పాజి ఆ కాకితం చదు

రాయవాచకము

పుక రాయలవారితోను అది యేంద్ది స్వామివారి పాదాపద్మములకు కానం బడ విన్నపంచేస్తిని నా విన్నపము చిత్తానకు తేక కదలి వస్తిరి— గజపతి శీమలో జొచ్చిరాగానే కనమల్లా వచ్చిన అపకీర్తి చాలదా-అవిం న్ని విచారించుకోక ముప్పై యామడదూరం గజపతి శీమలో చొచ్చి మొదటిస్థలం వద్ద దిగినందువల్ల వారికిన్ని అలోచనబుట్టి యింత్త కార్యా లకు తెగవేసినారు- యీ రాత్రి అంద్దుకైన కార్యం కంట్టే కన్నట్టు కాననప్పటికి అంద్దరికిన్ని యుగంత్యంగ్గినట్టు అవును, అని విన్నపం శేశినందులకు రాయలవారు పలుకరించ్చిన నీతివద్యం—

క. ముట్టెడు కార్యము(జక్కం
బెట్టెడు మంత్రియును బోర బెదరనిబంటుం
బుట్టరుగా దేవతలకు(
బుట్టరె నానావిధైక భోగసహాయుల్.

అని నీతి చదివి మీరుండగా కొదవ బడనీరేగదా. గతాన మీమాట వినక వచ్చినందువల్ల ఇంత ఆలోచనకు ఆస్పద మాయను. మాగుణ దోషములు యెంచ్చేటందువల్ల అయ్యేకార్యం యేమి వున్నది. యీ యపాయానకు తగిన ఉపాయం యేరీతు అని అడిగినందులకు అప్పాజీ స్వామివారి హృదయమున్ను ఆలోచనాను యేరీరో అని అడిగినంద్దులకు రాయలవారు షోడశపాత్రులుంన్ను గజపతివారు శేశిన ఆలోచనవల్ల తమకు ప్రాణహానిన్ని మానభంగ్గమున్ను అయిన అవని ప్రజలకు అవధీన్ని వచ్చును అనిన్ని అష్టైశ్వర్యములు-మ్ను ఆక్రమింత్తరు అనిన్ని మనస్సుకు నిశ్చయముగా తోంచివున్నవా అని ఆనతిచ్చి మరిన్ని అప్పాజితోను యీసమయమందు యేమి వెచ్చబెట్టినా ఉత్తరువు మాకు యీతీరు బుద్ధిమార్గముగా జెప్పిన ఆ తీరుననె విని నడిచేము, యింతకు వచ్చినకార్యం ప్రయప్రయాసములకు నిలుచునా అని అన్నం ద్దులకు అప్పాజీ రాయలవారితో మంత్రనీతులుగా పలుకరింపు శేశిన

పద్యం—

గీ. దండసాధనకృతుల సాధ్యుండుగాక
మ్రింగఁ బఱతెంచు శత్రువు మిత్రుఁజేయు
దానమున నాత్మవశగులు గానివార
లితరులెవ్వార లీజగత్త్రితయమునను.

క. శత్రుల మిత్రులఁ జేయును
మిత్రుల భృత్యులనుజేయు భృత్యుల నిజసు
త్పుత్రులుగఁజేయు నందఱు
ధాత్రీపతి కన్నియెడల దానమువలదే.

క. ఆయాసదుర్లభమ్మ్ము న
నాయాసమునఁ ఘటించ్చు నరయ నభీష్టో
పాయంబు పతికి భేదో
పాయము కడునిష్ట మగు నుపాయము గాదే.

అని సీతులు విన్నవించి యీ సమయాన భేదోపాయము సంఘటించి జయించే యత్నం గనవలెనని గనక అనర్ఘ్యమైన భూషణములు బహువుగా వెచ్చబెట్టి హానికార్యము రాకుండ్డా నడిపించ్చవలెను, అన్నందులకు రాయలవారు సప్తోపాయమ్ముల చేతనున్న యీసారి గడిపిస్తే చాలును- అని అప్పాజితో ఆనతిచ్చి తామున్న బొక్క-సభండ్డారములుంన్న యేనుగ గుర్రాలున్న రాణువ రాష్ట్రిములున్న కోట కొత్తళాలున్న గ్రామ భూములున్న సకలమున్న మీయొక్క ఆధీనం గనక మీకు సరిపోయినట్టు నడిపించుకొంట్టా అనిత్రికరణత్రివాచకముగా పలకరించ్చి నగరికి వచ్చిరి గనక అప్పాజివారు తోడుతోనె నగరి గుడారమునకువచ్చి తమకు ఆప్తులైన అయ్యమరసు కొండమరసు రాయసం వీరమరసు అవసరం లక్ష్మీపతి మొదలయిన నియ్యోగులున్న రాయకరణీకం తొమ్మ్మిదిసంగ్రపతులవారున్న బొక్క-సంగొల్ల కొమారస్వామినిన్న రప్పిం

చ్చుక యేకాంతమని వదంత్తి పుట్టించ్చుక వాకిటి గొల్లలతోను గజపతి వారి తెగ సుబుద్ధి మొదలయిన నియ్యోగులు యెవరువచ్చినా యేకాంత మని చెప్పి లోనికి రానియ్యక తిరుగా వెలి వెళ్ళిపోనియ్యక నిలుపక పుండ్డమని తాకీతుగా పలకరించ్చి రాయసం వారితోను షోడశపాత్రుల కున్న పేరు వరుసలకున్న వరునలాను మేము పలుకరించ్చిన క్రమం రాయలదేవునివారి సమీపములుగా వ్రాయమని పలుకరించ్చి నిరూప వక్కణ చెప్పినక్రమం.... మీరు అంపించ్చిన కాకితములు చూచుకొం ట్టిమి గనక అంధ్రలి పయనం గజపతివారు ఆదియందు మన్ననాడిన మాటలున్న నడపించ్చు మర్యాదలున్న రాష్ట్రిదుర్గబహుమానముల కొరకు వారివారితో ఆడుకొన్న వార్తలున్న జన్మజన్మానికిన్ని మరవ తగ్గదిలే దనిన్ని అందుకు ఉపమానముగా నీతికార్యమునకు పద్యం-

క. తనువున నాటిన యలుగుల
నునువున బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
విను మెన్నియుపాయములను వెడలునె యధిపా.

అని నీతిసహితముగా వ్రాసి యీరాత్రి గజపతివారితో వార్తలాడివస్తిమి రేపు ఉదయానకు పాళ్యంమీదికి సారి మార్గముగా వచ్చేటట్టు తోడకవచ్చి చేపట్టుగాపట్టి ఇచ్చేము- తాము రాయలవారు ధరియించు వెన్నముద్ద కంఠమాల నవరత్నపు చిలుకతాళి వైడూర్యతాళి వజ్రాలపరిపెణ మరక తకంక్కణం హురుమంజి ముత్యాలపచ్చనరం ఇంద్రనీలమకటం వజ్ర పుబిళ్ళల మొలతాడు కెంప్పులజము దాడీ ముత్యాల కాలిపెండ్యం వజ్రాలబాహుపురీ దొడ్డముత్యాల అడ్డకత్తి నవరత్నఖేడం నవరత్నపు సింహ్మలలాటం ముత్యాలముంగరంబ్బు యివి మొదలైన పదారు నగ లుంన్న అరువై నాలుగులక్షల ఘట్లక్రయం తాము అంప్పిస్తేను తమ మనస్సు పద్ధతికి అనుకూలతగానే నడిపించ్చేము అని మాకు వ్రాసి అంప్పించ్చినక్రమం- యీ పదారు నగలుంన్న తరువై నాలుగు లక్షల

క్రయం గనక కసుగొన్న నగలు అంపితిమి గనుక తమతమకు
కావలశిన నగలు తీసుకొని మాకు కావలశిన ప్రియోజనం వొసగూర్చి
అంపింపుచ్చేది- అని వివరముగా షోడశపాత్రులకున్ను ప్రత్యేక ప్రత్యే
కముగా నిరుపములు వ్రాఇంచ్చి మరిన్ని భూషణములున్ను ఉడుగర
లున్ను పదారుపెట్టెలు గట్టించి పదార్గురు నియ్యోగులకున్ను పయనం
శేశి పదారుగురు మనుష్యుల వశాల పెట్టెల యిచ్చి షోడశపాత్రులున్న
యడకుపోయి యిచ్చి రమ్మనేటట్టుగా అంపింపుచ్చి నియ్యోగులకు వుడుగర
వక్కలాకులు ఇచ్చి పొయ్యేటప్పుడు మార్గాన యెవరైన అడ్డగించ్చి
రమ్మంటె ఆపుగాములనంగ మొదటిదొర వద్దికైనా పొయి వారితోను
కలర్ధం కానుపడ తెలుపమనంగా గజపతివారు యేమని ఆనతిచ్చినా
విని రమ్మనేటట్టుగా బుద్ధిమార్గములుగా చెప్పి అంపిన పర్యాయములు
వీని గజపతివారికి సుబుద్ధి అనే నియ్యోగి వ్రాశి అంపినది. మీరు
కర్నాటకంవారిమీద కార్యం శేశేవారై షోడశపాత్రులను బిలువ
నంపింపుచ్చి వారితో యీ సంస్థానం ఆదినుండ్డిన్ని మీవల్లగదా నిర్వాహ
